28-05Pg1exHMNWJQEBPRCKLT.qxd:28-05Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 8:07 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 116 పేజీలు: 16 వెల: 6.50





INDOSOL™

Indosol Solar Pvt. Ltd.
A Subsidiary of
SHIRDI SAI ELECTRICALS LTD.

Corporate office: Galaxy by Auro Realty, 16th Floor, A Wing, Opp: IKEA, Rayadurgam, HYDERABAD - 500081, TELANGANA
Email : contact@indosolsolar.com Contact : 091547 13338 www.indosolsolar.com




మంగళవారం కడప మహానాడులో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు, అచ్చెన్నాయుడు తదితరులు

# ఎపిలో చోటులేదు

>> రాష్ట్రంలో నేరస్తులకు చోటు ఉండదని, అవినీతిపై పోరాడిన పార్టీ తమదేనన్నారు. తమ పోరాట ఫలితంగానే ఓబులాపురం మైనింగ్‌లో అవినీతికి పాల్పడిన వారికి జైలుశిక్ష పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ అవినీతిపై పారదర్శకంగా విచారణ జరుగుతోందని, శిక్ష ఆలస్యం కావచ్చు కాని అక్రమార్కులు తప్పించుకోలేరని సిఎం స్పష్టం చేశారు. తమ పార్టీ బిసిలకు ఎప్పటినుంచో వెన్నుదన్నుగా ఉందని వారు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి తాము తీసుకొచ్చామన్నారు. అందువల్లనే అనేక పార్టీలు బిసిలను గుర్తించడం ప్రారంభించాయని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే అనేక కీలక నిర్ణయాలలో తెలుగుదేశం పాత్ర ఉందని, ఆంధ్రప్రదేశ్ ఈ రోజు ఆలోచించే విధానాలు దేశం రేపు ఆలోచిస్తుందనేది అనేక మార్లు రుజువైందని చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలకు నమ్మకం కలిగించామని, అందువల్లనే పెట్టుబడులు భారీగా వస్తాయని సిఎం చెప్పారు.

కార్యకర్తల పోరాటం వల్లే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రశ్నించే గొంతులను నొక్కేశారని, అంతేకాక అక్రమ కేసులు పెట్టి హింసించారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుజాతి అభివృద్ధి కోసమే టిడిపి పనిచేస్తుందని, కార్యకర్తల కష్టానికి గౌరవం గుర్తింపు ఇచ్చి సంక్షేమాన్ని అందిస్తామని బాబు భరోసా ఇచ్చారు. వాట్సాప్ గవర్నెన్స్ ఒక గేమ్ చేంజర్‌గా సిఎం అభివర్ణించారు. వచ్చే ఆగస్టు 15నుండి మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసిలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని పేర్కొన్నారు. పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయం ఉండాలని దీనికి మహానాడు వేదిక కావాలని ఆకాంక్షించారు. లక్ష్యాన్ని సాధించే వరకు రాష్ట్రాన్ని తెలుగు జాతిని నెంబర్ 1గా చేస్తామని అన్నారు. సంక్షోభం తెలుగుదేశానికి కొత్తకాదని ఆయన అభిప్రాయ పడ్డారు. గత ఎన్నికల్లో కడపలో 10కి 7 సీట్లు గెలిచామని వచ్చే ఎన్నికల్లో కడపలో క్లీన్ స్వీప్ చేయాలని నేతలను దిశానిర్దేశం చేశారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కార్యకర్తలు అధికారులు న్యాయం చేయక పోతే వారికి శాఖాపరమైన చర్యలుతప్పవని హెచ్చరించారు. దేశంలో పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని కేంద్రానికి సూచించినట్లు చంద్రబాబు తెలిపారు. డిజిటల్ కరెన్సీ వచ్చాక పెద్దనోట్ల అవసరంలేదని వాటి రద్దుతోనే అవినీతిని అరికట్టగలమని సిఎం చంద్రబాబుపేర్కొన్నారు. మంత్రులు లోకేష్, హోంమంత్రి అనిత, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పార్థసారధి, సవిత, బిసి జనార్ధన్‌రెడ్డి, కేంద్ర మంత్రులు చంద్రశేఖర్, రామ్మోహన్‌నాయుడు, స్థానిక ఎమ్మెల్యేలు పుత్తా చైతన్యరెడ్డి, మాధవిరెడ్డి తదితరులతో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



**ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన పౌరవిమానయాన శాఖ**

మహానాడు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఫొటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహానాడులో తొలిసారి డిజిటల్ ఫార్మేట్‌లో ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. నందమూరి కుటుంబాలకు సంబంధించిన విషయాలను తెలియజేసే విధంగా ఫొటోలను ప్రదర్శించారు. అదేవిధంగా యువగళం పాదయాత్ర విషయాలను కూడా ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. నందమూరి తారక రామారావు జీవిత చరిత్ర విశేషాలు పుస్తకాలతోపాటు ఆయన అసెంబ్లీలో ప్రసంగించిన ముఖ్యమైన ఘటనలను పుస్తకాలను కూడా ప్రదర్శనలో పెట్టారు. ఎగ్జిబిషన్‌ను తిలకించిన అనంతరం రక్తదాన, వైద్య శిబిరాలను ప్రారంభించి అనంతరం రక్తదానం చేసిన వారి వద్దకు వెళ్లి అభినందించారు.

**కార్యకర్తలక అండగా ఉంటాం : మంత్రి అచ్చెన్నాయుడు**

పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటామని, ఆ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికలో మాట్లాడుతూ తెలుగు ప్రజలు, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం తెలుగుదేశం కృషి చేస్తోందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకే తెలుగు దండు కదం తొక్కిందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ తమ పార్టీ భవిష్యత్తు అని ఆకాంక్షించారు.

**అలుపెరగని శ్రామికుడు సిఎం చంద్రబాబు : పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్**

ముఖ్యమంత్రి అలుపెరగని శ్రామికుడని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కొనియాడారు. మహానాడులో మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నిలబడి ధైర్యంగా పోరాడారని కీతాబునిచ్చారు. కార్యకర్తలు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. యుగవళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని కార్యకర్తలకు సూచించారు.

**కడప గడపలో పసుపు తోరణం : కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు**

గత 43 ఏళ్లుగా కార్యకర్తలు పసుపు చొక్కాలు ధరించి పార్టీకి అండగా ఉన్నారని, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అభిప్రాయపడ్డారు. కడప మహానాడులో ఆయన మాట్లాడుతూ 2022 ఒంగోలులో జరిగిన మహానాడు కార్యకర్తలకు ధైర్యం ఇచ్చిందని గుర్తు చేశారు. 2023 రాజమండ్రిలో జరిగిన మహానాడు యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తల నినాదాలతో మారుమోగిందని గుర్తు చేశారు. కార్యకర్తలు కష్టపడి ప్రజలతో మమేకమై దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కొనియాడారు. కడప నగరం అంతా పసుపు తోరణంగా మారిందని తెలిపారు.

# తీరు మారాలి

>> జనం ఎలా ఉంటుందన్నారు.

**ప్రేక్షకులు సినిమా హాల్ వరకూ రావాలంటే..?**

టికెట్ ధర కంటే సినిమా హాల్లో పాప్ కార్న్ లాంటి తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచి నీళ్ల సీసాల ధరలు సైతం భారీగా ఉండటంపై ఈ సందర్భంగా చర్చించారు. వాస్తవంగా వాటి ధరలు ఎంత ఉంటున్నాయి, ఇంతకు విక్రయిస్తున్నారు, అసలు వాటిలో ఉండే నాణ్యత ప్రమాణాలు ఏమిటనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరల నియంత్రణ కూడా చేపట్టాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్స్‌లో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలోను గుత్తాధిపత్యం సాగుతోందనే విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చినందున దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ప్రేక్షకులు కుటుంబ సమేతంగా సినిమా హాలుకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ధరలు తగ్గితే ప్రేక్షకుల సంఖ్యా పెరుగుతుంది, తద్వారా పన్ను ఆదాయం కూడా పెరుగుతుంది. ఈ అంశంపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలన్నారు. థియేటర్లలో తాగునీటి ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ అనేవి యజమానులు కనీస బాధ్యతలని, వాటిని పాటించేలా స్థానిక సంస్థలు చూసుకొంటాయన్నారు.

**సినిమా హాళ్ల బంద్ నేపథ్యంపై**

తెలుగు చిత్ర రంగంలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, ఆ నలుగురు ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం తదితర అంశాలు ఈ కార్యక్రమంలో చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలోకూడా విచారణ చేయించాలని పవన్ కల్యాణ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనకగల కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇందుకు కారకుల్లో జనసేన తరఫువాళ్లు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దన్నారు.నిర్మాతలను కావచ్చు, నటులను కావచ్చు, దర్శకులనుకావచ్చు...బెదిరింపు ధోరణిలోదారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని విషయాన్ని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలికి, నిర్మాతల మండలికి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, దర్శకుల సంఘాలకు తెలియచేయాలన్నారు. అదే విధంగా ఎపి ప్రభుత్వం తీసుకురాదలచిన కాంప్రహెన్సివ్ ఫిలిం డెవలప్మెంట్ పాలసీలో సినిమా రంగం అభివృద్ధికి సూచనలను కూడా తెలుగు సినిమా రంగంలోని సంఘాలు, మండళ్ల నుంచి స్వీకరించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.



## రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్టీఆర్ అవార్డు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్స్ రే.. సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్టీ రామారావు అవార్డు లభించింది. మొగల్ రాజపురంలోని ..సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో ఈనెల 31 సాయంత్రం అవార్డు బహుకరించనున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లూరి, బోడి ఆంజనేయ రాజు ఒక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగువారి ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తిచేసిన, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి ఉత్సవంలో భాగంగా ఈఅవార్డు బహుకరణ జరుగుతుంది. తెలుగుచలన చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా దక్షిణ భారతంలో రాజేంద్రప్రసాద్ ప్రసిద్ధుడు. 1977లో బాపు-రమణ స్నేహం చిత్రంతో చలన చిత్రంతో గుర్తింపు పొందారు. ఎన్టీఆర్‌కు అత్యంత ఆత్మీయంగా ఉన్న రాజేంద్రప్రసాద్ ఈ ఏడాది ఎన్టీఆర్ఎక్స్ రే స్మారకపురస్కారం లభించింది.

# కాలు దువ్వితే బుద్ధిచెబుతాం

>> ఉన్న డ్యామ్‌ల నుంచి ఇసుకను తీసివేసేందుకు కూడా అనుమతులు లేని విధంగా ఒప్పందం కుదర్చుకున్నట్లు ఆరోపించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేసి, మన డ్యాముల్లో నీటి సామర్థ్యాన్ని పెంచుతుంటే, పాకిస్థానీలు ఆగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌ను 1947లోనే సర్దార్ వల్లభాయ్ పటేల్ తమ ఆర్మీతో వెనక్కి తీసుకోవాలని భావించారన్నారు. 2014లో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో భారత దేశం 11వ అతిపెద్ద ఆర్థిక దేశంగా ఉండేదన్నారు. కానీ ఇప్పుడు మన దేశం నాలుగవ అతిపెద్ద ఆర్థిక దేశంగా మారిందన్నారు. ఆర్థిక వ్యవస్థల్లో బ్రిటన్‌ను దాటేసినప్పుడు సంతోషంగా ఫీలయ్యామని, ఎందుకంటే ఆ దేశం మనల్ని పాలించిందని, ఎప్పుడు 3వ స్థానానికి వెళ్లాలన్న వత్తిడి ఇప్పుడు దేశంపై ఉందన్నారు. పొరుగు వాళ్లు కూడా సంతోషంగా ఉండాలన్న భావన ఉందని, కానీ మన సామర్థ్యాన్ని సవాల్ చేస్తే, అప్పుడు భారత్ హీరోలకు నిలయంగా మారుతుందని ప్రధాని మోదీ తెలిపారు. మన శరీరం ధారుఢ్యంగా ఉన్నా ఒక చిన్న ముల్లు గుచ్చుకున్నా దాని వల్ల నొప్పి ఉంటుందని, మనకు నొప్పిని కలిగిస్తున్న ఉగ్రవాదం అనే ఆ ముల్లును శాశ్వతంగా పీకేస్తామని ప్రధాని మరోసారి స్పష్టంచేసారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# కృష్ణమాదిగకు పద్మశ్రీ ప్రదానం

>> అందుకున్నవారిలో సినీనటిశోభన పద్మభూషణ్ పురస్కారం అందుకోగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిక పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కెఎల్ కృష్ణలు పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. పద్మభూషణ్ అవార్డును కన్నడ నటుడు అనంతనాగ్ స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జైశంకర్, కిశన్‌రెడ్డి, ధర్మేంద్రప్రధాన్, ప్రహ్లాద్‌జోషి పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# నా తెలుగు కుటుంబం పేరిట 6 శాసనాలు

>> మాట అనలేదు. నా తల్లి ఎంత ఆవేదన చెందారో కళ్లారా చూశానని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారు. సమాజంలో ఆడవాళ్లను చులకనగా మాట్లాడారు. అవమానించిన వారి పరిస్థితి ఏమైంది. అర్థమైందా రాజా అంటూ లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీకి అధికారం కొత్తకాదు, ప్రతిపక్షం కొత్తకాదు. తెలుగుదేశం పార్టీ తెలుగుజాతి కోసం పుట్టిన పార్టీ అన్నారు. టిడిపి అంటేనే పేదల పార్టీ అన్నారు. తెలుగుదేశం పార్టీకి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలాంటివన్నారు. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రానికి మంచి చేస్తాం. 2029లో ప్రజలే తీర్పిస్తారన్నారు. ఇందులో భాగంగా ఆయన పార్టీ తరఫున ఆరు శాసనాలను విడుదల చేశారు. వీటిపై చర్చించి మహానాడు చివరి రోజు ఆమోదించబోతుందన్నారు. వీటిలో కొన్ని కీలక అంశాలున్నాయన్నారు. టిడిపి అంటేనే పేదల పార్టీ అని లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరు శాసనాలను ప్రతిపాదించారు. ఇందులో మొదటిది తెలుగుజాతి విశ్వఖ్యాతి, రెండవది యువగళం, మూడోది స్త్రీశక్తి, నాలుగవది పేదల సేవలో సోషల్ రీఇంజినీరింగ్, ఐదవది అన్నదాతకు అండగా, ఆరవది కార్యకర్తలే అధినేత, ఈ ఆరు శాసనాలపై ఇవాళ, రేపు చర్చిస్తారని అనంతరం వీటిని ఆమోదిస్తూ చివర్లో తీర్మానిస్తారని తెలిపారు. జాతి కోసం పుట్టిన ఏకైకపార్టీ తెలుగుదేశం మంత్రి లోకేష్ అన్నారు. తమకు అధికారం కొత్తకాదని, ప్రతిపక్షం కొత్తకాదని కార్యకర్తలకు తెలిపారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ కూడా మారాలన్నారు. 58 మంది మొదటిసారిగా గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. మెగా డిఎస్సీ ద్వారా 16347 మంది కొత్త ఉపాధ్యాయులు రాబోతున్నారని విద్యాశాఖ మంత్రి లోకేష్ తెలిపారు. రాజకీయ నేతలు భాష మార్చుకోవాలని లోకేష్ నేతలకు సూచించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి పాడుపడుతుందన్నారు. 2029లో జరగబోయే ఎన్నికలలో ప్రజలు ఎవరిని గెలిపించాలో, ఎవరిని ఓడించాలో వారే నిర్ణయిస్తారన్నారు. రెడ్‌బుక్ పేరు చెబితే చాలా మంది హడల్ పోతున్నాం న్నారు. కొందరు అడవుల్లోకి వెళితే కొందరు బాత్‌రూంలో, మరికొందరు ఆసుపత్రిలో చేరుతున్నారన్నారు. విఆర్ఎస్ఎ కంపెనీకి ఎకరం 99 పైసలకు ఇచ్చామని నిరూపిస్తే నా పదవికి రాజీనామా చేస్తానని వైఎస్ జగన్‌కు సవాల్ విసిరారు. జగన్ తీరు దొంగే దొంగ అన్న చందంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం పరిశ్రమలను తరిమేస్తే టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చేదానికి తీవ్ర కృషి చేస్తుందన్నారు.

కడపలో స్టీల్ ఫ్యాక్టరీకి జిందాల్ కంపెనీ ముందుకు వచ్చిందన్నారు. మరికొద్ది రోజుల్లో స్టీల్ పరిశ్రమ పనులు ప్రారంభం అవుతాయన్నారు. టిడిపి జాతీయ అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేసన్ విడుదల చేశామన్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ స్వీకరణ జరుగుతుందని, అనంతరం రేపు నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్తం బలం గొప్పదని లోకేష్ అన్నారు. పసుపుజెండా దించకుండా పోరాడే కార్యకర్తలే నాకు స్ఫూర్తి అన్నారు. ముఖ్యమంత్రి పదవికి అంత తొందర లేదని, చంద్రబాబు యంగ్ అండ్ డైనమిక్ అని ఆయన ఇంకా యువనాయకులే అన్నారు. దేశానికి మోదీ, రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం చాలా అవసరని, సేవ చేసేందుకు పదవులకు సంబంధం లేదన్నారు. అధికారంలోకి వచ్చాము కాబట్టి అంతా బాగుందనడం సరికాదు, క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళితేనే వాస్తవాలు తెలుస్తాయని మంత్రి లోకేష్ అన్నారు.

## కృష్ణాబోర్డుకు ఎపి జలవనరుల శాఖ లేఖ
### మరో 4 టిఎంసి నీటిని కేటాయించాలని విజ్ఞప్తి

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి మరో 4 టీఎంసీల నీటిని కేటాయించాలని కృష్ణా బోర్డు ఛైర్మన్‌కు ఆంధ్రప్రదేశ్ జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహామూర్తి మళ్లీ లేఖ రాశారు. సాగర్ కుడి కాలువకు 10 టీఎంసీలు కావాలని కోరగా 4 టీఎంసీలు మాత్రమే బోర్డు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఆ నీళ్లు సరిపోవని మరో 4 టీఎంసీలు మాత్రమే బోర్డు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఆ నీళ్లు సరిపోవని మరో 4 టీఎంసీలు కావాలని ఇప్పటికే లేఖరాశారు. శ్రీశైలం జలాశయంలో ప్రవాహాలు పెరుగుతున్నందున తాజా లెక్కల ప్రకారం బోర్డు కేటాయింపులు పోనూ రెండు ఉమ్మడి జలాశయాల్లో 9.846 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయని వాటి నుంచి ఏపీ అవసరాలు తీర్చాలని లేఖలో ఆయన కోరారు. సాగర్ కుడి కాలువలో చివరి వరకు నీళ్లు వెళ్లాలంటే ఎలాంటిఆటంకం లేకుండా పంపవలసి ఉంటుందని, అందువల్ల మరో4 టీఎంసీలు అవసరమ వుతాయని వివరించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయకట్టు రైతాంగం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తమ హక్కుకు అనుగుణంగా నీటినివ్వాలని కోరారు.

# వైఎస్ జగన్ నేటి పొదిలి పర్యటన వాయిదా!

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** వైసీసీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకాశం జిల్లా పర్యటన వాయిదా పడింది. బుధవారం పొదిలిలో జగన్ పర్యటించాల్సి ఉండగా వాయిదా పడిందని వైకాంగ్రెస్ పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో పొదిలి పర్యటన వాయిదా పడినట్లు పేర్కొంది. వాతావరణం అనుకూలించిన తర్వాత వైఎస్ జగన్ ప్రకాశం జిల్లా పర్యటన తేదీలను వైసీపీ ఖరారు చేయనుంది. పొగాకు రైతులకు గిట్టుబాటు ధరల కోసం పోరుబాట కార్యక్రమాన్ని వైసీపీ తలపెట్టింది.

కూటమి పాలనలో మద్దతు ధర లేక రైతాంగం కష్టాలు పడుతోంది. ఈ నేపథ్యంలో పొదిలి పొగాకు వేలం కేంద్రానికి వెళ్లిస్వయంగా సమస్యలు తెలుసుకోవాలని వైఎస్ జగన్ భావిస్తున్నారు. గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్న పొగాకు రైతులను పరామర్శించేందుకు సిద్ధమయ్యారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వంపై జగన్ఒత్తిడి నేనున్నారు. జగన్ పర్యటనకు భారీగా రైతులు, వైసీపీ శ్రేణులు తరలి వచ్చే అవకాశం ఉంది. పొదిలి పర్యటన కోసం ఇవాళ బెంగుళూరు నుంచి తాడేపల్లికి వచ్చేందుకు సిద్ధమయ్యారు. అయితే భారీ వర్షాల నేపథ్యంలో పర్యటన వాయిదా పడింది.

# పరీక్షలను ఎదుర్కొన్న ప్రతిసారి టిడిపి విజేతగానే నిలిచింది
## -సిఎం చంద్రబాబు

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం మహాపండుగ మహానాడు సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులకు పార్టీ అధినేత"ఎక్స్" వేదికగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తుంగ తరంగంలా ఎగిసిపడే ఉత్సాహం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సొంతమన్నారు.. ఉరకలేసే యువత తెలుగుదేశం ఆస్తి. తరతరాల తెలుగు ఖ్యాతిని జగద్విదితం చేయడం తెలుగు దేశం పవిత్ర కర్తవ్యం. ప్రపంచ దేశాల్లో తెలుగు వారు ఎక్కడ ఉన్నా ఆ దేశానికే తలమానికంగా మారాలనేది మన సంకల్పం. అందుకే మనం నిరంతరం శ్రమిస్తున్నాం. తెలుగుదేశం పరీక్షల్ని ఎదర్కొన్న ప్రతిసారి విజేతగానే నిలిచింది. గడచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విశ్వరూపం సందర్శనం చరిత్రలో నిలిచిపోతుంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న తొలి మహానాడును కడపలో నిర్వహిస్తున్నాం. మహానాడు సందర్భంగా ప్రజా సేవకు పునరంకితమవుతూ యువగళంకు ప్రాధాన్యతనివ్వాలని అన్నదాతకు అండగా నిలవాలని కోరుతున్నా. స్త్రీ శక్తికి పెద్దపీట వేయాలని పేదలో సేవలో నిరంతరం శ్రమించాలని తెలుగు జాతి విశ్వఖ్యాతి లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ ఉండాలని ఆకాంక్షిస్తున్నాం. కార్యకర్తే అధినేతగా మారాలనే నూతన మార్గదర్శకాలతో ఇనుమడించిన ఉత్సాహంతో మనం ముందుకు సాగాలి. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పది . కార్యకర్తలే పార్టీకి బలం, బలగం, ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎత్తిన పసుపు జెండా దించకుండా పోరాడే కార్యకర్తలు నాకు నిత్య స్ఫూర్తి. నేటినుంచి ప్రారంభం అవుతున్న పసుపు పండగ మహానాడుకు అందరికీ ఘన స్వాగతం పలుకుతున్నానంటూ ఆయన ట్విట్‌లో పేర్కొన్నారు.

## జూన్ 2న కవిత కొత్తపార్టీ?: ఎంపి రఘునందనరావు

**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, ఆయన కుమార్తె కవితల మధ్య మధ్యవర్తులెందుకు? అని ఎంపి రఘునందన్‌రావు ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడారు. జూన్ 2వ తేదీన కవిత కొత్త పార్టీ పెట్టబోతుందని జోస్యంచెప్పారు. అనంతరం తెలంగాణలో కవిత పాదయాత్ర చేస్తుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 28-05-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
విదియ రా. 1.57
మృగశిర రా. 12.32
వర్జ్యం ఉ. 8.18-9.46
దు.ఉ. 11.39-12.31
శుభసమయం : ఉ.5.10-6.00
రాహుకాలం - మ. 12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** పాతమిత్రులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. దూర ప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు.

**వృషభం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కుటుంబంలో శుభ కార్యాల ప్రస్తావన వుంటుంది. వస్తుసేకరణ.

**మిథునం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన విషయాలు తెలుసుకుంటారు.

**కర్కాటకం:**ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**సింహం:** భూవివాదాలలో తొందర పాటు వద్దు. ధనవ్యయం. ఋణ వత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :**మిత్రులే శత్రువులుగా మారి సమస్యలు సృష్టిస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. వ్యయ ప్రయాసలు.

**తుల :** శ్రమ పెరుగుతుంది. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ధనవ్యయం పెరుగుతుంది.

**వృశ్చికం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. వస్తు సేకరణ.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. ఖర్చులు పెరుగుతాయి.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దైవ దర్శనాలు. సోదరుల కలయిక.

**మీనం :** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# హైకోర్టు జడ్జిల బదలీ

>> హైకోర్టు జడ్జి సుజయ్ పాల్ కల్‌కత్తా హైకోర్టుకు బదలీ కొలీజియం సిఫారసు చేసింది. కర్నాటక హైకోర్టుకు చెందిన జస్టిస్ వి. కామేశ్వరరావు ఢిల్లీ హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జమీర్ కలకత్తా హైకోర్టుకు, గౌహతి హైకోర్టుకు చెందిన జస్టిస్ మనాష్ రంజన్ పాఠక్ ఒడిశా హైకోర్టుకు, బాంబే హైకోర్టుకు చెందిన జస్టిస్ నితిన్ వాసుదేయో సాంబ్రే ఢిల్లీ హైకోర్టుకు బదలీ చేయాలని ప్రతిపాదించింది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రాకు చెందిన పంజాబ్-హర్యానా హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమన్ శ్యామ్‌ను బాంబే హైకోర్టుకు, పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ప్రకాశ్ శర్మ రాజస్థాన్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ చౌదరి ఢిల్లీ హైకోర్టుకు, కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ కర్నాటక హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ మధ్యప్రదేశ్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓం ప్రకాశ్ శుక్లా ఢిల్లీ హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్ బాంబే హైకోర్టుకు, పంజాబ్-హరియానా హైకోర్టు న్యాయమూర్తి సుధీర్ సింగ్ పట్నా హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అరుణ్ కుమార్‌ను ఢిల్లీ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జయంత్ బెనర్జీ కర్నాటక హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

## లక్ష్మీపేట దళితుల హత్య కేసు విచారణపై హైకోర్టు స్టే

>> ఇవ్వకపోవడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని స్పష్టంచేసింది. సాక్ష్యం ఇచ్చేందుకు ప్రత్యేక కోర్టు మరోసారి అవకాశం ఇచ్చి ఉండాల్సిందని అభిప్రాయపడింది. దళితుల హత్య కేసుతోపాటు మరో కేసునూ కలిపి విచారించాలన్న హైకోర్టు ఆదేశాలకు ప్రత్యేక కోర్టు న్యాయాధికారి కట్టుబడి వ్యవహరించలేదని గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో లక్ష్మీపేటలోని ప్రత్యేక కోర్టులో విచారణను జూన్ 16 వరకు నిలుపుదల చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై. లక్ష్మణరావు ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. భూమి సాగు విషయమై 2012 జూన్ 12న తలెత్తిన ఘర్షణలో ఓ సామాజిక వర్గానికి చెందిన వారు చేసిన దాడిలో శ్రీకాకుళం జిల్లా వంగర మండలం లక్ష్మీపేటకు చెందిన ఐదుగురు దళితులు మృతిచెందగా మరికొందరు క్షతగాత్రులయ్యారు. ఈ కేసు విచారణ కోసం ప్రభుత్వం లక్ష్మీపేటలో ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అక్కడ సాక్షుల విచారణ జరుగుతోంది. ఈ దశలో దళిత బాధితుల సీహెచ్ గంగయ్య మరో ఐదుగురు హైకోర్టులో పిటిషన్ వేశారు. తమ సాక్ష్యాలను మూసివేస్తూ మే 19న ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి. సాక్ష్యం ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

# రాష్ట్రాన్ని తాకిన 'నైరుతి'

>> నాలు ప్రవేశించాయి. సోమవారం అరేబియా సముద్రంలో అనేక ప్రాంతాలు,కర్ణాటకలో బెంగుళూరు, మహారాష్ట్రలో ముంబై వరకూ,తమిళనాడులో మిగిలిన భాగం,తెలంగాణాలో కొద్ది ప్రాంతం, బంగాళాఖాతంలో అనేక ప్రాంతాలు,ఈశాన్య భారతంతో త్రిపుర,నాగాలాండ్,అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయాలలో పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించాయి. రానున్న మూడు రోజుల్లో అరేబియా సముద్రం,కర్ణాటకలో మిగిలిన ప్రాంతం, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీలో కొన్ని ప్రాంతాలు, బంగాళాఖాతం, ఈశాన్య భారతంలో మిగిలిన ప్రాంతాలు,పశ్చిమ బెంగాల్ వరకూ రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. సాధారణంగా మే చివరి వారంలో రోహిణి కార్తె ప్రారంభమై జూన్ తొలివారం వరకూ కొనసాగుతోంది.ఆ సమయంలో గాడ్పుల ప్రభావం,వర్షాలు లేకపోవడంతో పంటలపై ప్రభావం చూపిన సందర్భాలున్నాయి. రుతుపవనాలు ఆలస్యమైతే మెట్ట పంటల సాగు,వరి నాడుమడులు పోసుకోవడంలో జాప్యం,మరోవైపు వడగాల్పుల తీవ్రత కొనసాగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారు. ఈ ఏడాది అందుకు భిన్నంగా మేలో రాష్ట్రంలో రోజు ఎక్కడో ఒక చోట వర్షం కురుస్తుండటం, చివరి వారం రుతుపవనాలు రావడంతో ఖరీఫ్ పంటలు వేగంగా సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడిందని వాతావరణ నిపుణులు వ్యాఖ్యానించారు. ఇక ఐఎండి సమాచారాన్ని అనుసరించి మహారాష్ట్ర, కర్ణాటక పరిసరాల్లో భూ ఉపరి తలంపై ఉన్న అల్పపీడనంగా బలహీనపడి మరట్వాడా పరిసరాల్లో కొనసాగుతోంది. ఇది మరింత బలహీనపడి ఉపరితల ఆవర్తనంగా మారి తెలంగాణ,కోస్తాంధ్ర మీదుగా పశ్చిమ బంగాళాఖాతంలో ప్రవేశించనుంది. దీని ప్రభావంతో మంగళ లేదా బుధవారం పశ్చిమ మధ్య, దానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. అది ఒడిశా తీరానికి ఆనుకొని ఉత్తర వాయువ్యంగా తర్వాత ఉత్తరంగా పయనిస్తుందని, ఈ ప్రభావంతో రుతుపవనాలు ఉత్తర కోస్తా,ఒడిశా మీదుగా తూర్పు భారతం వరకూ విస్తరించనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇంకా తూర్పు మధ్య అరేబియా సముద్రం నుంచి కొంకణ్,మరట్వాడా,తెలంగాణ మీదుగా కోస్తాంధ్ర వరకూ ఉపరితలద్రోణి విస్తరించింది. రుతుపవనాలు,ద్రోణి ప్రభావంతో కోస్తా,రాయలసీమల్లో ఎక్కువ చోట్ల వర్షాలు కురిసాయి. రానున్న మూడు రోజుల్లో కోస్తా,రాయలసీమల్లో పలు చోట్ల వర్షాలు,అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ,విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించిందని తెలిపింది. కోస్తా తీరం వెంబడి 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నందున మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.

28-05pg2exHMNWJQETP.qxd:28-05pg2exHMNWJQETP.qxd 1/1/02 9:09 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 116 పేజీలు: 16 వెల: 6.50






# మహిళల భద్రతకు 'శక్తి వాట్సప్ నంబర్' 79934 85111 : డిజిపి హరీష్ కుమార్ గుప్తా




"శక్తి వాట్సప్ నంబర్" 79934 85111ను ఆవిష్కరిస్తున్న డీజీపీ హరీష్ కుమార్ గుప్తా,ఐజీపీ రాజకుమారి

**విజయవాడ, మే, 27,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలు, చిన్నారుల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తీసుకొచ్చిన"శక్తి" యాప్ అత్యంత ప్రజాదరణ పొందింది. తాజాగా మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తూ "ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్' శక్తి వాట్సప్ "నంబర్ ..79934 85111.. అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. మంగళవారం రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా "శక్తి వాట్సప్ నంబర్" ను ప్రారంభించారు.. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నంబరు కాల్ (వీడియో, నార్మల్ కాల్), మేసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. 24గంటలు ఈ నంబర్ అందు బాటులో ఉంటుందని తెలిపారు. సాంకేతికత సహాయంతో మహిళలు చిన్నారులపై జరిగే అఘాయిత్యాలకు చెక్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ వాట్సాప్ వినియోగం అత్యంత సులభ మన్నారు."ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్' శక్తి వాట్సప్‌ను వినియో గించుకోవాలన్నారు. కచ్చితంగా శక్తి యాప్‌తో పాటు,మహిళలు విధిగా తమ మొబైల్ లో ఈ శక్తి వాట్సప్ నంబర్ ను సేవ్ చేసుకోవలసిందిగా ఐజీపీ బి. రాజకుమారి కోరారు.ఆపదలో ఉన్న ఆడపిల్లలకు శక్తియాప్, వాట్సాప్ ద్వారా సమాచారం అందిన క్షణాల్లో సహాయక చర్యలు ప్రారంభమవు తాయ న్నారు. లైంగిక వేధింపులు, ఇతరసంద్భాల్లో నిందితుల ఆట కట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీదేవి రావు పాల్గొన్నారు.

# గోదావరి దుర్ఘటనలో ఏడు మృతదేహాలు లభ్యం

## ఒక మృతదేహం కోసం ఇంకా గాలింపు




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 27 ప్రభాతవార్త** అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమిని లంక వద్ద గోదావరి నదిలో జరిగిన ప్రమాదం ఒక విషాద గాథగా మారింది. శేరిలంకలో ఒక శుభకార్యానికి వచ్చి సరదాగా గడిపేందుకు గోదావరిలో స్నానానికి దిగిన ఎనిమిది మంది యువకులు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. ఇప్పటివరకు ఏడుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఒక్కొక్కరి మరణం వెనుక ఒక్కో విషాద కథ దాగి ఉంది. ఈ దుర్ఘటన యావత్ రాష్ట్రాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మండపేటకు చెందిన పులపాక రోహిత్ అనాథ. తల్లిదండ్రులు లేకపోవడంతో అమ్మమ్మ, తాతయ్యల వద్ద తన చెల్లెలితో కలిసి పెరిగాడు. కుటుంబానికి చేదోడుగా ఉండేందుకు రైస్ మిల్లులో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోహిత్ మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న అతని చెల్లెలిని ఓదార్చడం ఎవరి తరమూ కాలేదు. అండగా ఉంటాడనుకున్న అన్నను కోల్పోయిన ఆమె రోదన హృదయాలను పిండేస్తోంది. కాకినాడకు చెందిన పాస్టరు కుమారులు సబ్బతి పాల్ అశోక్ , క్రాంతి కిరణ్ ఈ దుర్ఘటనలో గల్లంతయ్యారు. వీరిలో పాల్ మృతదేహం లభ్యమవగా, క్రాంతి కోసం గోదావరిలో ఇంకా గాలిస్తున్నారు. కళ్లెదుటే ఇద్దరు కుమారులు ప్రమాదంలో చిక్కుకోవడంతో ఆ తండ్రి గుండె వేదన వర్ణనాతీతం. ఒక కుమారుడి మృతదేహం లభ్యం కాగా, మరొక కుమారుడి జాడ కోసం ఎదురుచూపులు ఆయనను క్షణక్షణం కుంగదీస్తున్నాయి. కాకినాడకు చెందిన తాతిపూడి నితీష్ కుమార్ తన చదువు తండ్రికి భారం కాకూడదని భావించాడు. అందుకే గ్రాఫిక్ డిజైన్ కోర్సు నేర్చుకుని, సంపాదించిన డబ్బుతో తన కాలేజీ ఫీజును స్వయంగా చెల్లించుకునేవాడు. కష్టపడి చదివి మంచి భవిష్యత్తును అందుకోవాలనుకున్న నితీష్ ఇక లేడన్న వార్తను అతని తండ్రి జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇద్దరు కుమార్తెలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి, కుమారుడిని మంచి ప్రైవేటు కళాశాలలో చేర్పించానని తమ కుటుంబానికి, తన సోదరీమణులకు అండగా ఉంటాడని ఆశించానని ఆయన రోదిస్తూ తెలిపాడు. ఇక ఐ.పోలవరం మండలం యర్రగరువుకు చెందిన వడ్డి మహేష్, రాజేష్‌లు అన్నాతమ్ముళ్లు. వీరి బంధం మరణంలోనూ వీడలేదు. ఇద్దరి మృతదేహాలు ఒకేచోట లభ్యమవడంతో ఆ కుటుంబ సభ్యుల దుఃఖానికి అంతులేదు. భీమనపల్లిలోని ప్రభుత్వ వసతిగృహంలో ఉంటూ ఎనిమిది, తొమ్మిదవ తరగతులు చదువుతున్న ఈ అన్నదమ్ములు ఇక లేరన్న వార్త ఆ గ్రామంలో విషాదాన్ని నింపింది. ఒకేసారి ఇద్దరు కుమారులను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల వేదనను ఊహించటం కూడా కష్టం.

# ప్రైవేట్ స్కూల్ విద్యార్థుల ప్రవేశాల ఫీజుల ఖరారు

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రైవేటు స్కూల్స్‌లో విద్యా హక్కు చట్టం కింద అనుమతించే 25 శాతం విద్యార్థుల ప్రవేశాల ఫీజు నిర్ణయ కమిటీ ప్రాథమికంగా ఖరారు చేసింది. ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం కింద కల్పించే ప్రవేశాలకు ఫీజులను నిర్ణయించేందుకు ప్రభుత్వం ఇటీవల కొన్ని ప్రైవేటు యాజమాన్యాలతో కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయంలో సమావేశమైంది. దీనికి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు సమగ్రశిక్షా అభియాన్ ఎస్పీడీ బి.శ్రీనివాసరావు హాజరయ్యారు. కొన్ని యాజమాన్యాల అభ్యర్థన మేరకు ఫీజుల్లో స్వల్ప మార్పులు చేశారు. స్టార్ రేటింగ్ ప్రకారం చెల్లింపులను నిర్ణయించారు. స్టార్ 1 లో 95 స్టార్ 2లో 3420 స్టార్ 3 లో 5730 స్టార్ 4 లో 708 పాఠశాలలు ఉండగా స్టార్ 5లో ఒక్క పాఠశాలా లేదు. స్టార్ 1 లో ఉన్నవాటికి ఒకటో తరగతికి రూ.7500 ఐదో తరగతికి 10500 స్టార్ 2 ఒకటో తరగతికి రూ.12 వేలు, ఐదో తరగతికి రూ.13900 స్టార్ 4 లో ఒకటో తరగతికి రూ.15 వేలు, ఐదో తరగతికి రూ.17 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. ఫీజుల డబ్బులను నేరుగా పాఠశాలల బ్యాంకు ఖాతాలకు జమ చేసే అంశాన్ని పరిశీలిస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు హామీ ఇచ్చారు. ప్రభుత్వ బడుల్లో ఒక్కో విద్యార్థిపై చేస్తున్న ఖర్చును గరిష్ట ఫీజుగా నిర్ణయించి ప్రైవేట విద్యా సంస్థలకు చెల్లించాలని కొని యాజమన్యాలు సూచించాయి. ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై చేస్తున్న వ్యయం తక్కువగా ఉంటే దాన్ని లేదా ఆయా విద్యాసంస్థల తక్కువ ఫీజును చెల్లించాలని డిమాండ్ చేశాయి. గత ప్రభు త్వంలో విద్యాహక్కు చట్టం కింద ప్రవేశాలు పొందిన విద్యార్థుల ఫీజులను సక్రమంగా చెల్లించడం లేదని గత ప్రభుత్వం ప్రవేశాల ఫీజుల చెల్లింపునకు ఇచ్చిన జిఒలున్నాయన్నారు.

# కడప గడపలో గర్జించిన తెలుగు తమ్ముళ్లు

**కడప, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి** మహానాడు వేదికగా జరిగిన పసుపుపండుగ సందర్భంగా కడప గడపలో తెలుగుతమ్ముళ్లు గర్జించారు. పార్టీ 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర మంత్రులు, తమదైన శైలిలో రెచ్చిపోయారు. తమ అధినేత పార్టీ కీర్తిస్తేనే ప్రతిపక్ష పార్టీపై నిప్పులు చెరిగారు. పౌరుషాల గడ్డ కడప అడ్డాలో తమ సత్తా చాటేందుకు మహానాడు వేదికను ఎంచుకున్నారు. మాజీ సిఎం జగన్ ఇలాక కడపలో చరిత్రలో నిలిచిపోయే విధంగా తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు తరలివచ్చి సందడి చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన ఆ పార్టీ కేడర్‌తో కడప నిండిపోయింది. నగరం ఎటుచూసినా స్వాగత కటౌట్లు, తోరణాలు, జెండాలతో నిండ ిపోయింది. నగరమంతా పసుపుమయమైంది. 2024 ఎన్నికల్లో సాధించిన మహా విజయాన్ని మహానాడులో స్మరించుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల వరకు స్తబ్ధతగా ఉన్న తెలుగుదేశం పార్టీకి నూతనోత్సాహం వచ్చింది.

# మూల్యాంకనం కుంభకోణం కేసులో మరో కీలక సూత్రధారి కోసం పోలీసుల వేట

**విజయవాడ,మే 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం కుంభకోణం కేసులో మరో కీలక సూత్రధారి రఘు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. హాయ్‌ల్యాండ్‌లో ఏర్పాటు చేసిన మాన్యువల్ మూల్యాంకన శిబిరానికి ఎటువంటి అర్హత లేని దాదాపు 40 మందిని క్యామ్‌సైన్ సంస్థ తీసుకొచ్చిందని...వారిలో కొందరి వివరాలు గల్లంతు కావడంపై అధికారులు మధును ప్రశ్నించారు. సమాధానం చెప్పకుండా విషయం దాటవేశారు. ఆ 40 మందిని తమ సంస్థ లోని రఘు అనే ఉద్యోగి తీసుకొచ్చారని మధు తెలిపారు. దీంతో రఘు కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. కాగా గ్రూప్-1 అక్రమాల కేసులో ప్రధాన నిందితుడు ఏపీపీఎస్సీ మాజీ కార్యదర్శి పీఎస్ఆర్ ఆంజనేయులును రెండో రోజు విచారించారు. అయితే విచారణలో పీఎస్ఆర్ దాటవేత ధోరణి ప్రదర్శించారు. ఒక్క ప్రశ్నకూ ఆయన సూటిగా సమాధానం చెప్పలేదు. ఎక్కడా తప్పు జరగలేదని, నిబంధనల మేరకే నడుచుకున్నానని చెప్పేందుకే ప్రయత్నించారు. ఈ కేసుల్లో నిందితులుగా పీఎస్ఆర్. మధుసూధన్‌ను కూడ పోలీసులు విచారించారు. సుమారు 14 ప్రశ్నలు అడిగి కీలకమైన విషయాలు రాబట్టినట్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే ఆ దిశలో వారి సహకరించిలేదని విచారణాధికారులు వ్యాఖ్యానించినట్లు సమాచారం .మాన్యువల్ మూల్యాంకనం చేయకుండానే చేశామనిఅనడం వెనుక ప్రధానంగా ఎవరున్నారు...ఎ1,ఎ2 మధ్య సంబంధం,పరిచయం తదితర అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. ఇద్దరినీ వేర్వేరు గదుల్లో ఉంచి విచారించారు. మొదటి రోజు సరిగా సమాధానం చెప్పని ప్రశ్నలను రెండో రోజు అడిగారు. దీంతో రెండు రోజుల కస్టడీ ముగియడంతో ఇద్దరినీ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి...అక్కడి నుండి విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.కాగా ఎపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనం వ్యవహారంలో ముగ్గురు కమీషన్ ఉదో ్యగుల పాత్ర ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారిని కూడ ఈ కేసులో నిందితులుగా చేర్చేందుకు సిద్ధమవుతున్నారు. గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనం కేసులో మాజీ ఇంటెలిజెన్స్ డీజీ పీఎస్సార్ ఆంజనేయులుతో పాటు క్యామ్‌సైన్ సంస్థ ప్రతినిధి మధును పోలీసులు విచారించారు.జవాబు పత్రాల మూల్యాంకనం వ్యవహారంలో క్యామ్‌సైన్ సంస్థకు పనులు అప్పగించడంపై పోలీసులు ఆరా తీశారు. గ్రూప్-1 జవాబు పత్రాలను మూల్యాంకనం చేసే సమయంలో కోర్టు వివాదాలు తలెత్తడంతో వాటిని హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం చేశారనే దిశలో పోలీసు విచారణ జరిగిందంటున్నారు. రాష్ట్ర సిఐడి మాజీ చీఫ్ సంజయ్ సస్పెన్షన్ పొడిగింపు ఈ ఏడాది నవంబర్ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు రాష్ట్ర సిఐడి మాజీ చీఫ్ సంజయ్ సస్పెన్షన్ పొడిగింపు ఈ ఏడాది నవంబర్ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర సిఐడి మాజీ చీఫ్ సంజయ్ వృత్తిపరమైన అంశాలతో సహా అభియోగాలు ఎదుర్కొంటున్నారు.

# నెలరోజుల్లో కొత్త అక్రెడిటేషన్లు - జర్నలిస్టులకు ఐఅండ్‌పిఆర్ డైరెక్టర్ హామీ

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే నెల రోజుల్లో గా అర్హులైన జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని, ప్రస్తుతం ఉన్న కార్డులు రెన్యువల్ చేస్తామని ఐ అండ్ పి ఆర్ డైరెక్టర్ హిమాన్స్ శుక్లా చెప్పారు. అక్రిడేషన్ల గడువు పొడిగింపు, కొత్త కార్డులు మంజూరు తదితర అంశాలపై మంగళవారం మధ్యాహ్నం సమాచారం శాఖ డైరెక్టర్ హిమాంశు శుక్లా గారిని ఏపీయూడబ్ల్యూజే నాయకులు కలిశారు. ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ ల గడువు ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో వాటిని తక్షణమే రెన్యువల్ చేయాలని, ఈనెల 30,31 తేదీలు ఆర్టీసీ కి సెలవు దినాలు అయినందున తక్షణమే బస్ పాస్ లు రెన్యువల్ కు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మరోసారి అక్రిడిటేషన్ పొడిగింపు కు అవకాశం లేకుండా రెగ్యులర్ గా ఇచ్చే కొత్త అక్రిడేషన్ల ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని డైరెక్టర్ ను కోరారు. దీనిపై స్పందించిన డైరెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ఈ రోజే అక్రిడిటేషన్ల గడువు పొడిగింపు ఫైలు పంపిస్తామని చెప్పారు. అలాగే జర్నలిస్టులు ఇబ్బంది పడకుండా ఈనెల 30వ తేదీ లోపే బస్ పాస్ లు రెన్యువల్ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెండు లేక మూడు నెలల కాలానికి అక్రిడేషన్లను రెన్యువల్ చేస్తామని, అయితే ఈలోపే రెగ్యులర్ అక్రిడేషన్ల ప్రక్రియ కూడా నెల రోజుల్లోగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అక్రిడేషన్లపై నియమించిన మంత్రుల కమిటీ కూడా దీనిపైన ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపిందని, అక్రిడిటేషన్ కమిటీ జీవో వెలువడుతుందన్నారు.



కొత్త అక్రిడేషన్‌లు ఇవ్వాలంటూ ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతి పత్రం అందిస్తున్న ఏపీయూడబ్ల్యూజే నేతలు

# అమరావతి నిర్మాణ నేపథ్యంలో చండీగఢ్‌లో సిఆర్‌డిఏ బృందం పర్యటన !

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో ప్రపంచ స్థాయి వసతుల కల్పనలో భాగంగా సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు నేతృత్వంలోని అధికారుల బృందం చండీగడ్‌లో పర్యటించింది. నిర్మాణ పరంగా మెరుగైన పద్దతులపై అవగాహన పెంచుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. అందులో భాగంగా ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ల బృందంతో కలిపి తొలుత చండీగఢ్‌లోని జ్యుడీషియల్ అకాడమీని అధికారులు సందర్శించారు. అక్కడి ఆదునిక మౌలిక సదుపాయాలు గెస్ట్‌హౌస్ సౌకర్యాలు కార్యాచరణ విధివిధానాలపై అధ్యయనం చేశారు. అమరావతిలో అత్యాధునిక జ్యుడీషియల్ అకాడమీ నిర్మించాలన్న హైకోర్టు ఆదేశాల మేరకు దాన్ని పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్‌కు వెళ్లి చండీగఢ్ నగర అభివృద్ధి కార్పొరేషన్ పనితీరు పాలనా విధానాలు , పౌర కేంద్రీకృత సేవల గురించి తెలుసుకున్నారు. వివిధ శాఖల హెడ్ ఆఫీస్ భవనాలు ప్రఖ్యాత రోజ్ గార్డెన్ వంటి వి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ కూనరెడ్డి కన్నబాబు మాట్లాడుతూ ఈ పర్యటనలోతాము పరిశీలించిన అనేక విషయాలు ప్రపంచ స్థాయి పట్టణ ప్రణాళిక పాలనా ప్రమాణాలు అనుగుణంగా అమరావతిని అభివృద్ధి చేసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

# మాట్రిక్ థర్మల్ 4 డ్రోన్‌కెమెరాతో నిఘా

**తిరుపతి,మే 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతి పరిసరాలు నేరనియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు తిరుపతి జిల్లా పోలీసులు చేపడుతున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సత్ఫలితాలదిశగా ఉంది. తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో తిరుపతినరగంలోనేగాక శివారుప్రాంతాలు, కాలనీల్లో రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలు, నేరాలనియంత్రణ, నేరస్తుల కదలికలపై నిఘా ఉంచేందుకు వీలుగా అధునాతన మాట్రిక్ థర్మల్ 4 డ్రోన్ కెమెరాతో నిఘా ఉంచుతున్నారు. ప్రతిరోజూ రాత్రివేళ 8గంటల నుండి వేకువజామున 5గంటల వరకు ఈ డ్రోన్‌లు నగరంపైనేగాక శివారుప్రాంతాల్లోపై ప్రత్యేక నిఘా ఉంచి,ఎక్కడైనా వాహనాలు ఆగిపోయినా, మద్యం సేవిస్తున్నా, రోడ్లపై అనుమానితులు తచ్చాడుతున్నా వెంటనే పోలీసు కమాండ్ కంట్రోల్‌కు సమాచారం చేరవేస్తుంది. ఆయా పరిధిలోని బీట్ పోలీసులు క్షణాల్లో అక్కడకు చేరుకుని పట్టుకునే వీలుకలిగింది. ఇలా సోమవారం అర్ధరాత్రి తిరుచానూరు పోలీసుస్టేషన్ పరిధిలో 150 అడుగుల బైపాస్‌పై ఆనుకుని ఉన్న దామినేడు ఇందిరమ్మకాలనీ ఖాళీప్రదేశంలో హిజ్రాలు అటుగా వెళుతున్న వాహనాలను ఆపి ఇబ్బందిపెడుతున్న దృశ్యాలను రాత్రిడ్రోన్‌కెమెరా చిత్రీకరించింది. వెంటనే ఆ ప్రాంతంలో రాత్రిగస్తీలో ఉన్న పోలీసులు అక్కడకు వెళ్ళి వారిని ప్రశ్నించారు. రాత్రివేళ ఇలాంటి ఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చ రించి పంపారు. వాహనదారులును ఇటుగా వెళ్ళేవారిని ఇబ్బందిపెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# రాష్ట్రంలో యధేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన

**వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్‌రావ్**

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో యథేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన జరుగు తోందని, దళితులపైన దాడులు కామన్‌గా మారాయని, వారిపై పోలీసుల అరాచకాలు కొనసాగుతున్నాయని వైయస్సా ర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్‌రావు ధ్వజమెత్తారు. చట్టాలను కాపాడాల్సిన పోలీసులే వాటిని కాలరాస్తున్నారన్న ఆయన, తెనాలిలో దళిత, మైనారిటీ యువకులపై థర్డ్ డిగ్రీ దారుణం అని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన స్పష్టం చేశారు. సంక్షేమానికి అర్థం చెప్పిన వైయస్ జగన్ పాలన:2019-24 మధ్య జగన్, తన పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి నిజమైన నిర్వచనం చెప్పి, దేశానికే ఆద ర్శంగా నిల్చారన్నారు.

# తిరుమల సమాచారం

## కపిలతీర్థంలో పితృదేవతల పిండప్రదానం షెడ్లను ఏర్పాటు చేయండి

### - టిటిడి ఇఒకు రెడ్డీస్ భారత్ అసోసియేషన్ వినతి



**తిరుపతి,మే 27ప్రభాత వార్తప్రతి నిధి:** హిందూ సనాతన ధర్మంలో అమావాస్య,సంక్రాంతి రోజుల్లో పితృదేవతలకు పిండప్ర దానం చేయడానికి బ్రాహ్మణు లకు, భక్తులకు శాశ్వత షెడ్లు ఏర్పాటుచేయాలని రెడ్డీస్‌భారత్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు మంగళ వారం టిటిడి ఇఒ జె.శ్యామలరావును కలసి వినతిపత్రం అందజేశారు. పితృదేవతలకు అమావాస్యరోజుల్లో తిరుపతి నగరప్రజలేగాక యాత్రికులు కూడా పిండప్రదాన సమర్పణ బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య జరిపించడం హిందువుల సంప్రదాయం. అత్యంత పవిత్రమైన ఈ కార్యక్రమాన్ని కపిలతీర్థం వద్ద కనీస మౌళిక సదుపాయాలు లేక రోడ్లపై కూర్చుని బ్రాహ్మణులు నిర్వహిస్తుండటం శుభంకాదన్నారు.కపిలతీర్థం వద్ద శాశ్వతషెడ్లు నిర్మించి, నీటిసౌకర్యం ఏర్పాటుచేయాలని రెడ్డీస్‌భారత్ అసోసియేషన్ ప్రతినిదులు నవీన్‌కుమార్‌రెడ్డి, దుగ్గాండ్ల పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మునీశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మబ్బుశ్రీమన్నారాయణ తదితరులు ఇఒను కలసి విజ్ఞప్తి చేశారు. కపిలతీర్థంలోని ఆంజనేయస్వామి ఆలయం ముందుభాగంలోగానీ, అటవీశాఖ అతిధిగృహం ప్రాంగణంలో ,అలాగే తిరుపతి మంచినీళ్ళగుంట వద్ద, గోవిందరాజస్వామి పుష్కరిణి వద్ద ఇలాంటి శాశ్వతషెడ్లు ఏర్పాటుచేసి అసౌకర్యం కలగకుండా చూడాలని ఇఒను కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారని నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## శ్రీవారి దర్శనంతో మనసు సంతోషం



**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకుంటే మనసు ఎంతో సంతోషంగా ఉంటుందని, అన్నీ మంచి జరుగుతుందని ప్రముఖులు ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేకలో సినీనిర్మాత దిల్‌రాజు కుటుంబంతో కలసి, ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ అనుచరులు, కర్నాటక మంత్రి శివరాజ్ తుంగడగి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. సినీపరిశ్రమలో వివాదాల వేళ దిల్‌రాజు మంగళవారం ఉదయం మరోసారి దేవదేవుడ్ని దర్శించుకోవడం ప్రత్యేకత.

## ప్రత్యేక అలంకరణలో గంగమ్మ కటాక్షం




**తిరుపతి,మే 27ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాల్లోనే తిరుపతి గ్రామదేవ తగా పూజలందుకుంటున్న తాతయ్య గుంట గంగమ్మ మంగళవారం కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. గంగమ్మజాతర ముగిసిన రెండోమంగళవారం మరు జాతరలో భాగంగా వేకువజామున ఆలయ అర్చకులు అమ్మవారికి పాలు, పెరుగు,తేనె, పసుపు,కుంకుమ, చందనం, కొబ్బరినీళ్ళతో విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని బంగారు కిరీటంతో అలంకరించి ఆలయంలోపల పూర్తిగా కరెన్సీ నోట్లతో మాలలుగా తయారుచేసి ప్రత్యేకంగా అలంకరించారు. తాతయ్యగుంట గంగమ్మను మంగళవారం ఉదయం దర్శించుకున్న భక్తులకు ఆలయ ఇఒ ఎ.జయకుమార్, అర్చకులు చక్కటి ఏర్పాట్లుచేశారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఏడవమైలు నుండి లక్ష్మీనరసింహాస్వామి ఆలయం వరకు పటిష్ట భద్రత

### - అలిపిరి మార్గం 'చిరుతరహిత' ప్రాంతంగా బయోఫెన్సింగ్

**తిరుమల,మే 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తుల భద్రతకు మరింతగా కఠిన చర్యలు తీసుకునే దిశగా టిటిడి అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు.అలిపిరి కాలినడక మార్గంతోబాటు రెండు ఘాట్‌రోడ్లను "చిరుతరహిత"ప్రాంతాలుగా చేయడానికి బయో ఫెన్సింగ్, కెమెరా ట్రాప్‌లు, నైట్‌గన్స్, హైఫ్లాష్‌టార్చ్‌లు, పెప్పర్‌స్ప్రేలు వినియో గించాలని నిర్ణయించారు.శేషాచలంలో కాలినడక మార్గాల్లో,ఘాట్‌రోడ్లలో మానవ, వన్యప్రాణుల ఘర్షణ నివారణ చర్యలు తీసుకునేందుకు మంగళవారం సాయంత్రం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధ్యక్షతన టిటిడి ఇఒ శ్యామలరావు (వర్చువల్), వన్యప్రాణివిభాగం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రమేష్‌కృష్ణమూర్తి, సిఎఫ్ఒ సెల్వం, డిఎఫ్ఒ వివేక్‌ఆనంద్, టిటిడి డిసిఎఫ్ శ్రీనివాసులు, డిప్యూటీ ఇఒలు సోమన్నా రాయణ, వెంకటేశ్వర్లు, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదన్,విఎస్ఒ సురేంద్రతో తిరుమలలో గోకులం విశ్రాంతి భవనంలో సమీక్షసమావేశం జరిగింది. అలిపిరి మెట్లమార్గంలో భక్తుల భద్రతకు అదనపు సిబ్బంది కేటాయింపు, ఎప్పటికప్పుడు ఆరోగ్యవిభాగం ద్వారా చెత్తతొలగింపు, నడకమార్గంపై నిరంతరం సంయుక్తడ్రైవ్, నిషేధిత ఆహారపదార్థాల అమ్మకంపై దుకాణాదారులకు ఆంక్షలు, అవగాహన కల్పించాలని, అలిపిరి మెట్ల మార్గంలో 2.5కిలోమీటర్లు ఏడవమైలునుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు పటిష్టభద్రత, నిఘాపై ప్రత్యేక దృష్టి, దీర్ఘకాలిక చర్యలపై అటవీశాఖ సహకారం వంటివాటిపై సుదీర్ఘంగా చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ప్రతినెలా సమావేశమై పటిష్టమైన చర్యలు తీసుకునేదిశగా చూడాలని తెలిపారు.

## భక్తులరద్దీతో వెంకన్న దర్శనానికి 18గంటలు



**తిరుమల,మే 27ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు ముగింపుకు చేరుకొంటుండటంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు భారీగా కొనసాగుతున్నారు. గత వారంరోజులుగా తిరుమలలో భక్తులరద్దీ విపరీతంగా ఉంది. టిటిడి అధికారులు కూడా అందుకు తగ్గట్లు ఏర్పాట్లుచేసి వీలైనంత త్వరగా దర్శనం చేయించేందుకు చూస్తున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ ఎస్వీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్ ఆలయంలో తోపులాటలేకుండా క్యూలైన్ల నిర్వహణ చేస్తున్నారు. గత వారంరోజులుగా తిరుమల భక్తజనసంద్రంగానే మారింది. మంగళవారం ఉదయానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల రెండు కిలోమీటర్లు క్యూలైన్లలో బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి 18గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరేడుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 30వేలమంది భక్తులు అర్థరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి.

28-5Pg5exC.qxd:28-5Pg5exC.qxd 1/1/02 8:05 AM Page 1



# రాష్ట్రపతిపాలన సైతం మణిపూర్‌లో విఫలం

## గవర్నర్‌ను వెంటనే రీకాల్‌చేయాలి



**ఇంపాల్, మే 27:** ప్రభుత్వరంగ సంస్థ ఆధ్వర్యంలోనడుస్తున్న బస్సులపై రాష్ట్రంపేరును తుడిచేస్తే అడిగే దిక్కులేదని, రాష్ట్రపతి పాలన విధించినప్పటికీ మణిపూర్‌లో శాంతియుత వాతావరణం ఏర్పడలేదని,రాష్ట్రం, కేంద్రం రెండూ కూడా విఫలం అయ్యాయని మణిపూర్ పిసిసి చీఫ్ కీషమ్ మేఘచంద్ర ఆరోపించారు. రాష్ట్రంలో శాంతినెలకొల్పడంలో రాష్ట్రపతి పాలన పూర్తిగా విఫలం అయిందన్నారు. గవర్నర్ అజయ్‌కుమార్‌భల్లాను వెంటనే కేంద్రం రీకాల్‌చేయాలని డిమాండ్‌చేసారు. ఫిబ్రవరి 13న కేంద్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించింది. ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ రాజీనామాచేయడం, సుదీర్ఘకాలంగా రాష్ట్రంలో హింస అట్టుడికిపోవడంతో కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది. రాష్ట్ర అసెంబ్లీ కాలపరిమితి 2027 వరకూ ఉన్నప్పటికీ సస్పెండ్‌చేసి రాష్ట్రపతి పాలన విధించారు. తన సోషల్‌మీడియా పోస్టులో కీషమ్ మాట్లాడుతూ డబుల్ ఇంజిన్‌ప్రభుత్వం మణిపూర్‌లో ఇప్పటికే రెండేళ్లుగా విఫలం అయిందని, రాష్ట్రపతి పాలనలో కూడా కేంద్రం మణిపూర్‌లో విఫలం అయిందన్నారు. వాంగ్‌ఖెమ్ ఎమ్మెల్యేకూడా అయిన పిసిసి చీఫ్ ప్రధానిమోడీ సైతం మణిపూర్‌పై దృష్టిపెట్టలేదని, ఇప్పటివరకూ పర్యటించలేదని హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామాచేసి మణిపూర్ గవర్నర్‌ను రీకాల్ చేయాలని డిమాండ్‌చేసారు. గడచిన కొన్ని రోజులుగా రాష్ట్రంలో నిరసనలు వెల్లువెత్తడంతో పిసిసి చీఫ్ స్పందించారు. గతవారం ఒక ప్రభుత్వ బస్సు ముందుభాగంలో ఉన్న రాష్ట్రం పేరును తొలగించడంతో హింస మళ్లీ ప్రజ్వరిల్లింది. 20వ తేదీ జరిగిన ఈసంఘటనపై గవర్నర్ క్షమాపణలు చెప్పాలని ఆందోళన కారులు డిమాండ్‌చేస్తున్నారు. సెక్యూరిటీ సిబ్బంది గ్వాల్టాబి చెక్‌పోస్టువద్ద బస్సును నిలిపివేసారు. డిఐపిఆర్ సిబ్బందిని ఆ బస్సు పైభాగంలో ఉన్న రాష్ట్రం పేరును తెల్లకాగితంతో మూసేయాలని ఆదేశించారు. ఉఖ్రుల్ జిల్లాలోని షిరూయి లిలీ వేడుకలకు వెళుతున్న జర్నలిస్టుల బస్సుపై సెక్యూరిటీసిబ్బంది నిర్బంధంగా రాష్ట్రం పేరుతొలగించారన్నారు. గవర్నర్ స్వయంగా మణిపూర్ పదం తొలగించాలని సూచించడం వల్లనే ప్రభుత్వ రవాణా బస్సుపై ఈ పేరు తొలగించారని వారు తీవ్రనిరసన తెలిపారు. ఆరుకిలోమీటర్లమేర మానవహారం నిర్మించి తమ నిరసనను తెలిపారు. ఇంపాల్ ఎయిర్‌పోర్టు నుంచి కీసమ్‌పట్‌వరకూ ఈ మానవహారం రిగింది. గవర్నర్ హెలికాప్టర్‌పై రాజ్‌భవన్‌కు వెళ్లడంపైనా పిసిసిచీఫ్‌ఘాటు విమర్శలుచేసారు.



## భారత్‌తో శాంతి చర్చలకు పాకిస్థాన్ సిద్ధమే

### ఇరాన్ పర్యటనలో పాక్‌ప్రధాని షెహబాజ్

**టెహ్రాన్, మే 27:**పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తదితర పరిణామాలతో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ మరోసారి శాంతిచర్చలు ప్రస్తావించారు. భారత్‌తో శాంతి చర్చల గురించి ప్రస్తావిస్తూ కశ్మీర్, ఉగ్రవాదం, వాణిజ్యం, జల వివాదం వంటి దీర్ఘకాలిక సమస్యలపై భారత్‌తో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. నాలుగు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా షెహబాజ్ షరీఫ్ సోమవారం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు వెళ్లారు. ఆ దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో సమావేశమయ్యారు. ఈ క్రమంలో సంయుక్త విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మా పొరుగు దేశంతో (భారత్) శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నాం. వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కూడా ఇండియాతో మాట్లాడటానికి మేము సిద్ధం. పాక్ శాంతిని కోరుకుంటున్నదని శాంతి చర్చల ద్వారా ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తాం. భారత్ నిజంగా శాంతియుత వాతావరణాన్ని కోరుకుంటున్నట్లైతే శాంతి చర్చల ప్రతిపాదనలకు అంగీకరించాలని షెహజాజ్ షరీఫ్ అన్నారు. కాగా, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తమకు అప్పగిస్తేనే పాకిస్థాన్‌తో చర్చలు జరుపుతామని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. అయినప్పటికీ ఇతర సమస్యల కోసం శాంతి చర్చలకు షెహబాజ్ పిలుపునివ్వడం గమనార్హం. భారత్, పాకిస్థాన్ మధ్య శాశ్వత కాల్పుల విరమణకు ఇరాన్ మద్దతును ప్రకటించిదని ఆ దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తెలిపారు.

## బీహార్ సరిహద్దుల్లో నేపాల్ డ్రోన్లు

### హై అలర్ట్‌ప్రకటించిన ప్రభుత్వం



**పాట్నా, మే 27:** భారత్‌నేపాల్ సరిహద్దు జిల్లాల్లో డ్రోన్లు ప్రవేశించడంతో బీహార్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. సుమారు 15 నుంచి 20 వరకూ డ్రోన్లు నేపాల్ గగనతలం నుంచి బీహార్‌లోకి ప్రవేశించి ముందురోజు రాత్రి చక్కర్లు కొట్టాయి. కమల్లా సరిహద్దు పోస్టుపరిసరాల్లో సుమారు 40 నిమిషాలపాటు ఈ డ్రోన్లు చక్కర్లుకొట్టాయి. మధుబని జిల్లాలో నేపాల్‌సరిహద్దు ఉంది. 15నుంచి 20 డ్రోన్లు కొంత సామగ్రితో వస్తున్నట్లుగా కనిపించాయని, కమ్లా సరిహద్దు చెక్‌పోస్టువద్ద రాత్రి 7.30 నుంచి 8 గంటలప్రాంతంలో తిరుగాడ ినట్లు ఎస్సెస్పీ వివేక్ ఓఝా చెప్పారు.మళ్లీ తిరిగి నేపాల్‌వైపు వెళ్లిపోయాయయని, బీహార్‌లో తిరిగిన తర్వాత నేపాల్ సరిహద్దుల్లో పశ్చిమ, తూర్పు ప్రాంతాలకు ఇవి వెళ్లినట్లు గుర్తించామన్నారు. దీనితో దర్భంగా ఎయిర్‌ఫోర్స్, ఢిల్లీ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్లకు సమాచారం అందించామని, వెంటనే హై అలర్ట్‌కూడా ప్రకటించినట్లు తెలిపారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి హైఅలర్ట్ కొనసాగుతున్నదన్నారు. ఈడ్రోన్లు నిత్యంజరిగే విన్యాసాల్లో భాగంగా వచ్చాయా అన్నదానిపై ఆరాతీస్తున్నారు.ఇదే విషయమై సమగ్ర దర్యాప్తు ప్రారంభించామని డిప్యూటి కమాండంట్ ఓఝా తెలిపారు. సరిహద్దుల్లో తీవ్రస్థాయి తనిఖీలుచేస్తున్నామని ఎస్‌హెచ్‌ఓ రాకేష్‌కుమార్ తెలిపారు. పోలీస్ జాగిలాలను కూడా ప్రవేశపెట్టామని, స్కానింగ్‌మెషిన్లుకూడా పనిచేస్తున్నట్లు తెలిపారు.

## పహల్గాంలో సిఎం ఒమర్ అబ్దుల్లా కేబినెట్ సమావేశం

**శ్రీనగర్, మే 27:** పహల్గాంలో అమాయక పర్యాటకులపై ఉగ్రమూకలు జరిపిన దాడి తర్వాత జమ్ముకాశ్మీర్ పర్యాటక రంగానికి విఘాతం కలిగింది. ప్రత్యేకించి పహల్గాంకు యాత్రీకులు పూర్తిగా రావడం మానేసారు. దీనితోపాటు కాశ్మీర్‌లోని దాల్‌లేక్ ఇతర పర్యాటక ప్రాంతాలన్నీ కూడా మూతపడుతున్నాయి. పర్యాటక రంగమే ప్రధాన జీవనాధారంగా కొనసాగే కాశ్మీర్‌లో ఈరంగం పరిపుష్టంచేసేందుకు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రత్యేక కసరత్తులు చేపట్టారు. దక్షిణకాశ్మీర్‌లోని పహల్గాంలోనే తన కేబినెట్ సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించారు. తద్వారా కాశ్మీర్‌లో పర్యాటకులకు పూర్తి రక్షణ ఉంటుందని, భద్రత కల్పిస్తారన్న నమ్మకం పెంచేందుకే ఈచర్యలు తీసుకుంటున్నట్లు ఆయన సన్నిహితులు చెపుతున్నారు. పహల్గాంలోని పర్యాటక వ్యాపారంచేసేవారితోకూడా ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు కలిసిచర్చలుజరిపారు. ఏప్రిల్ 22 దాడి తర్వాత లోయలో పర్యాటకం ఎలా వృద్ధిచేయాలన్న అంశంపై వారినుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. మంగళవారం కేబినెట్ సమావేశం నిర్వహించడం ద్వారా కాశ్మీర్‌లో పర్యాటకులకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందన్న విశ్వాసం పెంపొందించినట్లవుతుందని ఒమర్ మంత్రివర్గం భావిస్తోంది. ఇప్పటివరకూ శ్రీనగర్, జమ్ముల్లో మాత్రమే జరిగే కేబినెట్ సమావేశాలు మొట్టమొదటిసారి బయటి ప్రాంతం అయిన పహల్గాంలో జరుగుతోంది. పహల్గాంలో దాడి తర్వాత పర్యాటకులందరూ ఎవరిప్రాంతాలకు వారు వెళ్లిపోయారు. శ్రీనగర్ ఇతరప్రధాన ప్రాంతాల్లో హోటళ్లు ఖాళీ అయిపోయాయి. దక్షిణకాశ్మీర్, సోనామార్గ్, గుల్మార్గ్ వంటి ప్రాంతాల్లో ఆతిథ్యరంగం పూర్తిగా అడుగంటిపోయింది. మంగళవారం కేబినెట్ సమావేశం తర్వాత బుధవారం ఉత్తరకాశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో అత్యున్నత స్థాయిసమావేశం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి, కేబినెట్‌మంత్రులు, సిఎం సలహాదారు, ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వశాఖల అధిపతులు, సీనియర్ సివిల్ పోలీస్ అధికారులు ఈసమావేశంలో పాల్గొంటారు. ఇలాంటి సమావేశం వల్ల కొంతమేలు జరుగుతుందని అక్కడి వ్యాపారులు చెపుతున్నారు. సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే తన్వార్ సాదిక్‌మాట్లాడుతూ ప్రజలవద్దకే ప్రభుత్వం అన్న రీతిలో ఈసమావేశాలు నిర్వహిస్తున్నారనిదీనివల్ల ప్రజల్లో మరింతనమ్మకం పెరుగుతుందన్నారు.



## జార్ఖండ్‌లోఎన్‌కౌంటర్.. మావోయిస్టు కీలకనేత హాతం

**రాంచి, మే 27:** జార్ఖండ్‌పరిధిలోని పలాము మహుదానంద పంచాయితీపరిధిలో 12 గంటల పాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు టాప్ నాయకుడు తులసి భూయాన్‌ను భద్రతా దళాలు మట్టుపెట్టారు. రాత్రి ఏడుగంటలకు ఆ కాల్పులు ప్రారంభించారు. సోమ, మంగళ వారాల్లోకూడా కొనసాగాయి. మావోయిస్టు నాయకుడి మృత దేహంతోపాటు సెల్ఫ్‌లోడింగ్ రైఫిల్ కూడా అక్కడ రికవరీచేసుకున్నారు. 15 లక్షల రివార్డు ఉన్న మావోయిస్టునేత నితేష్ యాదవ్‌కు కూడా బుల్లెట్ గాయాలయినట్లు పోలీసులు గుర్తించారు. సుమారు ఆరుడజన్ల కేడర్లకు నితీష్ యాదవ్ నేతృత్వం వహిస్తు న్నాడు. సంజయ్ గోద్రామ్‌కూడా వీరిలో ఉన్నాడు. ఆతని తలపైనా 10 లక్షల రివార్డుఉంది. ఇపుడు నితేష్ జార్ఖండ్, బీహార్ పోలీసు లకు సవాల్‌గా మారడంతో పోలీసులు నిరంతర గాలింపుచేపట్టారు. గడచిన 15ఏళ్లనుంచి ఆతనికోసం వేట ప్రారం భించారు. నితేష్‌యాదవ్ ఆతని స్క్వాడ్ మహుదానర్‌పికెట్ వద్ద ఉన్నట్లుతేలింది. మేజర్ మావోయిస్టు కార్యాకలాపాలకు శ్రీకారంచుట్టారని తెలియడంతోనే పలాము ఎస్పీ రిష్మారమేషన్‌గాలింపు ముమ్మరం చేసారు. జార్ఖండ్ జాగ్వార్ సిఆర్‌పిఎఫ్‌లతో జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. గాలింపులో బలగాలకుతారసపడిన మావోయిస్టులు కాల్పులు జరపడంతో ఎదురుకాల్పులు ప్రారంభించారు. రెండు రోజులపాటుజరిగిన ఈ కాల్పుల్లో తుల్సి భూయాన్ అనే సీనియర్‌నేత హతమయినట్లు ప్రకటించారు. ఎన్‌కౌంటర్ తర్వాతకూడా గాలింపు చేపట్టారు. ఇపుడు ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం మావోయిస్టులకు సురక్షిత హబ్‌గా కొనసాగుతోంది. దీనిసమాచారం పూర్తిగా తెలుసుకున్నదళాలు ఆప్రాంతంచుట్టుముట్టాయి. బీహార్, జార్ఖండ్‌లకు సరిహద్దుల్లో ఉన్న ఈప్రాంతంలో నక్కిన మావోయిస్టులు పలాములో ఆపరేషన్ పూర్తిచేసి ఇక్కడే దాక్కునేవారని తేలింది.

### పాక్‌వైపునుంచి పేలుడు సామాగ్రిని తీసుకోబోయి

## అనుమానిత బబ్బర్‌ఖల్సా సానుభూతిపరుడు మృతి

**అమృత్‌సర్, మే 27:** పాకిస్తాన్ కేంద్రంగాపని చేస్తున్న బబ్బర్‌ఖల్సాతో లింకులు ఏర్పాటుచేసుకుని డ్రోన్లద్వారా వచ్చే పేలుడు పదార్థాలను స్వాధీనంచేసుకునే యత్నంలో సామగ్రి పేలి ఒక వ్యక్తిచనిపోయాడు. మజీతారోడ్డు బైపాస్‌లోని డీసెంట్ అవెన్యూకాలనీలో ఈసంఘటన జరిగింది. పోలీసులకు ముందుగానేసమాచారం అందడంతో ఆతని ఆచూకీతోపాటు మరికొందరు ఆతని సన్నిహితులకోసం గాలింపు చర్యలు చేపట్టారు. పాకిస్తాన్ మద్దతు ఉన్న ఉగ్రగ్రూపుతో మృతునికి సంబంధాలున్నట్లు అనుమానిస్తున్నారు. పోలీస్, ఫోరెన్సిక్ సిబ్బంది ఈ పేలుడు పదార్థం తీవ్రతను మదింపుచేస్తున్నారు. పేలుడు తీవ్రతకు మృతుడి రెండుచేతులు కూడా భుజాల వరకూ కాలిపోయాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఈ ప్రాంతంలో భారీ పేలుడు శబ్దం వినిపించిందని, దీనితో స్థానికులంతా ఆప్రాంతానికి వెళ్లి పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. సదర్ పోలీస్‌స్టేషన్ నుంచి సిబ్బంది, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌లు ఆప్రాంతానికి వెళ్లాయి. సిసిటివి ఫుటేజిని కూడా స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించినా ఫలితంలేదు. చనిపోయినట్లుధృవీకరించారు. అమృత్‌సర్ రూరల్ ఎస్‌ఎస్‌పి మణీందర్‌సింగ్ మాట్లాడుతూ తీవ్ర గాయాలకులోనయి ఈ వ్యక్తి వివరాలను ప్రస్తుతం ఆరాతీస్తున్నట్లు చెప్పారు. డ్రోన్లద్వారా వచ్చిన పేలుడు సామగ్రిని తీసుకునేందుకు వచ్చి ఉంటాడని,ఆ సామగ్రిని తీసుకోవడంలో అజాగ్రత్తవల్లపేలిపోయి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నామని, అయితే ఈ కన్‌సైన్‌మెంట్ పాకిస్తాన్‌నుంచే వచ్చిందని కూడా ఆయన సందేహం వ్యక్తంచేసారు.
బోర్డర్‌రేంజ్ డిఐజి సతీందర్‌సింగ్‌మాట్లాడుతూ ఐఎస్ఐ మద్దతున్న బబ్బర్‌ఖల్సా ఈ సంఘటన వెనుక ఉన్నట్లు తెలుస్తోందని, ప్రాంతంలో శాంతికి భగ్నం కలిగించే కుట్రలుచేస్తోందని తెలిపారు. ఈ సంఘటనలో గ్యాంగ్‌స్టర్లు, ఉగ్రవాదుల ప్రమేయం లేదని, ఈ వ్యక్తి తుక్కు వ్యాపార డీలర్‌అని పాత బాంబు మెటల్ వేస్ట్‌ను నిర్వీర్యం చేసే క్రమంలో కూడా ఇలాంటివి జరుగుతాయన్నారు.

## జ్యోతి మొబైల్స్‌నుంచి 12 టెరాబైట్ల డేటా రికవరీ



**న్యూఢిల్లీ, మే 27:** గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఇక ఈ కేసు దర్యాప్తు ముమ్మురంగా కొనసాగుతోంది. ఇప్పటికే ఆమె ఫోన్లు, ల్యాప్‌టాప్‌ను దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అందులో డిలీట్ అయిన సమాచారాన్ని దర్యాప్తు అధికారులు రికవరీ చేస్తున్నారు.సుమారు 12 టెరా బైట్ల డేటాను రికవరీ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జ్యోతి మల్హోత్రాకు చెందిన మూడు ఫోన్ల నుంచి 12 టెరా బైట్ల డేటాను స్వాధీనం చేసుకున్నాం. రికవరీ చేసిన డిజిటల్ డేటాను పరిశీలిస్తున్నాము. ఆమె ల్యాప్‌టాప్‌లోని డేటాను ఇంకా పరిశీలించాల్సి ఉందని సీనియర్ పోలీసు అధికారిని ఊటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వచ్చాయి. అదే విధంగా జ్యోతి మల్హోత్రా నాలుగురు పాకిస్థానీ నిఘా ఏజెంట్లతో నేరుగా సంప్రదింపులు జరిపినట్లు కూడా తేలింది. వీరిలో ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌ను సందర్శించినప్పుడు పరిచయమైన డానిష్, అహ్సన్, షాహిద్ ఉన్నారు. దీంతో పాక్ భద్రతా సంస్థలో వీరి పాత్ర గురించి అధికారులు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా పాక్ కోసం గూఢచర్యం చేసిందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు సంబంధించి కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. పాకిస్థాన్ పర్యటనలో అక్కడి అధికారులు ఆమెకు రాచమర్యాదులు చేసారు. లాహోర్‌లోని అనార్కలీ బజార్‌ని సందర్శించిన సమయంలో యూట్యూబర్‌కు ఏకంగా ఆరుగురు గన్‌మెన్లు ఏకే 47తో భద్రత కల్పించినట్లుగా తేలింది. స్కాట్లాండ్‌కు చెందిన ఓ యూట్యూబర్ వీడియోతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. జ్యోతికికల్పించిన సెక్యూరిటీని చూసి స్కాట్లాండ్ యూట్యూబర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'కాలమ్ అబ్రాడ్' అనే యూట్యూబర్ స్కాటిష్ పౌరుడు కాలమ్ మిల్ గత మార్చి నెలలో పాక్‌లో పర్యటించారు. లాహోర్‌లోని ప్రసిద్ధ అనార్కలీ బజార్‌లో తిరుగుతుండగా.. అక్కడ కొందరు తుపాకులతో కనిపించారు. వారి చొక్కాలపై 'నో ఫియర్' అని రాసి ఉంది. స్కాటిష్ యూట్యూబర్ విడుదల చేసిన తాజా వీడియోలో ఆయన పాకిస్థాన్‌లోని అనార్కలి బజార్‌లో జ్యోతి మల్హోత్రాతో మాట్లాడుతున్నారు. ఇందులో ఆమె 'మొదటిసారి పాకిస్థాన్ వచ్చారా' అంటూ కల్లమ్‌ను ప్రశ్నిస్తున్నది. 'లేదు ఇది ఐదోసారి' అంటూ ఆయన సమాధానమిచ్చారు. తాను ఇండియన్‌ను అంటూ ఆమె పరిచయం చేసుకుంది. అయితే పాకిస్థాన్ ఆతిథ్యం గురించి జ్యోతిని కల్లమ్ ప్రశ్నించగా గొప్పగా ఉందంటూ ఆమె సమాధానమిచ్చింది. అయితే ఆమె వెంట ఆరుగురు సాయుధులైన పోలీసులు ఉండడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన చెప్పుకొచ్చాడు.



### రక్షణరంగానికి అధునాతన

## ఐదోతరం యుద్ధవిమానం

### 2030నుంచి తయారీకి ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ రెడీ

**న్యూఢిల్లీ, మే 27:** భారత్ రక్షణరంగంలోకి ప్రతిష్టాత్మకమైన ఐదోతరం యుద్ధవిమానం వస్తోంది. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ వివిధ పారిశ్రామికసంస్థల భాగస్వామ్యంతో ఈ అధునాతన యుద్ధవిమానాన్ని తయారుచేసింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉంచేలా ఈ అధునాతన మధ్యతరహా యుద్ధ విమానం (ఎఎంసిఎ)ను రూపొందించాలని అనుమతించారు. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ(ఎడిఎ)ఈరంగ పరిశ్రమల భాగస్వామ్యంతో ఈ యుద్ధవిమానం రూపొందిస్తున్నట్లు రక్షణరంగ అధికారులు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లోకూడా వీటి తయారీకి అనుమతివ్వాలని రక్షణశాఖ భావిస్తోంది. కంపెనీలు స్వతంత్రంగాను, లేదా జాయింట్ వెంచర్లు, లేదా కన్సార్టియమ్‌ల తరహాలో రూపొందించుకోవచ్చుని, బిడ్డరు మాత్రం భారతీయ కంపెనీ అయిఉండాలని, భారత చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుందని రక్షణశాఖ తెలిపింది. ఏరోస్పేస్ రంగంలో ఆత్మనిర్భర్‌భారత్‌ను సాధించే దిశగా ఈ యుద్ధ విమానం తయారీ ఉంటుందని రక్షణరంగం భావిస్తోంది. ఎడిఎ ఇందుకోసం ముందు ఆసక్తి ఉన్న పార్టీల దరఖాస్తులను కోరుతూ నోటిఫికేషన్ జారీచేస్తుంది. రక్షణమంత్రిత్వశాఖలో ఎడిఎ ఒక స్వతంత్ర ప్రతిపత్తికలిగిన వ్యవస్థ కావడం, యుద్ధవిమానాల తయారీలో నైపుణ్యం ఉండటంతో ఈ సంస్థ ఆధ్వర్యంలోనే కొత్త 5వ జెన్ యుద్ధవిమానం రూపొందుతోంది. అధునాతన ఆయుధాలను సైతం తీసుకెళ్లే సామర్థ్యంతో ఈ యుద్ధవిమానం ఉంటుంది. భారతీయ వాయుసేన అవసరాలకు తగినట్టుగా నిర్మిస్తారు. 2030 తర్వాతనుంచి ఈ విమానాల తయారీ ప్రారంభిస్తారు. మెరుపుదాడులు, అతిసమీపంనుంచి దాడులు, స్వింగ్‌రోల్ వంటివి ఈ విమానం ప్రత్యేకతలు. అంతేకాకుండా భావితరం క్షిపణులు కూడా ఈ విమానంలో తీసుకెళ్లేవిధంగా ఏర్పాట్లు ఉంటాయి. కేవలం అమెరికా, రష్యా,చైనాలు మాత్రమే ఇప్పటి వరకూ ఐదోతరం యుద్ధవిమానాలు రూపొందించాయి. ఈ విమానం రెండి ఇంజన్ల మధ్యతరహా మల్టీరోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌గా పనిచేస్తుంది. 25 టన్నుల బరువుతో అధునాతన శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో రూపొందుతుంది.

## ఆపరేషన్ సిందూర్‌పై బిఎస్‌ఎఫ్ విడియో

### 2.2 కిలోమీటర్లు దూసుకుపోయి ధ్వంసంచేసాం: బిఎస్‌ఎఫ్ ఐజి శశాంక్ ఆనంద్

**శ్రీనగర్, మే 27:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను త్రివిధదళాలు సమన్వయంతో ధ్వంసం చేశాయి. కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించి ఉగ్రమూకల పనిపట్టాయి. ఇక ఆపరేషన్‌కు సంబంధించిన దృశ్యాలను మన బలగాలు గత కొన్ని రోజులుగా ఎక్స్ వేదికగా షేర్ చేస్తున్నాయి. తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ శత్రుదేశాలకు స్ట్రాంగ్ మెసేజ్ ఇస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ వివరాలను వివరిస్తూ.. తాజాగా బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కూడా ఆ తరహా విడియోని పంచుకుంది. అందులో మూడు టెర్రర్ లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసినట్లు చూపించింది. ఈ మేరకు పాక్‌లో 2.2 కిలోమీటర్ల దూరం చొచ్చు కెళ్లి ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు ఖచ్చితమైన దాడులను నిర్వహించారు. పాక్ ఆర్మీ పోస్టులపై కూడా దాడిచేసి ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలను జమ్ము ఫ్రాంటియర్ బీఎస్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శశాంక్ ఆనంద్ విడుదలచేసారు. మే 9, 10 తేదీల మధ్య రాత్రి సరిహద్దు సమీపంలో లష్కరే తోయిబాకు చెందిన లూని ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ను నాశనం చేశాం. ఆర్‌ఎస్ పురా సెక్టార్‌కు ఎదురుగా ఉన్న మస్తపూర్ అనే మరో లాంచ్‌ప్యాడ్‌ను కూడా ధ్వంసం చేశాం. భారత దళాల దాడులతో పాక్ రేంజర్లు అక్కడి నుంచి పారిపోయారని జమ్ము ఫ్రాంటియర్‌లోని బీఎస్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అన్నారు.

### కర్ణాటకలో ఇద్దరుబిజెపి ఎమ్మెల్యేలపై

## బహిష్కరణ వేటు



**బెంగళూరు, మే 27:** ఇద్దరు బిజెని ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు పడింది. పార్టీ నియమాలను ఉల్లంఘించారనే కారణంతో బిజెపి వారిపై వేటు వేసింది. కర్ణాటకకు చెందిన ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేలు ఎస్టీ సోమశేఖర్, ఎ శివరామ్ హెబ్బర్ ఆరేసి ఏళ్లపాటు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీకి చెందిన కేంద్ర క్రమశిక్షణ కమిటీ తెలిపింది. ఈ ఏడాది మార్చి 25న ఆఇద్దరు ఎమ్మెల్యేలకు పార్టీ షోకాజ్ నోటీసులు ఇచ్చిందని, ఆ నోటీసులకు వారు సమాధానాలు ఇచ్చారని, వారిచ్చిన సమా ధానాలను పరిగణలోకి తీసుకున్న తర్వాతనే వారిపై బహిష్కరణ వేటు వేశామని బిజెపి కేంద్ర క్రమశిక్షణ కమిటీ తెలిపింది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా వారు పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేశారని, దానిపై షోకాజ్ నోటీసు ఇచ్చినా వారి నుంచి సరైన సమాధానం రాలేదని, అందుకే ఆ ఇద్దరిపై బహిష్కరణ వేటు వేశామని పేర్కొంది.

## కారులోనే కుటుంబం ఆత్మహత్య!

### కోట్ల రూపాయల్లో అప్పు, వ్యాపారంలో నష్టాలు



**చండీఘర్, మే 27:** కోట్లరూపాయల్లో అప్పులు పేరుకుపోవడం, వ్యాపారంలో నష్టాలు పెరిగిపోయి ఒక కుటుంబం మొత్తం కారులోనే ఆత్మహత్యకు పాల్పడింది. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌కు చెందిన కుటుంబం హర్యానాలోని పంచకుల వద్ద రాత్రివేళ ఈ ఆత్మహత్యకు పాల్పడింది.
కుటుంబంమొత్తం విషరసాయనాలు సేవించి కారులోనే ఆత్మహత్యచేసుకున్నారు. పంచకుల సెక్టార్ 27వద్ద పార్కుచేసిన కారులో మొత్తం అందరూ విగతజీవులై పడి ఉన్నారు. వెనుక అద్దాలను ఒక టవల్‌తో కవర్‌చేసారు. కారును లోపలినుంచే లాక్‌చేసారు. ఆరోడ్డున పోయే పాదచారులు అనుమానం వచ్చి తొంగిచూస్తే లోపల స్పృహతప్పి పడి ఉన్న వ్యక్తులను గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. తక్షణ స్పందన వాహనాలు వెంటనే స్పాట్‌కు వచ్చాయి. కారులో ఏడుగురు ఉన్నట్లు గుర్తించి వారంతాకూడా స్పృహలో లేనట్లు గుర్తించారు. సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.
పంచకులలో భాగేశ్వర్‌ధామ్ ఏర్పాటుచేసిన హనుమాన్‌కథను వీక్షించేందుకు వారంతా బయలుదేరినట్లు తేలింది. కార్యక్రమం ముగిసాక వారంతా డెహ్రాడూన్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలోనే ఈ ఆత్మహత్యలకు పాల్పడినట్లు తేలింది.
42 ఏళ్ల ప్రవీణ్ మిట్టల్; తండ్రి దేశ్‌రాజ్ మిట్టల్, ఆయన భార్య, ప్రవీణ్ భార్య,మరో ముగ్గురుచిన్నారులు, ఇద్దరుటీనేజి కుమార్తెలు, ఒక కుమారుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు తేలింది. ఈ కుటుంబానికి టూర్స్ ట్రావెల్స్ బిజినెస్ ఉంది. ఈవ్యాపారం విపరీత నష్టాల్లో ఉన్నట్లు తేలింది. పోలీసులువచ్చిన తర్వాత కూడా వారిలో మిట్టల్ ఒక్కటే కొన ఊపిరితో ఉన్నాడు. తీరా ఆసుపత్రికి తీసుకెళ్లాక చనిపోయినట్లు తేలింది. చేతిరాతతో రాసిన లేఖను కారునుంచి స్వాధీనంచేసుకున్నారు. పంచకుల డిప్యూటి కమిషనర్ హిమానరది కౌశిక్, లా అండ్ ఆర్డర్ డిసిపి అమిత్ దహియాలు ఆ ప్రాంతానికిచేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.
ఆరుగురిని ఓజాస్ ఆసుపత్రికితీసుకెళ్లారు. అయితే అప్పటికే వారు చనిపోయినట్లు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. మరో వ్యక్తిని సివిల్ ఆసుపత్రికీ తీసుకెళ్లారు. ఆతడిని కూడా చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రాథమికంగా ఇదొక ఆత్మహత్యకేసుగా నిర్ధారించారు. ఆర్థిక సమస్యలే ఈ ఆత్మహత్యకు కారణమని గుర్తించారు. పంచకులలో నివసిస్తూ వ్యాపారం నిర్వహించారు.
తొలినాళ్లలో ఆర్థికంగా సజావుగానే సాగిన తర్వాత డెహ్రాడూన్‌కు వెళ్లిన తర్వాతనుంచి వ్యాపారం నష్టాల్లో నడించింది. దీనితో కోట్లరూపాయలు అప్పు పేరుకుపోయింది. మృతదేహాలను సివిల్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

28-5Pg8exHMNWJQE.qxdo/p:28-5Pg8exHMNWJQE.qxd 1/1/02 9:43 AM Page 1



# గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠా అరెస్టు

## -13కిలోల గంజాయి స్వాధీనం

**.తొట్టంబేడు, మే 27 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మరియు అదనపు ఎస్పీ రవిమనోహరాచారి ఆదేశాల మేరకు పట్టణ డిఎస్పీ



గంజాయి నిందితులను చూపుతున్న డిఎస్పీ, సిఐలు

నరసింహామూర్తి పర్యవేక్షణలో ఈనెల 26న శ్రీకాళహస్తి టుటౌన్ సిఐ డి.నాగార్జునరెడ్డికి అందిన రహస్య సమాచారం మేరకు ఒరిస్సా రాష్ట్రం నుంచి తమిళనాడు రాష్ట్రం, అంబత్తూరు ప్రాంతానికి గంజాయి తరలిస్తున్న ముఠా సభ్యులు శ్రీకాళహస్తి శివార్లలో ఉన్న ఎంజిఎం ఆస్పత్రి సర్కిల్ వద్ద చెన్నై బస్సు కోసం ఎదురు చూస్తుండగా వారిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ తెలిపారు. దీంతో మంగవారం పోలీస్‌సేష్టన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిఎస్పీ నరసింహామూర్తి వివరాలను వెల్లడించారు. గంజాయి అక్రమరవాణా సమాచారం అందుకున్న సిఐ నాగార్జునరెడ్డి వారి సిబ్బందితో వెంటనే అక్కడకు వెళ్ళి తమిళనాడుకు వెళ్ళేందుకు సిద్దంగా ఉన్న ముగ్గురు యువకులను అరెస్టుచేసి వీరి నుంచి 13 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అరెస్టు చేయబడిన వారిలో సోలాపూర్, అంబత్తూరు చెన్నైకు చెందిన ఎం.మురళీ(22), చెన్నైలోని వెంకటాచలం వీధి అంబత్తూరు చెన్నైకు చెందిన జె.శ్యాంరాజ్(21), గంగై అమ్మన్ కోవిల్ వీధి సోలాపురం, అంబత్తూరు, చెన్నైకుచెందిన ఎం.సంజయ్‌కుమార్(22)లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని సంబందిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ వివరించారు. మరో ఇద్దరు నిందితులు పరారయ్యారని వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈకేసులో ప్రత్యేక శ్రద్ద కనపర్చిన సిఐ డి.నాగార్జునరెడ్డి, ఎస్ఐ పార్థసారధి, సిబ్బంది బాలకృష్ణ, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, నందకుమార్, ప్రవీణ్, సుధాకర్, రేగాన్‌లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అభినందించారు.

# నేటి నుంచి సీమాంధ్ర మీదుగా తూర్పునకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మే 27,ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ సీమాంధ్ర మీదుగా తూర్పుకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి నారంగీ(గౌహతి) వెళ్లే నెంబర్ 06559ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27నుంచి జూన్ 24వరకు ప్రతి మంగళవారం రాత్రి 11.40గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి, శుక్రవారం తెల్లవారుజామున 5గంటలకు నారంగీ(గౌహతి) చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నారంగి నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06560ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 31నుంచి జూన్ 28 శనివారం తెల్లవారుజామున 5.30గంటలకు నారంగి(గౌహతి) నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 9.45గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యలో రాష్ట్రంలో రేణిగుంట, గూడూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పలసలతో పాటు కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

హుబ్లీ-కతిహార్ ప్రత్యేక రైళ్లు :- హుబ్లీ నుంచి కతిహార్ వెళ్లే నెంబర్ 07325ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28నుంచిజూన్ 18వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3.15గంటలకు హుబ్లీ నుంచి బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు కతిహార్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కతిహార్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07326ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 31నుంచి జూన్ 21వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2.30గంటలకు కతిహార్ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 10.50గంటలకు హుబ్లీ చేరుకుంటుంది.

# రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో ఒకేసారి 10773 మందికి ఆన్‌లైన్ సర్టిఫికెట్లు

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ట్రిపుల్‌ఐటీల్లో చదువుతున్న విద్యార్థులు ఒకేసారి 10773 ఆన్‌లైన్ సర్టిఫికేషన్లు సాధించి రికార్డు నెలకొల్పారు. జనవరి - ఏప్రిల్ రెండో సెమిస్టర్‌లో భాగంగా ఎన్‌పీటీఎల్ ఆన్‌లైన్ కోర్సులకు విద్యార్థులు హాజరై, ఈ సర్టిఫికేషన్లు సాధించారు. ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులను ఆర్జీయూకేటీ ప్రోత్సహిస్తోంది. ఇంజినీరింగ్ మూడో ఏడాదిలో 2 ఎలెక్టివ్ కోర్సులు, నాలుగో ఏడాదిలో ఒక ఎలెక్టివ్ కోర్సును విద్యార్థులు పూర్తి చేశారు. నాలుగు ట్రిపుల్ ఐటీల నుంచి పలు కోర్సులకు మొత్తం 11755 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 10773 మంది సర్టిఫికేషన్లు సాధించారు. సర్టిఫైడ్ విద్యార్థుల్లో 80 శాతం మంది ఎలైట్, ఉన్నత స్థాయి సర్టిఫికెట్లు పొందారు. ఈ సర్టిఫికేషన్ కోర్సులను పూర్తి చేయడం వల్ల విద్యార్థులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ఆర్జీయూకేటీ కులపతి మధుమూర్తి రిజిస్ట్రార్ సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు.

# 'చిరుత'ను బంధించకుంటే ప్రమాదమే!

## - కాలినడక మార్గాలు, ఘాట్‌లో సంచారంపై భక్తుల్లో భయం

**తిరుమల,మే 27ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో శేషాచలంఅటవీప్రాంతం వీడి చిరుతలు దారితప్పి కాలినడకమార్గాల్లో, ఘాట్‌రోడ్లపై సంచారంతో ప్రమాదకరంగా మారాయి. చిరుతలు ఎప్పుడైనా దారితప్పి జనావాసాల్లోకి వచ్చి ఒకసారి మనిషి రక్తం రుచిచూస్తే మళ్ళీ దాడిచేయడానికి సిద్దంగా ఉండి మనిషి రక్తంకోసం వేటాడుతుందనేది అనుభవం ఉన్న అటవీశాఖ అధికారుల సమాచారం. ఇప్పుడు ఘాట్‌రోడ్లపై చిరుతలు సంచారంతో మళ్ళీ ఎటువైపు నుండి ఎప్పుడు ఎలా దాడిచేస్తుందనే భయం భక్తులను వణికిస్తోంది. సోమవారం రాత్రి 8గంటల ప్రాంతంలో దిగువఘాట్‌లో వినాయకుడిగుడి వద్ద ఏకంగా రైలింగ్‌గోడపై చిరుతకూర్చుని ఉండటం, వాహనాల వెలుగులకు, శబ్దాలకు చిరుత భయపడి గోడపై పరుగులుతీయడం జరిగింది. ఘాట్‌లో ఒంటరి చిరుతనా.లేక రెండు చిరుతలు సంచారం ఉందాఅనేది భక్తులను భయపెడుతోంది. గతంలోనే చిరుతలు కాలినడక మార్గాల్లో చిన్నారిని బలిగొనడం, మరో చిన్నారిబాబుపై దాడిచేయడం వంటి విషాధఘటనలు జరిగాయి. చిరుతలు కాలినడక మార్గాల్లోకి రాకుండా,ఘాట్‌లో సంచారంపై 7వ మైలునుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు హైఅలెర్ట్‌జోన్‌గా ప్రకటించారు. 500 సిసి కెమెరాలతో బాటు డ్రోన్ కెమెరాలను వినియోగించి వాటి కదలికలను గమనిస్తున్నారు. ఇప్పుడు కొద్దిరోజులుగా ఒంటరి చిరుత కాలినడకమార్గంలో, ఘాట్‌లో సంచరిస్తుండటంతో చిరుతను బందించడం తప్ప మరో మార్గం లేదనేది భక్తులు ఆందోళన చెందుతున్నారు. భక్తులు గుంపుగా వెళ్ళేలా ,వీలైతే సాయంత్రం 6గంటల తరువాత ఘాట్‌లో ద్విచక్రవాహనదారులను నిలువరించాలని టిటిడి అధికారులు భావిస్తున్నారు. చిరుతపులులు, వన్యమృగాలు సంచారం తగ్గి, పరిస్థితులు చక్కబడే వరకు ఈ నిర్ణయాలు తీసుకోవాలనే చర్చ మొదలైంది.

# పనితీరు మెరుగుపరిచే దిశగా బదలీలు: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ.,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన సాధారణ బదిలీ ప్రక్రియను అవినీతికి అడ్డుకట్ట వేయడంతో పాటు అత్యున్నత వైద్యుల పనితీరు మెరుగుపరిచే దిశగా వినియోగించడానికి వైద్యారోగ్య శాఖ నిర్ణయించింది. ఈ దిశగా బదిలీలకు సంబంధించి కొన్ని ప్రత్యేక సడలింపులకు ముఖ్యమంత్రి ఆమోదాన్ని పొందిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాకు తెలిపారు.వైద్యారోగ్య శాఖలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు విధులు నిర్వహించడం, ఇందుకు సంబంధించిన కొన్ని క్లిష్టమైన అంశాలు, మంత్రిత్వ శాఖకు సంబంధించిన ప్రత్యేక అవసరాల నేపథ్యంలో ఈనెల 15న బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ జారీ చేసిన విధివిధానాల్లో శాఖ అవసరాల మేరకు 10 సడలింపులకు సంబంధించి తాము నేరుగా చేసిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించారున్నారుప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు అన్ని విభాగాధిపతులతో బదిలీలకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించిన అనంతరం ఈ సడలింపుల ప్రతిపాదన చేసినట్లు వివరించారు. రెండేళ్ల క్రితం సాధారణ బదిలీలకు సంబంధించి గత ప్రభుత్వం విడుదల చేసిన విధివిధానాల్ని సమగ్రంగా సమీక్షించి ఆశించిన ఫలితాలను సాధించే దిశగా ప్రస్తుత బదిలీల విషయంలో వినూత్న చర్యల్ని మంత్రిత్వ శాఖ చేపట్టనున్నట్లు వివరించవచారు క్షేత్ర స్థాయిలో రీజనల్ డైరెక్టర్లు, డిఎంహెచ్వోలు, డిసిహెచ్‌యస్‌ల కార్యాలయాలతో పాటు ప్రిన్సిపాళ్లు, ఆసుపత్రుల సూపరింటెండెంట్ల కార్యాలయాల్లో పలు సంవత్సరాలుగా పనిచేస్తున్న కింది స్థాయి పాలనా సిబ్బందిపై పలు అవినీతి, అక్రమాల ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో దీన్ని అరికట్టడానికి వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ ప్రధానమైన నిర్ణయాన్ని తీసుకున్నట్లు వివరించారు.. ఆర్థిక శాఖ విధానాల ప్రకారం ఒకే చోట ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలన్న నిబంధనను సడలిస్తూ ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన పాలనా సిబ్బందిని బదిలీ చేయాలని మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఈ రకమైన చర్య చేపట్టడం ఇదే మొదటిసారి అని ఉన్నతాధికారులు తెలిపారు. జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు వంటి పాలనా సహాయక సిబ్బంది స్థాన బలిమితో పలు సంవత్సరాలుగా పలు అక్రమాలకు పాల్పడుతున్నారంటూ వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ఈ నిర్ణయాన్ని తీసుకుంది. నియమాల మేరకు వారు పనిచేయడంలేదని, వారి అలసత్వంతో పలు పాలనాపరమైన సమస్యలెదురవుతున్నాయని, ప్రతి పనికీ ధరను నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారని, ప్రధానమైన కోర్టు వ్యవహారాల్లో కూడ నిర్లక్ష్యంతో వ్యవహరించి ఇబ్బందికర పరిస్థితుల్ని కల్పిస్తున్నారని, సీనియర్ల ఆదేశాల్ని సైతం పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారుల్ని పలు విషయాల్లో తప్పుదోవ పట్టిస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన వారిని బదిలీ చేస్తూ అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా స్పష్టమైన సందేశాన్ని ఇవ్వడానికి మంత్రిత్వ శాఖ ప్రస్తుత బదిలీ ప్రక్రియను వినియోగించనుంది. ఇటువంటి అక్రమాలతో పాలనా సామర్థ్యం కుంటుపడడంతో పాటు మంత్రిత్వ శాఖ ప్రతిష్ట మసకబారే అవకాశమున్నందున ఈ చర్యను చేపట్టారు. వివిధ ఉద్యోగ సంఘాల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న సిబ్బందిని అదే స్టేషన్లోనే వేరొక కార్యాలయానికి బదిలీ చేస్తారు.పనితీరు ఆధారంగా ఉన్నత స్థాయి వైద్యుల బదిలీలుంటాయన్నారు.ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు, అనుబంధ బోధానాసుపత్రుల సూపరింటెండెంట్లు, ప్రభుత్వ స్పెషాలిటీ ఆసుపత్రుల సూపరింటెండెంట్లతో కలిపి 37 మంది సీనియర్ డాక్టర్లు, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(ఎడిఎంఇ) స్థాయిలో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తున్నారు.

# ముందుగానే నైరుతి శుభపరిణామం : చంద్రబాబు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:**నైరుతి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రం లోకి ప్రవేశించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని సిఎం చంద్రబాబు సోమవారం ఎక్స్‌లో పేర్కొన్నారు. చాలా ఏళ్ళ తర్వాత మే నెలలోనే రాష్ట్రానికి నైరుతి పలకరింపు శుభపరిణామం. రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ అంచనాలు నిజం కావాలని...రైతులకు,రాష్ట్రానికి మేలు జరగాలని కోరుకుంటున్నాను.వ్యవసాయాధారిత రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే రైతన్న బాగుంటాడు.అన్నదాత సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని సిఎం పేర్కొన్నారు.ఆపరేషన్ బుడమేరును వెంటనే అమలు చేయాలని,బుడమేరు ప్రక్షాళనకు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 6.6.2025 శుక్రవారం ఉదయం 10 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం ఐలాపురం కన్వెన్షన్ హాలులో జరుగుతుందని సిపిఎం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ తెలిపారు. బెజవాడ దు:ఖదాయనిగా పేరుగాంచిన బుడమేరు 2024 ఆగస్టు 30,31 సెప్టెంబరు మొదటి వారం తుఫాను ప్రభావంతో క్లౌడ్ బరెస్ట్ అయ్యి ఒక ప్రక్క కృష్ణానది,మరో పక్క మున్నేరు,పాలేరు,ఇంకో పక్క బుడమేరు పొంగి ప్రవహించి వరద పోటెత్తి అనేక గ్రామాలను,లక్షలాది ఎకరాల పంటతో పాటు విజయవాడను జలదిగ్బంధనం చేసాయి. ఎక్కడో ఎ.కొండూరు మండలం దుర్గం కొండల్లో పుట్టిన బుడమేరు మైలవరం-జి కొండూరు-వెలగలేరు-విజయవాడ-ఎనికేపాడు-కంకిపాడు-నందివాడ-గుడివాడ-కొల్లేరు వరకు అతలాకుతలం చేసింది. మైలవరం నియోజక వర్గంలో అనేక గ్రామాలు కనీవినీ ఎరుగని రీతిలో వరదతాకిడికి గురయ్యాయి. విజయవాడ దిగువ భాగంలో డెల్టాలో విజయవాడ రూరల్,కంకిపాడు-ఉంగుటూరు-నందివాడ-గుడివాడ వరకు విలయతాండవం చేసింది. విజయవాడ నగరంలో 32 డివిజన్లు ముంపుకు గురై వారం రోజుల పాటు జనజీవనం స్థంభించిపోయి, ప్రజలు నానా ఇక్కట్లు పడ్డారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 36 మంది మృత్యువాత పడ్డారు. ఇంత జరిగినా ఇప్పటికీ వేగవంతంగా బుడమేరు ముంపు నివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించక పోవడం భాధాకరం.ఇబ్రహీంపట్నం దగ్గరున్న డైవర్షన్ ఛానల్‌లో విటిపిఎస్ వేడినీరు ప్రవాహం కలుస్తుంది.



# అంతర్జాతీయ స్థాయిలో యోగా దినోత్సవం


## ఏర్పాట్లు సమీక్షించిన స్పెషల్ సిఎస్ కృష్ణబాబు

**విశాఖపట్టణం, మే 27, ప్రభాతవార్త** విశాఖపట్టణం వేదికగా జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా చేయాలని, చిన్నపాటి సమన్వయ లోపం కూడా తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) ఎం.టి. కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లు, క్షేత్రస్థాయి పరిస్థితుల పరిశీలన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ఆయన మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి మీటింగు హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకొని కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని సూచించారు. ఇటీవల జరిగిన నీతీ ఆయోగ్ సమావేశంలో కూడా ముఖ్యమంత్రి యోగా దినోత్సవం గురించి, నిర్వహణ, ప్రపంచ రికార్డు సాధించేందుకు అనుసరించే విధానాల గురించి వివరించారని కృష్ణబాబు గుర్తు చేశారు. దీన్నిబట్టి యోగా దినోత్సవ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, దానికి తగ్గట్టుగా సన్నద్ధం కావాలని హితవు పలికారు. ప్రతి కంపార్ట్మెంట్ వద్ద అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, మొబైల్ టాయిలెట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. వాలంటీర్ల సాయంతో కంపార్ట్మెంట్ లోపలికి వచ్చే వారిని సాంకతిక పరికరాలను ఉపయోగించి లెక్కించాలని, దానికి ముందుగా ప్రతి ఒక్కరికీ క్యూఆర్ కోడ్లను అందజేయాలని సూచించారు. కంపార్ట్మెంట్ వద్ద స్రెచర్, మెడికల్ కిట్లను ఉంచాలని, ప్రతి రెండు, మూడు కంపార్ట్మెంట్లకు ఒకటి చొప్పున వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని సూచించారు. బారికేడింగ్, లైటింగ్ ఇతర ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. దీనికి ముందు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ వీర పాండియన్, ఆయుష్ డైరెక్టర్ దినేశ్ కుమార్ లతో కలిసి ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు కార్యక్రమం జరిగే వివిధ ప్రాంతాలను పరిశీలించారు.జూన్ 19న ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్రమం...జూన్ 19వ తేదీన ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు కృష్ణబాబు సూచించారు. పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన అన్ని వర్గాల భాగస్వాములతో ఆ రోజు కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. ప్రధాన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాల్లో ప్రతి రోజూ ఒక గంట యోగా ప్రాక్టీస్ చేయించాలని,

ఈ ప్రక్రియను పక్కాగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వైద్య విద్యార్థులను, నర్సింగ్ కళాశాల విద్యార్థులను, ఆయా శాఖలు, సంస్థల నుంచి ఉద్యోగులు, కార్మికులతో పాటు కుటుంబ సభ్యులను కూడా 21న జరిగే ప్రధాన కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారుల మధ్య వాగ్వాదం

**జగ్గయ్యపేట, మే 27, ప్రభాతవార్త :** మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలుశాఖల అధికారులతో ప్రతిపక్ష వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు వాగ్వాదపడ్డారు. ఇందుకు ప్రతిగా డిఇఇ కరీముల్లా కూడా తమ ఇంజనీరింగ్‌శాఖ పనితీరులను ఎలా విమర్శిస్తున్నారంటూ ప్రతిదాడికి దిగారు. తుదకు చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వాగ్వాదాలను సరిదిద్దారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. సభలో 78 అంశాలతో ప్రవేశపెట్టిన ఎజెండాపై దాదాపు గంటన్నరపాటు చర్చలు జరిగాయి. పలు అంశాలపై వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ వట్టెం మనోహార్, జనసేన నేత, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, టిడిపి కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, గింజుపల్లి వెంకట్రామయ్య, జనసేన కౌన్సిలర్ కొలగాని రాము, పందుల రోశయ్య, కో-ఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాబు ప్రసంగించారు. ప్రతిపక్ష కౌన్సిలర్ మనోహార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోని పాలకపక్షం ఏకపక్ష నిర్ణయాలు, సింగిల్ టెండర్ విధానాలతో కౌన్సిలర్లకు తెలియజేయకుండా నామినేషన్ పద్ధతిన టిడిపికాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని, వార్డుల్లో జరిగే పనులపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన లేకపోవటం వలన అవినీతి జరిగేందుకు అవకాశాలు కల్పించినట్లు అవుతుందని ఆరోపించారు. రెండు బోరు పంపుల రిపేర్లకు రూ.99 వేలకు టెండర్ పిలిచారని, కాంట్రాక్టర్ రూ.88 వేలకు చేస్తామనిటెండర్ వేశారని దీన్నిబట్టి మరమ్మతుల పేరుతో ఎంత మొత్తంలో అవినీతి జరుగుతుందో గమనించవచ్చునన్నారు. అలాగే రెండు నెలల క్రితం బడ్జెట్ సమావేశంలో రూ.9 కోట్ల ప్రతిపాదనలు కౌన్సిల్‌లో ఆమోదించటం జరిగిందని ఇంత వరకు టెండర్లు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు.



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో డిఇఇతోగొడవపడుతున్న వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ వట్టెం మనోహార్, వివరిస్తున్న వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

# మోటారుబైక్ ఢీకొని తిరుపతమ్మ మృతి

**కావలి (నెల్లూరు), మే 27, ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కోసూరు తిరుపతమ్మ(55) మోటారుసైకిల్ ఢీకొని మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు రామచంద్రాపురం గ్రామానికి చెందిన కోసూరు తిరుపతమ్మ ఈ నెల 24వ తేదీ ఉదయం తన ఇంటివద్ద నుండి అంగడికి నడుచుకుంటూ వెళుతుండగా ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన కొమ్మన శివకుమార్ తన మోటారుసైకిల్‌పై అతివేగంగా అజాగ్రత్తగా హారన్ కొట్టకుండా వచ్చి నడిచి వెళుతున్న తిరుపతమ్మను ఢీకొనగా ఈ ప్రమాదంలో తిరుపతమ్మకు బలమైన గాయాలు తగలడం జరిగిందని తెలియచేశారు. తిరుపతమ్మను చికిత్స నిమిత్తం కావలిలోని డాక్టర్ ఆనంద్ హాస్పిటల్‌కు అక్కడినుండి నుండి మెరుగైన చికిత్స కోసం నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌కు తిరిగి అక్కడినుంచి చెన్నైలోని బ్రెయిన్ అండ్ స్పైన్ హాస్పిటల్‌కు అక్కడి నుండి ఈ నెల 26వ తేది నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు తెలియచేశారు. తిరుపతమ్మ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు తెలియచేశారు. తిరుపతమ్మ పెద్ద కుమారుడైన వెంకట్రావు ఫిర్యాదు మేరకు కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైల్వే స్టేషన్‌లో మృతిచెందిన బాలుని కుటుంబానికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.. డిఆర్‌ఎంకు సిపిఐ వినతి



డిఆర్ఎం గుప్తాకు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఐ ప్రతినిధి బృందం

**గుంతకల్లు రైల్వే,మే 27,ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాలుని కుటుంబానికి రైల్వే చట్టప్రకారం రావలసిన పరిహారాన్ని తక్షణమే మంజూరు చేయాలని సిపిఐ ప్రతినిధి బృందం డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాకు వినతిపత్రం సమర్పించింది. కర్నూలు నగరానికి చెందిన ఎన్ఆర్‌పేట నివాసితులు వెంకటేశ్వర్లు కుటుంబం రామేశ్వరంకు వెళ్లేందుకు గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో రైలు కోసం 7వ నంబర్ ప్లాట్ ఫాంపై వేచి ఉండగా వారి కుమారుడు మణికంఠ పడుకొని ఉన్న సమయంలో స్టేషన్ పై కప్పు పెచ్చులూడి బాలుని తలపైన పడడంతో మృతిచెందిన విషయమై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్,సిపిఐ ప్రతినిధి బృందం మంగళవారం స్థానిక డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాను కలిసి ప్రయాణికుల, రైల్వే వినియోగదారుల సమస్యలను డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లింది. బాలుని కుటుంబానికి రైల్వే చట్ట ప్రకారం రావాల్సిన రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు బాధిత కుటుంబంలో ఒకరికి రైల్వే ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు,నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి,సహాయ కార్యదర్శి మహేష్,పట్టణ కార్యదర్శి గోపినాథ్,సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి రాము,సహాయ కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర,ప్రజానాట్య మండలి పట్టణ అధ్యక్షులు ప్రసాద్,ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్ నాయక్,నూర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు కృషి చేస్తాం : డిఆర్ఎం గుప్తా బాలుని మృతి దురదృష్టకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. రైల్వే చట్ట ప్రకారం అందించవలసిన పరిహారం విషయాలపై రైల్వే బోర్డుకు నివేదికను పంపామని తెలిపారు.

# హెచ్‌సిఎ పెద్దల అక్రమాలు నిజమే

## గోల్‌మాల్‌పై సర్కారుకు అందిన విజిలెన్స్ నివేదిక


**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)లో జరిగిన గోల్‌మాల్ వ్యవహారాలపై విచారణ జరిపిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తన నివేదికను మంగళవారం ప్రభుత్వానికి అందజేసింది. కాగా ఈ నివేదికలో ఐపిఎల్ జట్టు యాజమాన్యం హైదరాబాద్ సన్ రైజర్స్‌తో హెచ్‌సిఎ పెద్దలు కావాలనే విబేధాలు పెట్టుకుని బ్లాక్ మెయిల్‌కు పాల్పడినట్లు వున్నట్లు సమాచారం. హెచ్‌సిఎతో విబేధాలు రావడంతో హైదరాబాద్ సన్ రైజర్స్ యాజమాన్యం వున్న పళంగా హైదరాబాద్‌ను వీడి మరో నగరానికి వెళ్లేందుకు సిద్ధపడడం తెలిసిందే. ఈ మేరకు హెచ్‌సిఎ రాసిన లేఖ బయటకు రావడం సంచలనం రేపింది. హైదరాబాద్ సన్ రైజర్స్ యాజమాన్యం లేఖ బయటకు రావడంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రంగంలో దిగి ఈ జట్టును ఎపికి రావాలని కోరడం గమనార్హం. నిబంధనల మేరకు పది శాతం టికెట్లు (3900 టికెట్లు) హెచ్‌సిఎకు ఉచితంగా అందజేస్తున్నా మరో పది శాతం టికెట్లు కూడా ఉచితంగా ఇవ్వాలని హెచ్‌సిఎ పెద్దలు బ్లాక్ మెయిల్ చేశారని, ఈ విషయంలో హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు వ్యవహారశైలి తమను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసిందని హైదరాబాద్ సన్ రైజర్స్ అధిపతి కావ్య మారన్ తన లేఖలో వెల్లడించారు. ఈ క్రమంలో ఉప్పల్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన ఐపిఎల్ మ్యాచ్ సందర్భంగా విఐపి గ్యాలరీకి తాళం వేశారని, ఇది తమను తీవ్ర అసౌకర్యానికి గురిచేసిందని కావ్య మారన్ తెలిపారు. ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడంతో హెచ్‌సిఎ గోల్‌మాల్‌పై విచారణ చేయాలని సర్కారు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ఆదేశించింది. సర్కారు రంగంలో దిగడంతో హెచ్‌సిఎ పెద్దలు వెంటనే దిద్దుబాటు చర్యలకు దిగి హైదరాబాద్ సన్‌రైజర్స్‌తో రాజీ కుదుర్చుకున్నారు. మరోవైపు సర్కారు ఆదేశాల దరిమిలా ఈ విభాగం డిజి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి హెచ్‌సిఎ అక్రమాలపై విచారణ చేసేందుకు ఉప్పల్ స్టేడియంను సందర్శించి, అక్కడి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సన్‌రైజర్స్ యాజమాన్యం తరపున కొందరు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను కలిసి హెచ్‌సిఎ వల్ల తాము పడ్డ ఇబ్బందులను వివరించారు. వీటన్నింటి పై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కారుకు నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో ఏమున్నదనే విషయాలను అధికారులు వెల్లడించేందుకు నిరాకరించారు. అయితే హెచ్‌సిఎ అక్రమాలపై అనేక అంశాలు ఇందులో వున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఐపిఎల్ ఫ్రాంచైజ్ హైదరాబాద్ సన్ రైజర్స్‌తో హెచ్‌సిఎ ప్రవర్తన సరిగ్గా లేదని అందులో వుందని తెలిసింది. హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు అక్రమాలకు పాల్పడినట్లు ఆ నివేదికలో వుందని తెలిసింది.ఈ నివేదికపై సర్కారు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సి ఉంది.

## గాలి జనార్దన్ రెడ్డి బెంగళూరుకు తరలింపు

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** ఓబుళాపూరం గనుల వ్యవహారంలో ఏడేళ్ల జైలు శిక్షకు గురైన కర్నాటక బిజెపి ఎంఎల్ఎ గాలి జనార్ధన్ రెడ్డిని బెంగళూరుకు తరలించారు. బెంగళూరులో గాలి జనార్ధన్ రెడ్డిపై వున్న పెండింగ్ కేసుల విచారణ కోసం అక్కడి పోలీసులు మంగళవారం నాడు హైదరాబాద్‌కు వచ్చి పి టి వారంట్‌పై ఆయనను బెంగళూరుకు తరలించారు.

28-05Pg7fV.qxd:28-05Pg7fV.qxd 1/1/02 8:33 AM Page 1





ప్రజావాణీలో చిన్నారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న ఇటలీ మహిళ

## మైస్కూల్ నిర్వాహకులపై స్థల యజమాని దౌర్జన్యం

### ప్రజావాణిలో ఇటలీ మహిళ దరఖాస్తు, స్పందించిన చిన్నారెడ్డి,దివ్య

**హైదరాబాద్ (బేగంపేట), మే 27,ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 25లో స్థలాన్ని లీజుకు తీసుకుని నిర్వహిస్తున్న మై స్కూలు ఇటలీ విద్యా సంస్థ ప్రాంగణంలో స్థల యజమాని రోనక్ యార్ ఖాన్ అతని అనుచరులు దౌర్జన్యం చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇటలీకి చెందిన ఎన్నారై డాక్టర్ వల్లూరు అపర్ణ మంగళవారం సీఎం ప్రజావాణీలో ఫిర్యాదు(దరఖాస్తు) చేసారు. ఆమె ఇచ్చిన దరఖాస్తుపై స్పందించిన ప్రజావాణీ ఇంచార్జి డా.జి.చిన్నారెడ్డి,స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవ రాజన్‌లు వెంటనే సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఫోన్ చేసి అపర్ణ ఇచ్చిన దరఖాస్తుపై ఎండార్స్‌మెంట్ చేసారు.బాధితురాలికి న్యాయం చేయాలని సైబరాబాద్ సీపీకి సూచించారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ వల్లూరు అపర్ణ 35సంవత్సరాల కిందట యూకేలో డిగ్రీ,పీజీ ,పీహెచ్‌డీ పూర్తి చేసి ఇటలీకి చెందిన ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ పెప్పోను వివాహం చేసుకుని ఇటలీలో స్థిరపడ్డారు.మాతృదేశంపై మమకారంతో దేశంలోని పలు రాష్ట్రాల్లో డాక్టర్ అపర్ణ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ హైదరాబాద్‌లో మై స్కూల్ ఇటలీ విద్యాసంస్థను నెలకొల్పాలని రోనక్ యార్‌ఖాన్‌కు చెందిన ఎకరం స్థలాన్ని 2027వరకు లీజు అగ్రిమెంట్ చేసుకుని స్కూలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండగా స్థల యజమాన్ని వెంటనే ఖాళీ చేయాలంటూ బెదిరిస్తున్నాడంటూ ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వివాదంపై ఇప్పటికే మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది. అయినప్పటికీ దాడులు చేయడం, బెదిరిస్తుండటంతో మంగళవారం ప్రజావాణీలో డా.చిన్నారెడ్డి, దివ్యలకు ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు వల్లూరు అపర్ణ తెలియజేసారు.

**ప్రజావాణికి 247 దరఖాస్తులు**

మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమానికి మొత్తం 247దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయితీరాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 31దరఖాస్తులు,రెవెన్యూ శాఖకు సంబంధించి 55దరఖాస్తులు,మున్సిపల్‌శాఖకు సంబంధించి 16దరఖాస్తులు, హోంశాఖకు సంబంధించి 14దరఖాస్తులు,ఇందిరమ్మ ఇండ్ల కోసం 57దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 58దరఖాస్తులు,ప్రవాసీప్రజావాణీకి 12దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు.

## జూన్ 2ను ఘనంగా నిర్వహించాలి

### బిఆర్ఎస్ శ్రేణులకు కెటిఆర్ పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే27:** జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అన్ని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాలతో పాటు నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జూన్ 2వ తేదీన పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి పాల్గొని జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

అలాగే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాలను ఎగరేసి సంబరాలు జరపాలని కోరారు. తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్ కు కూడా దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు.

## సామాజిక ఉద్యమంగా 'వనమహోత్సవం': మంత్రి సురేఖ

**హైదరాబాద్,మే 27,ప్రభాతవార్త:** వనమహోత్సవం కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా చేపట్టాలని అటవీ పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వనమహోత్సవ కార్యక్రమాలపై మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని విస్తరింప చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతుందన్నారు.గత ఏడాది అనుభవాల ఆధారంగా మరింత పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో..అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు సన్నద్ధం అవ్వాలని మంత్రి సురేఖ ఆదేశించారు.జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు.2024 సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా 19.04 కోట్లు నాటినట్టు మంత్రి గుర్తుచేశారు.95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు.ఈ సారి 100శాతం టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు.ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు.గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు.ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్దంగా ఉండాలన్నారు.ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ,మందార,గన్నేరు, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు,పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు,కమ్యూనిటీ కేంద్రాలు,వైద్య శాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని,అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆవిధంగా ముందుకు వెళ్ళాలన్నారు.ఈ వనమహోత్సవంలో ఈత, తాటి, వేప,చింత,కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలన్నారు. వనజీవి రామయ్యవంటి మహనీయుల కుటుంబీకులను సన్మానించాలన్నారు. ఈ సమావేశంలో అటవీశాఖ ప్రిన్సిపల్‌సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్‌సువర్ణ, ఎంఏయూడీ సెక్రటరీ టీ కేశ్రీదేవి,ప్రియాంకవర్గీస్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిసారీ కేంద్రంపై విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తూ వచ్చారని విమర్శించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన 10వ నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొనడం సానుకూలమైన విషయమే, కానీ ఆ సమావేశ స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్రంలోని ఎంఎస్ఎంఇల బకాయిలుగా ఉన్న విద్యుత్, ఇన్‌పుట్, ఫైనాన్స్ సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. వికసిత్ రాజ్యం నుంచి వికసిత్ భారత్‌గా ముందడుగు వేసే లక్ష్యంతో జరిగిన నీతి ఆయోగ్ 10వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం దేశ అభివృద్ధిలో మైలురాయిగా నిలిచేలా ఉందన్నారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందితేనే దేశం వికసిత్ భారత్‌గా మారుతుందని కేంద్ర ప్రభుత్వం నమ్మకం వ్యక్తం చేసింది. ఈ దిశగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించి నీతిఆయోగ్ సమావేశం నిర్వహించింది. అభివృద్ధి, పాలన పరంగా కీలక సలహాలు, సూచనలు చేసింది. ముఖ్యమంత్రుల అభిప్రాయాలను కూడా తీసుకుందన్నారు. నీతి ఆయోగ్ సమావేశం స్ఫూర్తికి అనుగుణంగా కేంద్ర పథకాలను తెలంగాణలో అమలు చేయాలని బిజెపిస్పష్టంగా డిమాండ్ చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో తీసుకునే చర్యలను భారతీయ జనతా పార్టీ నిశితంగా పరిశీలిస్తుందన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలి

### జెఎసి నిరాహార దీక్షలో పలువురు ఉద్యమకారుల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 27, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటుచేయాలని తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ ఛైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ ప్రఫూల్ రామిరెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ దీక్షనుద్దేసించి వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇళ్లను నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రతినెల 30వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని, అమరవీరుల స్మృతివనంను 100 ఎకరాలలో ఏర్పాటుచేయాలని, రాజకీయరిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శులు బత్తుల సోమయ్య, క్రిష్టఫర్, లావణ్యలు మాట్లాడుతూ ఉద్యమకారుల,

అమరుల కుటుంబాలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరాహార దీక్షకు ఉద్యమ కారులు చెరుకు సుధాకర్, జేఏసీ ఛీఫ్ అడ్వైజర్ బోయపల్లి రంగారెడ్డి, వైస్ ఛైర్మన్ తుల్జారెడ్డి, అన్వర్ పటేల్, గోకె పద్మ, సుజి, మహిళా అధ్యక్షులు కోలి మాధవి, ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, కళాకారులు పెద్ద యాదగిరి బృందంతో పాటు ఉద్యమకారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## నేను పార్టీ మారడం లేదు

### కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతరావు

**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** తాను పార్టీ మారుతున్నాను అంటూ తప్పుడు ప్రచారం చేస్తు న్నారని, అది పూర్తిగా అవాస్తవం అని కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. తాను పార్టీ మారుతున్నానని, వస్తున్నవన్ని వదంతులన్నీ నమ్మవద్దని అన్నారు. నేను ఏ పార్టీ మారను అధిష్టానం నిర్ణయం ప్రకారం కట్టుబడి ఉంటానని తెలిపారు. అదేవిధంగా తాను అందుకున్న క్రమశిక్షణ నోటీస్‌పై స్పందించారు. ఏదైతే నోటీస్ వచ్చిందో దానికి జవాబు ఇవ్వడం, ఫోన్ ద్వారా మాట్లాడటం జరిగిందన్నారు. రాష్ట్ర ఇంచార్జ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, అదేవిధంగా ఇటీవల ఢిల్లీకి వెళ్లినప్పుడు జాతీయ అధ్యక్షురాలు ఆల్కలాంబను స్వయంగా కలిసి మాట్లాడటం జరిగిందన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన విషయాలు చాలా బాధాకరం, ఉద్దేశ్య పూర్వకంగా చేసింది కాదన్నారు. తాను చేసినా, తన మహిళా కాంగ్రెస్ నాయకులు ఎవ్వరు చేసిన బాధ్యత తనదే అని పెద్ద మనసు చేసి అందరూ తనను, మహిళ కాంగ్రెస్ నాయకులను క్షమించవల సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను, కాంగ్రెస్ అధిష్టానంను కోరడం జరిగింది.

## రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి సీతక్క

**హైదరాబాద్,మే 27 ,ప్రభాతవార్త:** యువత రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్క ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందచేయనున్నట్లు తెలిపారు. రూ.లక్షలోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలిపారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం రోజు ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు తెలిపారు.ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే. స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు.



# అనకాపల్లితో ఎన్టీఆర్ అనుబంధం

## 1982లో తొలి బహిరంగ సభ - మహానాడు సందర్భంగా తీపి జ్ఞాపకాలు




అనకాపల్లి, మే 27, ప్రభాత వార్త

తెలుగు దేశం పార్టీ ఏర్పాటు ప్రకటన తర్వాత రాష్ట్రంలో పసుపు తుఫాన్ కమ్మేసింది. పార్టీ పెట్టిన తర్వాత ఎన్టీఆర్ రాకకోసం అన్ని జిల్లాలు ఎదురుచూసేవి. పార్టీ ప్రకటన తర్వాత అనకాపల్లి వచ్చిన ఎన్టీఆర్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మాజీమంత్రి దాడి వీరభద్రరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా జరిగాయి. అప్పట్లో పార్టీ కార్యకర్తలు చెప్పుకోదగ్గ సంఖ్యలో లేరు. ఎన్టీఆర్ అభిమానులు, ప్రజలు ఎన్టీఆర్ ను చూడటానికి, ఆయన మాటలు వినేందుకు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో అనకాపల్లి చేరుకున్నారు. ముఖ్యంగా మహిళలు కూడా పెద్ద సంఖ్యలో బహిరంగ సభ కు రావడంతో ఎన్టీఆర్ రెట్టించిన ఉత్సాహంతో ప్రసంగించారు. బహిరంగ సభ విజయవంతం కావడంతో ఎన్టీఆర్ సంతోషంగా కనిపించారు. తన పర్యటన, బహిరంగ సభ అంతా పక్కా ప్రణాళికతో రూపొందించిన దాడి వీరభద్రరావు ను అభినందించారు. బ్రదర్.... ఏర్పాట్లు బ్రహ్మాండం, మీరు ఇక్కడ ఉండాల్సిన వారు కాదు...మీకు సముచిత స్థానం కల్పిస్తాం అని చెప్పి వెళ్లిన ఆయన మాట ఇచ్చిన విధంగానే తన సన్నిహితులలో దాడి ఒకరిని చేసుకున్నారు. పార్టీ లో కీలక నిర్ణయాలు తీసుకునే విషయంలో దాడి అభిప్రాయంను సైతం అడిగేవారు. ఎన్టీఆర్ కుటుంబంలో దాడి ఒకరయ్యారు. ఎన్టీఆర్ సంతానం ఈరోజు కు కూడా దాడిని బాబాయ్ అని, జూనియర్ ఎన్టీఆర్ చిన తాతగారు అంటూ సంభోదిస్తుంటారు. తన సోదరునిలా చూసుకోవడమే కాకుండా దాడికి ఎమ్మెల్యే, మంత్రి పదవి కట్టబెట్టి ఎన్టీఆర్ తన అభిప్రాయాన్ని చాటుకున్నారు.

**అనకాపల్లి జిల్లాకు పెద్ద పీట...**

అప్పట్లో విశాఖ రూరల్ జిల్లాగా ఉన్న ప్రస్తుత అనకాపల్లి జిల్లా అంటే ఎన్టీఆర్ ప్రత్యేక అభిమానం చూపేవారు. ఒక సామాన్య మధ్య తరగతికి చెందిన దాడి వీరభద్రరావు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, పైల అప్పలనాయుడు, బండారు సత్యనారాయణమూర్తి మిలట్రీ నాయుడు, రెడ్డి సత్యనారాయణ, పప్పల చలపతిరావు తదితరులు ప్రజాప్రతినిధులు కాగలిగారంటే కేవలం ఎన్టీఆర్ కు బీసీ వర్గాలపై ఉన్న అభిమానం కారణం. అగ్ర కులాలు, సంపన్నులు మాత్రమే చట్ట సభల్లో అడుగుపెట్టే నాటి రోజుల్లో విద్యాధికులు, మద్యతరగతి వారికి అవకాశాలు కల్పించి ఎమ్మెల్యేలు, ఎంపీలు అయ్యే మహత్తరమైన ఘట్టం ఎన్టీఆర్ తో మొదలై ఆయనతోనే ముగిసిందని చెప్పవచ్చు. నేడు చట్ట సభల్లో అడుగుపెట్టాలంటే కోట్లాది రూపాయలు వెదజల్లాల్సిందే. తెలుగు జాతికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన అన్న ఎన్టీఆర్ ను మహానాడు సందర్భంగా స్మరించుకుందాం.



# కార్యకర్తగా ప్రస్తానం...నేడు పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి

### దటీజ్ తెలుగు దేశం - టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 27, ప్రభాత వార్త :

కార్యకర్తగా మొదలైన తన ప్రస్తానం నేడు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గా సాగడం ఏ పార్టీలో సాధ్యం కాదని దటీజ్ తెలుగు దేశం అని రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మహానాడులో ఆయన మాట్లాడుతూ మహానాడుకు తరలివచ్చిన నేతలు, కార్యకర్తలకు ఘన స్వాగతం పలుకుతున్నానని, కడప జిల్లా ప్రజానీకానికి, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు, నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు. నేను మొదట కార్యకర్తగా మహానాడుకు వచ్చానని, తరువాత గాజువాక ప్రజానికం ఆశీర్వాదంతో గాజువాక ఎమ్మెల్యేగా.. నేడు రాష్ట్ర అధ్యక్ష హోదాలో తెలుగుదేశం పార్టీ కుటుం సభ్యులతో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ౖ అనుక్షణం భుజం తట్టి సహకారం అంధిస్తున్న లోకేష్ బాబుకు ధన్యవాదాలు అని అన్నారు. అలాగే నేను వేసే ప్రతి అడుగులో నాకు సహకరిస్తున్న సీనియర్ నాయకులకు ధన్యవాదాలని, రాష్ట్ర అధ్యక్షునిగా మొదటి ప్రసంగం చేస్తున్నందుకు నా జీవితంలో మరచిపోలేనని అన్నారు. ఇది నాకు దొరికిన గౌరవం ఒక్కటే కాదు.. పార్టీ సిద్ధాంతాలపై నమ్మకానికి ప్రతీకని, పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి నేనే నిదర్శనం అని తెలిపారు. కడపలో మహానాడు పెడదామంటే ఎన్నో అపోహలు పెట్టారు కాని ఇక్కడికి వచ్చాక కడప ప్రజలు ఇచ్చిన సహకారం.. తెలుగుదేశం శ్రేణులు ఇచ్చిన తోడ్పాటు చాలా అద్భుతమని, ఈ మహానాడు వేదికగా.. కడప ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేస్తున్నామని అన్నారు. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం అనే నినాదంతో మన పార్టీ ముందుకు వెళ్తుందని, నందమూరి ఆశయాలు.. చంద్రబాబు విజన్ తో ప్రజా శ్రేయస్సుకోసం పనిచేయాలని అన్నారు. నాడు విజన్ 2020 అంటే అందరూ నవ్వారు కాని 2020 వచ్చాక చంద్రబాబు విజన్ అంటే ఏంటో ప్రజలకు అర్థం అయ్యిందని, వాట్ సీబీఎన్ థింక్ టుడే ది నేషన్ థింక్ టుమారో అనే నినాదం మొదలైందని అన్నారు. అందరం విజనరీ నాయకుడి అడుగుజాడల్లో 2047 స్వార్ణాంధ్రకోసం కృషి చేయాలని, తెలుగుదేశం పార్టీకి అనుభవం ఉన్న నాయకత్వం చంద్రబాబు నాయుడు ద్వారా.. యువ నాయకత్వం లోకేష్ బాబు ద్వారా కీర్తిశేషులు నందమూరి ఆశీస్సులతో మన పార్టీ ఆచంద్రార్ధం కొనసాగుతుందని తెలియజేస్తున్నానని అన్నారు.

# ఏకకాలంలో..గంట వ్యవధిలో..!

80 హొటళ్లు ,/లాడ్జిలలో తనికీలు నిర్వహించారు. పోలీసులు చేపట్టిన తనిఖీల్లో విస్తపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. అనేక హొటళ్లు, లాడ్జీలు జీఎస్టీ, ట్రేడ్ లైసెన్సు లేకుండా వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్న విషయం బహిర్గతమైంది. ప్రధానంగా అనేక హొటళ్లకు ఫైర్ ఎన్వోసీలు, ఫుడ్ లైసెన్సులు లేకపోవడం గమనార్హం.

**ఆరా.. రికార్డుల పరిశీలన**

ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జోన్-1, జోన్ -2 పోలీస్ స్టేషనల పరిధిలో 80 హొస్టళ్లల్లో రికార్డులను సైతం పరిశీలించారు. ప్రధానంగా హొటళ్లలో అతిథుల జాబితాలో ఎవరైనా పరారీలో ఉన్న నిందితులు ఉన్నారా? వీసా గడువు ముగిసినా విదేశీ అతిథుల వివరాలు, మైనర్ జంటలు, అసాంఘిక కార్యకలాపాలు, మద్యం అమ్మకాలపై ఆరా తీశారు.పెండింగ్ లో ఉన్న ఎన్బిడబ్ల్యూ లు అతిధులుగా ఉన్నారా ..? తప్పిపోయిన వ్యక్తులు ఎవరైనా ఉన్నారా ..? హొటల్ వాళ్ళు రికార్డులు సరిగ్గా నిర్వహిస్తున్నారా , విజిటర్ మానిటరింగ్ సిస్టమ్‌లో డేటాను అప్‌డేట్ చేస్తున్నారా, సిసి టీవీ లు పనిచేస్తున్నాయా ..?లేదా ..?పేకాట ఇతర బెట్టింగ్స్ పైన ఆరా తీశారు. అలాగే పలు శాఖల అనుమతుల రికార్డులను పరిశీలించారు.

**అగ్నిమాపక ఎన్వోసీలు, జీఎస్టీలు, ట్రేడ్ లైసెన్సులు లేకుండానే...**

పోలీసులు నిర్వహించిన ఈ తనిఖీల్లో అనేక హొటళ్లు తప్పనిసరి అనుమతులు కూడా పొందకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్నట్లు నిర్ధారణ అయింది. ప్రధానంగా 8 హొటళ్లు, లాడ్జి లకు అగ్నిమాపక ఎన్వోసీలు,12 హొటళ్లకు జీఎస్టీ సర్టిఫికెట్లు,7 హొటల్ లాడ్జిలకు ట్రేడ్ లైసెన్సులు, 22 హొటళ్లకు ఫుడ్ లైసెన్సులు లేనట్లు గుర్తించారు.అదే విధంగా 7 హొటళ్లు, లాడ్జిల్లో విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్స్ సందర్శకుల సమాచారాన్ని సక్రమంగా అప్డేట్ చేయకపోవడం వంటిని గుర్తించారు..

**నిభందనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు : డీసీపీ లు అజిత వేజెండ్ల, మేరీ ప్రశాంతి శంఖబ్రత బాగ్చి**

నిబంధనలు పాటించని పక్షంలో యాజమాన్యాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని శాంతిభద్రతల జోన్ -1, జోన్-2 డీసీపీలు అజిత వేజెండ్ల, మేరీ ప్రశాంతి లు హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో గల అన్ని హొటల్స్ ,లాడ్జీల్లో చట్ట పరముగా ఉన్న అన్ని నిబంధనలను ఖచ్చితముగా పాటించాలని కోరారు, ఇకపై కూడా హొటల్/లాడ్జిల పై ఈ డైనమిక్ దాడులు కొనసాగుతాయన్నారు. , నిబంధనలను పాటించని హొటల్/లాడ్జిల యాజమానులపై కూడా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎటువంటి సమాచారం లేదా ఫిర్యాదులైన 7995095799 నంబరుకు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా తెలియపరచాలని ఆయన విజ్ఞప్తి చేసారు. .

# అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా..

# యోగా దినోత్సవ ఏర్పాట్లు

ప్రధాన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాల్లో ప్రతి రోజూ ఒక గంట యోగా ప్రాక్టీస్ చేయించాలని, ఈ ప్రక్రియను పక్కాగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వైద్య విద్యార్థులను, నర్సింగ్ కళాశాల విద్యార్థులను, ఆయా శాఖలు, సంస్థల నుంచి ఉద్యోగులు, కార్మికులతో పాటు కుటుంబ సభ్యులను కూడా 21న జరిగే ప్రధాన కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. సమావేశంలో భాగంగా జిల్లాలో చేపట్టిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పీపీటీ సాయంతో వివరించారు. కార్యక్రమంలో డీఐజీ గోపీనాథ్ జెట్టీ, డీసీపీ అజిత, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలీ ఆర్డీవో సంగీత్ మాథుర్ ఇతర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉక్కు అడ్మిన్ బిల్డింగ్‌ను ముట్టడించిన కాంట్రాక్టు కార్మికులు

చేసిన విషయం తెలిసిందే. కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు నిర్ణయంపై పున:సమీక్ష చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. స్టీల్ ప్లాంట్ అడ్మిన్ బిల్డింగ్ ముట్టడికి పిలుపు ఇవ్వడంతో పోలీసులు భారీగా మోహరించి కాంట్రాక్ట్ కార్మికులను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, కార్మికుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

**చర్చలు విఫలం.....**

కాగా అడ్మిన్ ముట్టడి సందర్భంగా ఉక్కు యాజమాన్యం ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులను చర్చలకు పిలిచింది. కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు అనేది కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని,తమ చేతులో ఏమీలేదని చెప్పడంతో నాయకులు నిరాశగా వెనుతిరిగారు.

**మరో 1500 మంది కాంటాక్ట్ కార్మికుల బయోమెట్రిక్ హాజరు నిలిపివేత?**

ఇదిలా ఉండగా మంగళవారం నుండి మరో 1500 మంది కాంట్రాక్ట్ కార్మికుల బయోమెట్రిక్ హాజరు పడటంలేదని నాయకులు తెలిపారు.వీరంతా గత 8 రోజులుగా సమ్మెలో పూర్తిగా పాల్గొంటున్నట్లు సమాచారం. ఒకవైపు తొలగించిన కాంట్రాక్ట్ కార్మికుల్ని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సమ్మె చేస్తుంటే,మరోవైపు ఉక్కు యాజమాన్యం మరో 1500 మంది కాంట్రాక్ట్ కార్మికుల్ని తొలగించే ప్రయత్నం చేయడం పట్ల కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**నేడు గేట్ల వద్ద నిరసన.....**

కాగా,ఉక్కు యాజమాన్య వైఖరికి నిరసనగా ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్,బిసి గేట్,లేబర్ గేట్,అప్పికొండ గేట్ ల వద్ద నిరసన చేపట్టనున్నట్లు ప్రకటించారు.

# యుగ పురుషుడు ఎన్టీఆర్

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు

అనకాపల్లి, మే 27, ప్రభాత వార్త :

యుగానికి ఒక్కరే మహా పురుషులు జన్మిస్తారని ఈ యుగంలో ఎన్టీఆర్ మాత్రమే యుగ పురుషుడు అని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మహానాడు సందర్భంగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ....స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినం. ప్రపంచవ్యాప్తంగా ఆయన పుట్టినరోజును ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతుండడం ఆనందంగా ఉందని అన్నారు. నందమూరి తారక రామారావు మాదిరిగా నటుడు దేశంలో లేరు అని అన్నారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సినిమాలు చేసిన మహానుభావుడు ఎన్టీఆర్. ఈతరం వారు ఆయన్ను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మూడు పాత్రల్లో దాన వీర శూరకర్ణ ఒకేసారి నటించి అబ్బురపరిచిన మహానటుడు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నష్టపోతుందనే కారణంతో 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించారని, ఎండల్లో తిరిగి ప్రజలను కలసి అఖండ విజయాన్ని సాధించారని అన్నారు. ఆరంభంలో ఆయన పాలనపై విమర్శలు వచ్చినా, ప్రజల హితమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారు అని అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ రూ.2 కిలో బియ్యం పథకాన్ని అమలు చేసిన తొలి ముఖ్యమంత్రి రామారావు అన్నారు. తండ్రి ఆస్తిలో మహిళలకు సమాన వాటా కల్పించిన మహోన్నత నాయకుడని, ఇళ్ల పట్టాలను మహిళల పేరుపై ఇవ్వాలన్న నిర్ణయం తీసుకున్నారని, పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని అన్నారు. యువతకు ప్రాధాన్యత ఇచ్చి, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి మార్గదర్శిగా నిలిచారని అన్నారు. వృద్ధులకు పింఛను పథకం, రైతుల వడ్డీ మాఫీ పథకాలు అమలు చేసి ఆదరించారని, మహిళల కోసం తిరుపతి లో పద్మావతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించారని అన్నారు. 'కూడు - గుడ్డ - నీడ' కల్పించడమే తన పార్టీ నినాదమని అందుకే పార్టీ జెండా పై అజెండా అని స్పష్టం చేశారు. కార్మికులు, రైతుల సంక్షేమమే పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఏడాది మహానాడుకు స్పీకర్‌గా పాల్గొనలేని స్థితి ఉందని విచారం వ్యక్తం చేశారు. రాబోయే తరం తెలుగుదేశం పార్టీని మరింత బలంగా కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.

# మహానాడులో పేట కార్యకర్తలతో రాష్ట్ర హోం మంత్రి "అనిత"



(నక్కపల్లి ,ప్రభాతవార్త)

ప్రతిష్టాత్మకంగా కడప వేదికగా ప్రారంభమైన మహానాడు కార్యక్రమానికి హాజరైన పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి శ్రేణులతో రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత కొంతసేపు గడిపారు. నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులతో మహానాడు విషయాలు మాట్లాడారు. మూడు రోజులపాటు మహానాడులో ప్రతి ఒక్కరు పాల్గొవాలని సూచించారు. పాయకరావుపేట నియోజకవర్గం నుంచి వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తను పేరుపేరునా పలకరిస్తూ వారికి ఏర్పాటు చేసిన వసతులు దగ్గరుండి పర్యవేక్షించారు. పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసీనాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పైలా లింగం నాయుడు, చించెలపు పద్దు, అమలకంటి అబద్ధం లకు పూర్తిస్థాయిలో మహానాడు కార్యక్రమం పై నియోజకవర్గ కార్యకర్తలకు సంబంధించిన పూర్తి బాధ్యతలను అప్పజెప్పారు. ఈ సందర్భంగా అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మహానాడు ప్రారంభ సమయంలో ముందుగా నివాళులర్పించారు. నక్కపల్లి మండలం నుంచి పార్టీ శ్రేణులు గింజల లక్ష్మణరావు తో పాటు వెలగా శ్రీనివాసరావు, గోసల చిన్న తాతారావు, గొణగాల రామకృష్ణ, కే. సూర్య గణేష్ ,దార్ల కృష్ణ, సూరకాసుల పెద్ద గోవిందు, సర్పంచ్ మునిషా, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, ఎరుపిల్లి అప్పలరాజు, పెద్దపూడి శంకర్రావు తదితరులు ఉన్నారు. మహానాడు లో మొదటిరోజు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు గండి బాబ్జీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులను గంటా కలిసి ముచ్చటించారు.

# విశాఖ పోర్ట్ పూల్ కలాసిలకు టైం స్కేల్ చేస్తామని పోర్ట్ చైర్మన్ హామీపై కళాసిలు హర్షం

విశాఖపట్నం, మే 27, ప్రభాత వార్త :

విశాఖ పోర్టు పూల్ కళాశీలకు టైం స్కేల్ చేస్తామని పోర్ట్ చైర్మన్ హామీ ఇవ్వడంతో కళాసీలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం బిజెపి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పరుశురామ రాజు, ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్, టిడిపి కార్మిక సంఘ దళిత నాయకుడు జుంజురు గోవింద్ మంగళవారం పోర్ట్ చైర్మన్ ను కలసి టైం స్కేల్ చేసి మెడికల్ బెనిఫిట్స్ ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు. గత 30 సంవత్సరాల నుండి పూల్ కళాసిలు పోర్టు ను నమ్ముకుని, చాలీచాలని జీతాలు తో పోర్ట్ లో పనిచేస్తున్నారని, పూల్ కార్మికులు ఎన్నో ఏళ్ళుగా పోర్టు ను నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు అని వినతి పత్రం ద్వారా తెలిపారు. ఈ సమస్యను ఎదుర్కొంటున్న పోర్ట్ పూల్ కళాసిలు, పూర్వపు పోర్ట్ ఉద్యోగు లు సర్వీస్ లో ఉండగా మరణం అనంతరం చేరిన వారి ఆ ఉద్యోగుల పిల్లలు అని తెలిపారు. పర్మినెంట్ ఉద్యోగుల తో సమానంగా పూల్ కళాసిలు పనిచేస్తున్నారని వారు వివరించారు. చైర్మన్ చాలా సానుకూలంగా అడిగిన కోరికలు న్యాయం ఉందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పూల్ కళాసి యూనియన్ ప్రతినిధులు వాసుపల్లి రాము. రమేష్, భీమా, శంకర్, పొట్టి హరి తదితరులు పాల్గొన్నారు.

# ఒడిస్సా గవర్నర్ హరిబాబును కలిసిన ఎయిర్ ట్రావెలర్స్ బృందం

విశాఖపట్నం, మే 27, ప్రభాత వార్త :

ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందం మంగళవారం భువనేశ్వర్‌లోని రాజ్ భవన్‌లో ఒడిశా గవర్నర్ కె. హరి బాబు ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. భువనేశ్వర్ మరియు విశాఖపట్నం మధ్య కొత్త ఇండిగో విమానాన్ని సులభతరం చేయడంలో ఆయన పోషించిన కీలక పాత్రకు ప్రతినిధి బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ మద్దతును పొందడానికి ఒడిశా ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవడం ద్వారా ఈ విమానాన్ని ప్రారంభించారని తెలిపారు. జూన్ 12 నుండి 6%జు% 6214 విమానం కార్యకలాపాలు ప్రారంభమవుతుందని తెలిపారు. విశాఖపట్నం చేరుకునే సమయం: 13:55 గంటలు కాగా విశాఖపట్నం నుండి బయలుదేరు సమయం 14:25 గంటలని తెలిపారు. అలాగే అంతర్జాతీయ ప్రయాణికులకు మరిన్ని శుభవార్తలని, జూన్ 13 నుండి, ఇండిగో విమానం 6%జు% 1443 విశాఖపట్నం నుండి అబుదాబికి వారానికి నాలుగు రోజులు – సోమవారం, బుధవారం, శుక్రవారం మరియు ఆదివారం – నడుస్తుందని తెలిపారు. అలాగే విశాఖపట్నం చేరుకునే సమయం: 08:20 గంటలు అబుదాబికి బయలుదేరే సమయం: 09:50 గంటలు అని, ఇది ఆంధ్రప్రదేశ్‌కు విమాన కనెక్టివిటీకి గణనీయమైన ప్రోత్సాహాన్ని సూచిస్తుందని తెలిపారు.

# మత్స్యకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

### మత్స్యకారులను పోర్టు చైర్ మేన్ తో భేటీ ఏర్పాటు


### సమస్యల పరిష్కారానికి చైర్మన్ హామీ

విశాఖపట్నం, మే 27, ప్రభాత వార్త :

మత్స్యకారులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. పోర్ట్ చైర్మన్ తో మత్స్యకారుల భేటీకి ఏర్పాటు చేయడం, పోర్ట్ చైర్మన్ సమస్యలపై సానుకూలంగా స్పందించడంతో మత్స్యకారులలో ఆనందం వెల్లివిరిసింది. విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని మత్స్యకారులతో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గవిశాఖపట్నం పోర్టు చైర్పర్సన్ ను కలిశారు. ఫిష్షింగ్ హార్బర్లో సమస్యలపై మత్స్యకారులను నేరుగా పోర్టు చైర్మన్ తో సమావేశ పరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మంగళవారం మత్స్యకార సంఘాల నాయకులతో కలిసి పోర్టు చైర్మన్ ను కలిశారు. ఈ సందర్భంగా ఫిషింగ్ హార్బర్లో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను పోర్టు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిల్లో ప్రధానంగా కోవిడ్ టైంలో మత్స్యకారులు పోర్టుకు కట్టాల్సిన పన్నులను చెల్లించలేదు. దీంతో కోవిడ్ సమయంలో చెల్లించాల్సిన ఈ బకాయిలను రద్దు చేయాలని ప్రధానంగా కోరారు. దీనితో పాటుగా పడవలను వార్ఫ్ పై ఉంచేందుకు అవసరమైన క్రేన్లను పోర్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే తో పాటు ఏపీ మేకనైజ్ డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్ అసోసియేషన్, డాల్ఫిన్ అసోసియేషన్ ప్రతినిధులు పోర్టు చైర్మన్ తో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో మత్స్యకారులు అడిగిన సమస్యలను పరిష్కరిస్తామని పోర్టు చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తాను మత్స్యకారులకు హామీ ఇచ్చిన విధంగా సమస్యల పరిష్కారం కోసం మత్స్యకార నాయకులను నేరుగా పోర్టు చైర్మన్ తో సమావేశపరిచానని వెల్లడించారు. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా చైర్మన్ తో మత్స్యకారుల సమావేశాన్ని ఏర్పాటు చేయలేదని ఆయన గుర్తుచేశారు. సమస్యల పరిష్కారానికి చైర్పర్సన్ సానుకూలంగా స్పందించారని త్వరలోనే మత్స్యకారుల డిమాండ్ మేరకు సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే వెల్లడించారు. మరోవైపు ఎస్ఎల్ కాలువ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని.... ఎమ్మెల్యే చైర్పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువురు మత్స్యకార నాయకులు , దక్షిణ నియోజకవర్గానికి సంబంధించిన కూటమి నేతలు, ఫిషింగ్ హార్బర్ పెద్దలు అప్పారావు గారు, లక్ష్మణ రావు గారు, వీర్రాజు గారు , నరసింహ రావు గారు, బాలాజీ గారు, ధన రాజు గారు, చిన్న గారు , దాసు గారు, కామేశ్వర రావు గారు తోపాటు ఫిషేరేష్ జే డి లక్ష్మణరావు గారు, ఎఫ్ డి ఆషా జ్యోతి, జీవీఎంసీ డి ఈ వేంకటేశ్వర రావు గారు హాజరయ్యారు.

# విశాఖపట్నం పోర్ట్‌లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ప్రారంభం

విశాఖపట్నం, మే 27, ప్రభాత వార్త




: విశాఖపట్నం పోర్ట్ అథారిటీ లో చైర్‌పర్సన్ డా. ఎం. అంగముత్తు చేతుల మీదుగా ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్లను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్ లో ప్రారంభించారు. ఇదే పోర్టులో గ్రీన్ ఎనర్జీ మరియు సస్టెయినబుల్ ట్రాన్స్‌పోర్ట్ మౌలిక సదుపాయాల ఏర్పాటులో కీలకమైన ముందడుగుగా నిలుస్తోంది. రెండు డీసీ ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు మరియు రెండు ఏసీ ఛార్జింగ్ స్టేషన్లు (7 నుండి 22 కిలోవాట్ల శక్తితో) ఏర్పాటు చేశారు . వీటి ద్వారా ఒకేసారి ఆరు ఎలక్ట్రిక్ వాహనాలను ఛార్జ్ చేయడం సాధ్యపడుతుంది. ఇది పర్యావరణ సహిత అంశాల కల్పనలో పోర్టు ఇస్తున్న ప్రాధాన్యతకు అద్దం పడుతోంది. పోర్టులో ఈవీ ఛార్జింగ్ సదుపాయాల ఏర్పాటుతో, మంత్రిత్వ శాఖ రూపొందించిన హరిత సాగర్ మార్గదర్శకాల్లో పేర్కొన్న లక్ష్యాలను పోర్ట్ సమర్ధవంతంగా సాధిస్తోంది. ఇది సముద్ర రంగంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించే దిశగా భారత ప్రభుత్వం చేపట్టిన గ్రీన్ ఎనర్జీ ప్రోత్సాహానికి వీవీపీఏ ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తోంది. పోర్టు అన్ని విభాగాలలో పర్యావరణ పరిరక్షణకు ఇస్తున్న ప్రాధాన్యతకు పర్యావరణ సహిత కార్యకలాపాలకు ప కట్టుబడి ఉందని ఈ సందర్భంగా చైర్పర్సన్ అంగముత్తు పేర్కొన్నారు.

# ఏకకాలంలో.. గంట వ్యవధిలో..!

80 హెూటళ్లు, లాడ్జీల్లో పోలీసుల విస్తృత తనిఖీలు

8 హెూటళ్లు, లాడ్జీలకు ఫైర్ ఎన్వోసీలు లేనట్లు గుర్తింపు

12 హెూటళ్లకు జీఎస్టీ, 7 హెూటళ్లకు ట్రేడ్ లైసెన్సులు లేనట్లు నిర్ధారణ

22 హెూటళ్లకు ఫుడ్ లైసెన్సులు లేనట్లు గుర్తింపు





**( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త):**
విశాఖ నగరంలోని నేరాలను నియంత్రించడానికి సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు పోలీసులు పలు అతిథి గృహాలు,లాడ్జీల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.. అందులో భాగంగా డీసీపీలు అజిత వేజెండ్ల, మేరీ ప్రశాంతిల పర్యవేక్షణలో పోలీస్ అధికారులు ,సిబ్బంది సోమవారం సాయంత్రం 8 నుండి రాత్రి 9 గంటల మధ్య ఒక గుంటలో ఏకకాలంలో బృందాలుగా మారి జోన్ -1, జోన్ -2 పోలీస్ స్టేషన్ల పరిధిలోని

తరువాయి 8లో..

## అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా..

# యోగా దినోత్సవ ఏర్పాట్లు

- క్షేత్రస్థాయి పర్యటన అనంతరం అధికారులతో సమీక్షించిన స్పెషల్ సీఎస్ ఎం.టి. కృష్ణబాబు
- కార్యక్రమ విజయవంతానికి చేపడుతున్న చర్యలు, ప్రణాళికలను వివరించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, మే 27, ప్రభాత వార్త :**
విశాఖపట్టణం వేదికగా జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా చేయాలని, చిన్నపాటి సమన్వయ లోపం కూడా తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) ఎం.టి. కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లు, క్షేత్రస్థాయి పరిస్థితుల పరిశీలన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ఆయన మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి మీటింగు హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకొని కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని సూచించారు. ఇటీవల జరిగిన నీతీ ఆయోగ్ సమావేశంలో కూడా ముఖ్యమంత్రి యోగా దినోత్సవం గురించి, నిర్వహణ, ప్రపంచ రికార్డు సాధించేందుకు అనుసరించే విధానాల గురించి వివరించారని కృష్ణబాబు గుర్తు చేశారు. దీన్నిబట్టి యోగా దినోత్సవ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, దానికి తగ్గట్టుగా సన్నద్ధం కావాలని హితవు పలికారు. ప్రతి కంపార్ట్మెంట్ వద్ద అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, మొబైల్ టాయిలెట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. వాలంటీర్ల సాయంతో కంపార్ట్మెంట్ లోపలికి వచ్చే వారిని సాంకతిక పరికరాలను ఉపయోగించి లెక్కించాలని, దానికి ముందుగా ప్రతి ఒక్కరికీ క్యూఆర్ కోడ్లను అందజేయాలని సూచించారు. కంపార్ట్మెంట్ వద్ద స్రెచర్, మెడికల్ కిట్లను ఉంచాలని, ప్రతి రెండు, మూడు కంపార్ట్మెంట్లకు ఒకటి చొప్పున వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అంబులెన్సును అందుబాటులో ఉంచాలని సూచించారు. బారికేడింగ్, లైటింగ్ ఇతర ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. దీనికి ముందు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ వీర పాండియన్, ఆయూష్ డైరెక్టర్ దినేశ్ కుమార్ లతో కలిసి ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు కార్యక్రమం జరిగే వివిధ ప్రాంతాలను పరిశీలించారు.






**జూన్ 19న ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్రమం...**

జూన్ 19వ తేదీన ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు కృష్ణబాబు సూచించారు. పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన అన్ని వర్గాల భాగస్వాములతో ఆ రోజు కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు.

తరువాయి 8లో..

## ఒడిస్సా గవర్నర్ హరిబాబును కలిసిన ఎయిర్ ట్రావెలర్స్ బృందం



వార్త 8లో..

## విశాఖ పోర్ట్ ఫూల్ కలాసిలకు టైం స్కేల్ చేస్తామని పోర్ట్ చైర్మన్ హామీపై కళాసిలు హర్షం



వార్త 8లో..

# ఉక్కు అడ్మిన్ బిల్డింగ్‌ను ముట్టడించిన కాంట్రాక్టు కార్మికులు

చోటు చేసుకున్న ఉద్రిక్తత

తొలగించిన కాంట్రాక్ట్ కార్మికుల్ని తక్షణమే విధులలోకి తీసుకోవాలని డిమాండ్

మరో 1500మంది కాంట్రాక్ట్ కార్మికుల బయోమెట్రిక్ హాజరు నిలిపివేత?



**గాజువాక,మే 27,ప్రభాతవార్త:**
విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో ఇంతవరకూ తొలగించిన సుమారు 3 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఇకపై ఏ కాంట్రాక్ట్ కార్మికుడినీ తొలగించకూడదని కోరుతూ ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన ఉక్కు అడ్మిన్ ముట్టడి కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాగా,ఇవే డిమాండ్స్ తో గత 8 రోజులుగా ఉక్కుకాంట్రాక్టు ఉద్యోగులు సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే.సోమవారం రీజినల్ లేబర్ కమిషనర్ సమక్షంలో ఉక్కు యాజమాన్యం,కాంట్రాక్ట్ కార్మిక సంఘాల మధ్య జరిగిన చర్చలు ఎటువంటి పురోగతీ లేకుండానే ఈ నెల 30 వతేదీకి వాయిదాపడ్డాయి. దాంతో ఆగ్రహించిన ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు మంగళవారం ఉక్కు అడ్మిన్ ముట్టడికి ప్రయత్నం చేయడంతో పోలీసులు రంగప్రవేశం చేసి వారిని అడ్డుకోవడంతో తోపులాటలతో ఉద్రిక్తపరిస్థితి ఏర్పడింది.విశాఖ స్టీల్ ప్లాంట్ 1,480 మంది కాంట్రాక్టు ఉద్యోగుల తొలగింపుకు రంగం సిద్ధం

తరువాయి 8లో..

## యుగ పురుషుడు ఎన్టీఆర్

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు



వార్త వివరాలు 8లో.

## మత్స్యకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

మత్స్యకారులను పోర్టు చైర్ మేన్ తో భేటీ ఏర్పాటు

సమస్యల పరిష్కారానికి చైర్మన్ హామీం

వివరాలు 8లో..





## కార్యకర్తగా ప్రస్తానం...

నేడు పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి దటీజ్ తెలుగు దేశం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

వివరాలు 8లో..



భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ కోలాటంలో పాల్గొని కళాకారులను ఉత్సాహపరిస్తున్న దృశ్యం



అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పార్టీ అధినేత చంద్రబాబు కు పాదాభివందనం చేస్తున్న దృశ్యం



మహానాడు లో పార్టీ కార్యకర్తలతో విశాఖ ఎంపీ శ్రీభరత్



మహానాడు వేదికపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాంటా మంతి




మహానాడు వేదికపై ఉత్తరాంధ్రకు చెందిన నాయకులు

## స్టీల్ వై ఎస్ ఆర్ టీ యూ సి యూనియన్ సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానం




**గాజువాక,మే 27,ప్రభాతవార్త:**

కూటికుప్పల జనార్దన్,జె స్టీల్ వై ఎస్ ఆర్ టీ యూ సి ఆధ్వర్యంలో యూనియన్ సీనియర్ నాయకులు కూటికుప్పల జనార్దన్,జె విజయ్ కుమార్,వై నూకరాజు ఈ నెల 31 వ తేదిన ఉద్యోగ పదవి విరమణ చేస్తున్న సందర్బంగా మంగళవారం ఘనంగా సన్మానించడం జరిగింది. నాయకులు నక్క వెంకటరమణ,మార్డుపూడి పరదేశి మాట్లాడుతూ యూనియన్ ఆవిర్భావము నుండి కార్మికుల హక్కులు కోసం ప్రతి పోరాటం లో సహాయ సహకారాలు అందిస్తూ వై ఎస్ ఆర్ ఆశయాలు కోసం ఎంతో కృషి చేసిన జనార్దన్,విజయ్ కుమార్,నూకరాజు లను రిటైర్మెంట్ జీవితం ఆనందంగా సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టా రెడ్డి,గోందేశీ అప్పలరెడ్డి,బోరా శశిభూషన్ రావు,దరిగి రవి,వాసా అప్పలరెడ్డి,ధర్మాల అప్పలరెడ్డి,తిప్పల గురునాద్ రెడ్డి,పిట్టా సంజీవ్ రెడ్డి,గోందేశీ మంగరాజు,బొట్టా శ్రీనివాస్,అర్జిల్లి పరదేశి,వి శ్రీను,సూరిబాబు,ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సానుకూల దృక్పథంతో విజయాలు సాధ్యపడతాయి



**గాజువాక,మే 27,ప్రభాతవార్త:**

స్పష్టమైన లక్ష్యాన్ని కలిగి ఉండి, సానుకూల దృక్పథంతో పని చేస్తే విజయాలు తప్పక సాధించవచ్చని ఎస్.ఎఫ్.ఎస్. స్కూల్ ఉపాధ్యాయిని వి.పద్మజ అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో మంగళవారం ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ– ప్రతి ఒక్కరూ సవాళ్లను అధిగమించి, నిరంతరం తమ నైపుణ్యాలకు పదును పెట్టుకున్నప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సులభంగా చేరుకోగలరని అన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రపై క్విజ్ పోటీని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి నిర్వహించారు. ఈ పోటీలలో జేసురాజ్ , మానస, వెంకట కిషోర్, ప్రేమ్ లిఖిత్, జస్వంత్, చరణ్ తేజ, గౌతమ్, జ్యోతి కిరణ్, పునీత్ వర్మ విజేతలుగా నిలిచారు. వీరికి బహుమతులను అందించారు. ప్రత్యేక మెమెంటోలను బుద్ధ విహార్ కు చెందిన నిర్వాహకులు అందిస్తారని తెలిపారు. సమావేశంలో స్థానిక మహిళా నాయకురాలు జగదాంబ ప్రసంగించారు. మొత్తం కార్యక్రమాలను గ్రంథాలయాధికారి విజయకుమార్,యూత్ లీడర్లు జ్యోతిర్మయి, సునీత, నితీష్ సమన్వయ పరిచారు.

## సత్తా చాటుతున్న విశాఖ వావ్ అథ్లెట్స్



**విశాఖపట్నం మే 27, ప్రభాతవార్త**

అంతర్జాతీయ క్రీడావేదిక మలేసియాలో ఈ నెల 23 నుండీ జరుగుతున్న 37వ "మలేసియన్ ఇంటర్నేషనల్ ఓపెన్మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్–2025"లో పాల్గొన్న "వెటరన్ అథ్లెటిక్స్ అసోసిషన్ ఆఫ్ విశాఖపట్నం" (వావ్) అథ్లెట్స్ ఆరంభంలోనే అయిదు గోల్డ్, రెండు సిల్వర్, రెండు బ్రాంజ్ మొత్తం తొమ్మిది పతకాలను సాధించి విశాఖ సత్తా చాటుతున్నారని ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసిషన్ సెక్రటరీ జనరల్ మంగ వరప్రసాద్ విజేతల వివరాలను తెలిపారు. స్త్రీల విభాగంలో హెచ్ ఎం. సుజాత( 67 ప్లస్) డిస్కస్ త్రో, షాట్ పుట్ లలో రెండు గోల్డ్, కె. మత్స్యకొండ (55ప్లస్) జావలిన్ త్రో లో గోల్డ్, కె. పూర్ణిమ(40ప్లస్) డిస్కస్ త్రో లో సిల్వర్, జావలిన్ త్రో లో బ్రాంజ్, అలాగే పురుషుల విభాగం నుండీ ఆర్.మంజునాధ్ (35ప్లస్) 800మీ,1500 మీ. రన్ లో రెండు గోల్డ్, కె బి వి ఎమ్.ప్రసాద్ 40 ప్లస్ జావలిన్ త్రో లో బ్రాంజ్ మొత్తం 9 పతకాలను సాధించినట్లు మలేసియా నుండీ వరప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా వావ్ చీఫ్ పేట్రన్ కమల్ బయిద్, వరల్డ్ టీచర్ ట్రస్ట్ డైరెక్టర్ , వావ్ చీఫ్ అడ్వయిజర్ చింతలపాటి సత్యదేవ్, వావ్ కో–ఆర్డినేటర్ సి హెచ్. శ్రీనివాసరాజు, పీఆర్ఓ వంశీ చింతలపాటి , కార్యదర్శి ఎల్. వి. సుధాకర్, కోశాధికారి ఎం. రామారావులు విజేతలకు అభినందనలు తెలిపారు.

## 41వార్డులో నూతన విద్యుత్ వెలుగులు..

### 90కి మరో 20 విద్యుత్ లైట్లు అవసరం...

### త్రాగు నీరంతా కలుషితం

### వార్డు సమస్యలపై ఎమ్మెల్యే వంశీ తమతో కలిసి పర్యటించాలి..

### కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్ లు



**విశాఖపట్నం, మే 27, (ప్రభాతవార్త):**

జీవీఎంసీ పరిధి 41వ వార్డు జ్ఞానాపురంలో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్ చొరవతో నూతన విద్యుత్ వెలుగులు వచ్చాయి. ఈ మేరకు మంగళవారం స్థానికులతో కలిసి అవసరమైన చోట జీవీఎంసీ విద్యుత్ సిబ్బందితో 70 విద్యుత్ దీపాలను అమర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ కు దగ్గరగా ఉండడంతో జ్ఞానాపురంలో పలు ప్రాంతాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా నిలుస్తున్నాయన్నారు. బయట నుండి వచ్చి ఇక్కడే గంజాయి మందు వంటి చేపడుతున్నారని, చీకటి మయంగా ఉన్న వీధుల్లో నూతన లైట్లు మార్చాలని గత కౌన్సిల్లోనే కోడిగుడ్ల గళమెత్తారు. ఈ మేరకు నూతన మేయర్ పీల శ్రీనివాసరావు సమక్షంలో విడుదలైన 70 విద్యుత్తు లైట్లు మాత్రమే వచ్చాయని మరొక 20 అవసరమని విజ్ఞప్తి చేశారు. కళాశాలలో ప్రారంభమైతే ఇక్కడి విద్యార్థిని విద్యార్థులు మహిళలు రాకపోకలు అంతరాయం కలగకుండా అత్యధిక వెలుగునిచ్చే లైట్లు అమర్చడానికి శ్రీకారం చుట్టామన్నారు. అలాగే జ్ఞానాపురంలో కొన్ని ప్రాంతాలలో త్రాగునీరు పూర్తిగా కలుషితమైందని, డ్రైనేజీ సమస్యతో దోమలు డెంగ్యూ వంటి జ్వరాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే త్రాగునీటి సమస్యను పరిష్కరించి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ స్థానిక వార్డు సమస్యలపై కార్పొరేటర్ తో కలిసి వార్డు విజిట్ చేయాలని కోరారు. అలాగే వార్డులో స్థానిక నాయకులు ప్రజల నుండి కాసులు దండుకుంటున్నారని ఆరోపించారు. దళారీ వ్యవస్థను నిర్మూలించి, ప్రజలకు అవినీతిరహిత పాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు వేలంగిని రావు, కుమార్, సేబస్టియన్ కాలనీ వాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత ఎన్నికల నిగ్గు తేలేనా.. ?

## నిబంధనలకు తిలోదకాలిస్తూ కమిటీలు

## అధిష్టానం కు ఫిర్యాదుల వెల్లువ

**అనకాపల్లి, మే 27, ప్రభాత వార్త :**

భారత దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో తెలుగు దేశం పార్టీ కి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. పార్టీ విధి విధానాలు, క్రమశిక్షణ, పారదర్శకంగా సంస్థాగత ఎన్నికలు జరుగుతాయనే ఒక గుర్తింపు ఈ పార్టీకి ఉంది. ఇటువంటి పార్టీ లో కొందరు స్వార్థపరులు చేరారు. విధి విధానాలకు తిలోదకాలు ఇస్తూ సొంత అజెండా తో పని చేస్తూ పార్టీ శ్రేణులకు ఏకంగా చుక్కలు చూపిస్తున్నారు. 40 ఏళ్లుగా పార్టీ కి పని చేస్తున్న కార్యకర్తలను పక్కన పెట్టి తన అనుచరులకు కీలక పదవులు కట్టబెడుతున్నా పార్టీ శ్రేణులు సహించారు. వైసీపీ నాయకుల పనులు చేసి పెడుతూ సొంత లాభం చూసుకోవడాన్ని కార్యకర్తలు తట్టుకోలేక పోతున్నారు. నియోజకవర్గ మహానాడులో చేసిన తీర్మాణాలను మార్చి అధిష్టానం కు మస్కా కొట్టిన ఈ నాయకుడు చేసిన మరికొన్ని పనులు పరిశీలిద్దాం.... తెలుగుదేశం పార్టీ రెండు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు, తరువాత సంస్థగత ఎన్నికలు, నియోజకవర్గ స్థాయిలో గ్రామ కమిటీలు, మండల కమిటీలు వేస్తారు. జీవీఎంసీ పరిధిలో ఐదు డివిజన్లో ఉన్నాయి. ఈ సంస్థ గత ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర పరిశీలకులుగా అనకాపల్లి నియోజకవర్గానికి భీమిలి నియోజకవర్గం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పదవి నెరవేస్తున్న గంట నూకరాజును నియమించారు. ఇతను పర్యవేక్షణలో కొండిపాలెం, పాపయ్య సంతపాలెం, రేబాక గ్రామాల్లో మాత్రమే గంట నూకరాజు పాల్గొన్నారు. మిగిలిన గ్రామాల్లో ఈయన ఎందుకు పాల్గోలేదు ? ఎవరు ఈయనను ఆపింది ? అనకాపల్లి మండలం గ్రామాల్లో కార్యకర్తల సమక్షంలో పరిశీలకులు లేకపోయినా నిబంధనలకు విరుద్ధంగా కమిటీలు ఎలా ఏర్పాటు చేశారు ?

కసింకోట మండలంలో కొన్ని గ్రామాలలో సమావేశాలు పెట్టి కమిటీలు నియమించారు. కసింకోట మండల కమిటీ ఇప్పటికీ ఏర్పాటు కాలేదు అనకాపల్లి టౌన్ లో 80 వార్డులో కార్యకర్తలు పాల్గొన్నప్పటికీ పాత మున్సిపల్ వార్డులకి కమిటీలు వేయడం చేశారు. ఇక్కడ 80 వార్డు డివిజన్ కమిటీ. సభ్యులు ఎవరనేది ఎవరికీ తెలియదు. 84 వ వార్డు సమావేశం రైస్ మర్చంట్ అసోసియేషన్ లో జరిగినప్పుడు కమిటీ ప్రకటించలేదు. ఎవరికీ తెలీకుండా ఒక చోట సమావేశం అయి సమావేశంలో పాల్గొన్న వారికి సైతం తెలియకుండా కమిటీ వేశారు. దీనిని మినీ మహానాడు లో రద్దు చేశారు. 81 వ వార్డు, 82 వ వార్డు, 83వ వార్డు ఈ వార్డులలో 20 మించి సభ్యులు హాజరు కాలేదు. ఎందుకు ? విచిత్రం ఏమిటంటే కమిటీలు ప్రకటించకుండా సమావేశంలో పాల్గొన్న వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఇది పార్టీ నియమావళి కు విరుద్ధంగా తూతు మంత్రంగా జరిపించారు. సదరు నాయకుడు తనకి నమ్మకమైన వాళ్ళు తన అనుచరులకు డివిజన్ అధ్యక్షులు, కస్టర్ ఇన్చార్జిగా తక్కిన కమిటీ పదవులు తమకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే రాష్ట్ర పార్టీకి పంపడం జరిగిందని తెలిసింది. తెలుగుదేశం పార్టీ నియమావళి ప్రకారం ఒక్కరికి ఒక పదవి మాత్రమే ఉండాలి. కానీ నియోజకవర్గంలో తమకు కావాల్సిన వాళ్ళకి ఎన్ని పదవులు అయినాయి ఉండొచ్చు అన్న సిద్ధాంతం తో ఈ నాయకుడు బరి తెగించారని చెప్పవచ్చు. అనకాపల్లి టౌన్ లో అన్ని కమిటీలు రద్దు చేయాలని కార్యకర్తల్లో అభిప్రాయం ఉంది. ఏ వార్డు పరిధిలో ఆ వార్డులో ఏర్పాటు చేస్తే పాల్గొనడానికి కార్యకర్తలు ఉత్సాహం చూపుతున్నారు.ఒక్క అనకాపల్లి పట్టణంలో 24 వేల మంది పార్టీ సభ్యత్వం తీసుకొని ఉన్నారు.

సమావేశం ఏర్పాటు చేస్తే సమాచారం ఇస్తే కనీసం 200 మంది పాల్గొనే అవకాశం ఉన్న ఆ విధంగా ఎందుకు చేయడం లేదు ? రహస్యంగా కమిటీలు ఎందుకు వేస్తున్నట్లు? తన వర్గం వారికి సమాచారం ఇస్తూ సీనియర్ కార్యకర్తలను సైతం అవమానించేలా ఎందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు ? 80 వార్డు ఇంచార్జ్ బొడ్డేడ జోగినాయుడు 81 వార్డుకు మల్ల సురేంద్ర, 82 వ వార్డుకు పోలవరపు త్రినాధ 83 వ వార్డుకు బొద్దపు ప్రసాద్ 84 వ వార్డు ఇన్చార్జిగా మాదంశెట్టి నీలబాబు ను ప్రకటించుకున్నారు. గతంలోనూ కూడా వీరే ఉన్నారు. అనకాపల్లి నియోజకవర్గ కమిటీలపై రాష్ట్ర పార్టీ వేరే ఒకరిని పరిశీలకులుగా పంపి విచారణ జరిపించి న్యాయబద్ధంగా కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ శ్రేణులు నుంచి డిమాండ్ వినిపిస్తోంది. అధిష్టానం ఎటువంటి చర్యలు చేపట్టకుంటే పార్టీని వీడాలని అధికశాతం కార్యకర్తలు భావిస్తున్నారు.

## ఐఐటి భువనేశ్వర్ బి.టెక్ ఓపెన్ హౌస్ షెడ్యూలు విడుదల

### 31 న గీతం లో నిర్వహణ

**విశాఖపట్నం మే 27 ప్రభాతవార్త**

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ భువనేశ్వర్ (ఐఐటీ భువనేశ్వర్) బి.టెక్ విద్యార్థులు, వారి తల్లితండ్రులకు ఇంజనీరింగ్ విద్య పట్ల చక్కని అవగాహన కలిగించుటకు రెండు దశలుగా 2025 సంవత్సరానికి ఓపెన్ హౌస్ నిర్వహిస్తుందని ఐఐటి భువనేశ్వర్ ప్రతినిధి తెలిపారు . ఈ ఓపెన్ హౌస్ 2025 ఇతర ప్రాంతాల నుండి వచ్చే వారికి వసతి కల్పించే విధంగా హైబ్రీడ్ విధానంలో రెండు ప్రదేశాలాలో నిర్వహిస్తున్నామన్నారు. బి.టెక్ ఇంజనీరింగ్ మొదటి సెషన్ ఈ నెల 31 శనివారం శివాజీ ఆడిటోరియం, గీతం యూనివర్సిటీ, విశాఖపట్నం వద్ద మ.గం.3.00 నుంచి సా.గం.5.00 వరకు జరుగుతామన్నారు. రెండవ సెషన్ ఐఐటీ భువనేశ్వర్ ప్రాంగణంలోని స్వంత ఆడిటోరియంలో 1 జూన్ 2025 ఆదివారం మ.గం.3.00 నుంచి సా.గం.5.00 వరకు నిర్వహించుటకు ఏర్పాటు చేసామన్నారు. బి.టెక్ విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు ఈ రెండు ప్రదేశాల వద్ద నిర్వహించు బి.టెక్ అవగాహన సదస్సులకు స్వయంగా లేదా ప్రత్యేక ఆన్ లైన్ మీటింగ్ లింక్ ద్వారా వర్చువల్ గా హాజరు కావచ్చును అని చెప్పారు. ఈ రెండు సదస్సులలో ఐఐటీ భువనేశ్వర్ ప్రాంగణంలోని ఇంజనీరింగ్ కోర్సులు పట్ల సమగ్రమైన అవగాహన మరియు వసతి సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాల గురించి వివరంగా తెలియచేస్తామన్నారు. ఈ సదస్సుకు హాజరైన విద్యార్థులు వారి తల్లితండ్రులు నేరుగా సంస్థ డైరక్టర్ మరియు అధ్యాపక బృందాలను కలుసుకుని ఇంజనీరింగ్ ఉదయ, వసతి సౌకర్యాలు, ప్రాంగణంలోని వాతావరణం, మొదలైన వాటికి సంబంధించిన తమ సందేహాలకు సమాధానాలు పొందవచ్చును అన్నారు. ఈ సదస్సు (సెషన్స్ ) నందు పాల్గొనుటకు రిజిస్ట్రేషన్ లింక్: https://forms.gle/upeEmuy6P3HnShsj6 ఆన్లైన్ మీటింగ్ లింక్: https://shorturl.at/h2iB0ను సంప్రదించాలని సూచించారు.

## తండ్రి మందలించాడని.. ఇంటి నుంచి వెళ్లిపోయాడు



**(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)**

తండ్రి మందలించడంతో అలిగిన ఓ బాలుడు ఇంటి నుంచి పారిపోయి విశాఖ నగరానికి చేరుకున్నాడు. టూటౌన్ సీఐ వివిసీఎం ఎర్రం నాయుడు తెలిపిన వివరాల ప్రకారం...ఏలూరు జిల్లా ఉంగుటూరుకు చెందిన వెంప శివకుమార్ కొడుకు వెంకటేశ్వరరావు (17) ఐటిఐ చదువుతున్నాడు. పబ్జి గేమ్స్ కు బానిస కావడంతో తండ్రి మందలించాడు. దీంతో మనస్థాపానికి గురైన వెంకటేశ్వరరావు సోమవారం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అంతటా వెతికినా, ప్రయోజనం లేకపోవడంతో తండ్రి శివకుమార్ ఏలూరుజిల్లా, నిడమారు పోలీస్ స్టేషన్ లోని తన కుమారుడు అదృశ్యమైనట్టు ఫిర్యాదు చేశాడు. ఓ వ్యక్తి సెల్ నుంచి వెంకటేశ్వరరావు తను హైదరాబాదులో ఉన్నానని చెప్పించడంతో, ఆ ఫోన్ నంబరు ఆధారంగా తండ్రి శివకుమార్ నిడమారు పోలీస్ స్టేషన్ కు సంప్రదించగా, విశాఖపట్నం జిల్లాలో ఉన్నట్టు అక్కడ పోలీసులు గుర్తించినట్టు సీఐ తెలిపారు. విశాఖ చేరుకున్న కుటుంబ సభ్యులు టూటౌన్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించగా ఎస్ఐ ఎన్.సింహాచలం, హెడ్ కానిస్టేబుల్ టీ. శ్రీనివాసరాజు గాలించి కల్లుపాకులు ప్రాంతంలో వెంకటేశ్వరరావు ఉన్నట్టు గుర్తించారు. ఈ మేరకు వెంకటేశ్వరరావును తండ్రి శివకుమార్ కు అప్పగించినట్టు సీఐ ఎర్రం నాయుడు తెలిపారు. తమ కుమారుని తమకు అప్పగించినందుకు గాను కృషిచేసిన సీఐ ఎర్రంనాయుడు, ఎస్ఐ సింహచలం, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరాజు కు తండ్రి శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ముగిసిన జేసీఐ వైజాగ్ అచీవర్స్ ఆధ్వర్యంలో

## చైతన్యం మిడ్కాన్ సదస్సు




**విశాఖపట్నం: ప్రభాతవార్త :**

జేసీఐ జోన్ %×ఎ%, రీజియన్ %జ%కి చెందిన 10 లోకల్ ఆర్గనైజేషన్ల భాగస్వామ్యంతో జేసీఐ వైజాగ్ అచీవర్స్ ఘనంగా నిర్వహించిన చైతన్యం మిడ్కాన్ కార్యక్రమం అద్భుత రీతిలో నగరంలో ని ఒక ప్రయివేటు హోటల్లో జరిగింది... మిడ్కాన్ ఛైర్మన్ వి. చైతన్య, హోస్ట్ ప్రెసిడెంట్ డా. ఆర్ఎస్వీ సోమశేఖర్ నాయకత్వంలో, సేవా కార్యక్రమాలు, నాయకత్వం అంశాలపై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన అనిరుద్ మాట్లాడుతూ.. దశాబ్ద కాలానికి పైగా జేసిఐ సామాజిక బాధ్యతతో వ్యక్తిత్వ, సంస్థాగత అభివృద్ధితోపాటు వ్యాపార విస్తరణ అవకాశాలపై విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తూ అండగా నిలుస్తుంది అన్నారు. అదే క్రమంలో జెసిఐ జోన్ 4 రీజన్ %జ%, సభ్యులు సాధించిన విజయాలు, సాధించాల్సిన లక్ష్యాలు తదితర అంశాలపై ఈ చైతన్యం కాన్ఫరెన్స్ లో చర్చించడం జరిగింది అన్నారు సామాజిక బాధ్యతతో ముందడుగు వేస్తున్న చైతన్యం విన్నర్స్ కు బహమతులను అందించి ప్రోత్సహించడం జరిగిందన్నారు..కార్యక్రమంలో కేవీ రత్నం, కె వి రావు, గౌరవ అతిథులుగా జోన్ ప్రెసిడెంట్ జేఎఫ్ఎ ఏ సంతోష్ కుమార్, సురేష్ గంపా, జోన్ అడ్వైజర్ రఘురాం, స్పెషల్ ఇన్వైటీగా జేసీఐ సెనేటర్ శివశంకర్ కాన్ఫరెన్స్ డైరెక్టర్ డా. షీతల్ మదన్, హోస్ట్ సెక్రటరీ జేఎఫ్ఎం సిరిషా, దిలీప్, వంశీ, నరసింహ మూర్తి, రామకృష్ణ, ప్రేరణ, సంతోష్ నిమ్మాని, జనేంద్ర, రమ్య, నాగేశ్వర్ రావు, చరిష్మా, కావ్య, నసీరుద్దీన్, అభిషేక్, ఈశ్వర్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామికి విశేష పూజలు



**విశాఖపట్నం మే 27 ప్రభాతవార్త :**

వైశాఖ అమావాస్య సందర్భంగా గ్రీన్ పార్క్ దరి భానోజీనగర్లో వేంచేసియున్న శ్రీ కాలభైరవ స్వామి వారికి సాంప్రదాయ రీతిలో అభీషేకాలు నిర్వహించి అనంతరం స్వామివారికి అలంకరణ చేసి అష్టోత్తర శతనామావళి పూజలు , అష్ట భైరవ హెూమాధి కార్యక్రమాలను ఆలయ అర్చకులు గోపాజ్యోశ్యుల సత్య జగన్నాధ శర్మ అత్యంత వైభవంగానిర్వహించారు . పూజ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహానికి పాత్రులైనారు .


వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, NAGIREDDY AISHWARYA RISHITHA D/O NAGIREDDY SRINIVASA RAO previously called NAGI REDDY AISWARYA RISHITHA R/O 5-75/1/1, PNO.36, MUBARAK COLONY, YENDADA, VIZAG now changed my name from NAGIREDDY AISWARYA RISHITHA to NAGIREDDY AISHWARYA RISHITHA Henceforth I will be called as NAGIREDDY AISHWARYA RISHITHA for all purposes.
(Ro.No.7745)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## విధుల్లోకి చేరిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్

**రాజవొమ్మంగి, మే 27, ప్రభాతవార్త**



తమ సమస్యలను. ప్రభుత్వం పరిష్కరించాలంటూ గత నెల 28 తేదీ నుండి సమ్మె లో పాల్గొని 27 రోజులు అనంతరం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించడంతో మంగళవారం మండలంలో గల మూడు పి. హెచ్. సి లో విధుల్లోకి చేరారు. మూడు పి. హెచ్. సి ల వైద్యాదికారులకు విధుల్లోకి చేరుతున్నట్లు పత్రాలను 12 మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డా. నాగార్జున, డా. సుష్మ, సి. హెచ్. ఓ లు మురళీ కుమార్, పి. భవాని, సి. హెచ్. సరస్వతి, కె. లక్ష్మి, ఏ. రమ్య, కె. కుమారి, జి. రామారావు, ఎస్. సంపత్, కె. లక్ష్మణ్, జి. రేవతి, భాగ్య, సుష్మ పాల్గొన్నారు.

## జూన్ 12 మూడు లక్షల సామూహిక గృహ ప్రవేశాలు

**పాడేరు,మే27, ప్రభాతవార్త**



జూన్ 12న రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల సామూహిక గృహ ప్రవేశాలు కల్పిస్తామని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక అధికారి (అకౌంట్స్ అండ్ ఆడిట్ జనరల్ మేనేజర్) పి. వెంకట రమణ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో 11,477 గృహాలు నిర్మాణానికి ప్రతిపాదించడం జరిగిందని ఇప్పటి వరకు 4,691 గృహాలు పూర్తయ్యాయని మిగిలిన గృహాలను జూన్ పదవ తేదీలోగా పూర్తి చేసి 12 వ తెదేనాటికి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పిడి బి.బాబు, ఇఇ రాజబాబు, ఎఇలు తమర్బ ఈశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానవ జీవితం ప్రశాంతం: ఎంపిపి జి. వెంకటలక్ష్మీ

**రాజవొమ్మంగి, మే 27, ప్రభాతవార్త**



మానవ జీవితానికి యోగా ప్రశాంతత నిస్తాదని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. యోగా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు ఆధ్వర్యంలో రాజవొమ్మంగి సచివాలయం వద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతీ మనిషి జీవన విధానంలో అనేక ఒత్తిడులను ఎదుర్కొంటున్నారని అన్నారు. అనేక అనారోగ్య సమస్యలను అదిగమించడానికి యోగా ఒక ఖర్చు లేని ఔషదమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ పి యం రామాంజనేయులు, జడ్డంగి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు ప్రమీల, పంచాయితీ కార్యదర్శి కె. సంద్యారాణి, కనిగిరి వీరబాబు, వార్డు మెంబర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. గడుఓకుర్తి సచివాలయం వద్ద సర్పంచ్ సవిరాల చంద్రుడు ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి చంద్రవిజయలక్ష్మి అధ్యక్షతన యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. సచివాలయం ఉద్యోగులు, ఆశవర్కర్లు, మహిళలు పాల్గొన్నారు. అన్ని సచివాలయాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు వెల్లడించారు.

## ఈనెల 29న మెగా యోగడే

**చింతూరు మే 27 ప్రభాతవార్త**

యోగతో ఆరోగ్యం చేయకురుతుందని చింతూరు ఐ టీ డి ఏ పి ఓ అపూర్వ భరత్ పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర పేరుతో చింతూరు ఐ టీ డి ఏ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. చింతూరు సెంటర్ నుండి శబరి వంతెన చివరి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పి ఓ మాట్లాడుతూ ఈనెల 29న మోతుగూడెం పంచాయతి పరిధిలోని ఫోర్ బై డ్యాం వద్ద ఉదయం 7గం. సుమారు 1000మంది యోగా డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, నాలుగు మండల నుంచి ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియా హాజరై విజయవంతం చేయాలనీ కోరారు.అనంతరం యోగ చేయండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి వ్యాయామం మనిషి ఆయుష్షును పెంచుతుంది రోజు నడవండి గుండెను కాపాడుకోండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చిరంజీవి, పోలవరం డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ పుల్లయ్య, మీడియా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు, అంగన్వాడి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## డిఆర్‌డిపోలు పని వేళల యందు తెరచి ఉంచాలి

**- చింతపల్లి జి.జి.సి. డివిజనల్ మేనేజర్ వెంకటేష్**

**చింతపల్లి మే 27 ప్రభాతవార్త**



డివిజన్ పరిధిలోని డిఆర్ డిపోలు అన్ని పని వేళ్ళల్లో తప్పనిసరిగా తెరచి ఉంచాలని జిసిసి డిఎం బుక్క వెంకటేష్ అన్నారు. మంగళవారం జిసిసి డివిజనల్ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్, అకౌంటెంట్, పెట్రోల్ బంక్ ఇన్చార్జిలు, గ్యాస్ గోడౌన్ ఇన్చార్జిలు, ఎం ఎల్ ఎస్ గోడౌన్ ఇన్చార్జిలు, కాఫీ గోడౌన్ ఇన్చార్జిలు,సేల్స్ మేన్లు కాంట్రాక్ట్ సేల్స్ మేలు, ఎస్ ఎస్ జి లు తో మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి.ఆర్ సేల్స్ అభివృద్ధి చేయాలని, ఎల్. పి. జి. ఏజే కొనుగోలు చేయాలని అన్నారు. అలాగే స్పెషల్ పెట్రోల్ సేల్సును పెంచి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. నిర్దేశించిన సమయంలో డిఆర్ డిపోలు కచ్చితంగా తెరచి ఉంచాలని అన్నారు. ప్రతి కార్డుదారునికి రేషన్ అందాలని అన్నారు. ప్రతి నెల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను ప్రజలకు అమ్మాలని అన్నారు. ప్రతి సొసైటీలో ప్రతి నెల 27 నుండి 30వ తారీఖు లోగా లైబిలిటీలను పూర్తి చేయాలన్నారు. డిఆర్ డిపోలు ఏమైనా మరమ్మత్తులో ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మేనేజర్ సిహెచ్. సుగునాదం, గ్యాస్ గోడౌన్ ఇన్చార్జి ఎం.ఏ .రమణమూర్తి, ఎమ్. ఎల్ ఎస్ ఇంచార్జ్ కెవి రమణ మూర్తి, సీనియర్ అకౌంటెంట్ జయశ్రీ, కాఫీ గోడౌన్ ఇన్చార్జి శెట్టి చిన్నబ్బాయి, సేల్స్ మెన్ సంఘం అధ్యక్షుడు గౌడు రామారావు, సేల్స్ మెన్లు, కాంట్రాక్ట్ సేల్స్ మిల్లు, డీలర్లు,ఎస్ఎస్జీలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లిజాతర

**అరకులోయ, మే 27, ప్రభాతవార్త**



అరకులోయ మండలం లోని పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలోకి వచ్చే యండపల్లి వలస గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి గ్రామ దేవత పండగ మంగళవారం తో ఘనంగా ముగిసింది. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతరను ఆలయ కమిటీ అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో మూడు రోజులపాటు జరిపారు. దీనిలో భాగంగా చివరి రోజు ఘటాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో జరగగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి పండగ సందర్భంగా గ్రామంలో పెందుర్తి కళ్యాణి లైటింగ్ ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా , మూడు రోజులపాటు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గాా జాతరకు తరలివచ్చిన భక్త జనులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ విస్తృత చర్యలు చేపట్టింది. అదే విధంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## చింతపల్లి శాఖ గ్రంథాలయంలో వేసవి తరగతులు

**చింతపల్లి మే 27 ప్రభాతవార్త**



చింతపల్లి శాఖ గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్ లో భాగంగా వేసవి శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ ఇన్చార్జి ఎవి. సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఆయా సబ్జెక్టులలో సందేహాన్ని వృత్తిని చేసుకోవడానికి అవకాశం కల్పించామన్నారు. ఈ సందర్భంగా రోజువారి తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల కు ప్రశ్నలు వేయడం జవాబులు రాబట్టడం వంటివి చేస్తున్నామన్నారు. ప్రతిరోజు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. జూన్ 6 వరకు తరగతులు ఉంటాయని, ముగింపు రోజున బహుమతి ప్రధానం ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎవి శ్రీనివాసరావు, మూల బాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ మాఫియాతో రైతులకు నష్టాలు

**- అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే..పార్టీ శ్రేణులు రోడ్లపైకి రావాల్సి వస్తుంది"**

**చోడవరం, మే 27, ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు పార్టీ నాయకులతో కలసి మంగళవారం చోడవరం తహసీల్దార్‌ను కలిసి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా జరుగుతున్న ఇసుక, గ్రావెల్ మట్టి అక్రమ తవ్వకాలు పై తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, గతంలోనూ ఈ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటికీ ఎలాంటి ప్రభావవంతమైన చర్యలు తీసుకోలేదని, అక్రమ తవ్వకాలు నిరాఘాటంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా శారద నది పరివాహక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ జరుగుతున్నదని ఆయన వివరించారు. శేమునాపల్లి, గవరవరం, లక్కవరం, వెంకన్నపాలెం, నరసాపురం, రాయపురాజు పేట, గజపతినగరం, జుత్తాడ, భోగాపురం, అంభేరుపురం తదితర గ్రామాల్లో అక్రమ మైనింగ్ జరుగుతున్నదని చెప్పారు.ఈ కార్యకలాపాలు రైతుల సాగునీటి వనరులను దెబ్బతీస్తుండటంతో, వ్యవసాయ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. లక్ష్మీపురం, వెంకన్నపాలెం,అడ్డురు ప్రాంతాల్లో చెరువుల నుంచి అక్రమంగా మట్టి తవ్వి అమ్మకాలు జరుపుతున్న దృక్కొణాన్ని ఆయన ప్రస్తావించారు. ఇది తీవ్ర అభ్యంతరకరమైనదిగా పేర్కొన్నారు.ఈ ఆరోపణలకు మద్దతుగా ఫోటోలు, వీడియోలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టులు తహసీల్దార్‌కు ఇచ్చారు. శారద నది ఒడ్డున బహిరంగంగా తవ్వకాలు కళ్లెదురుగా జరుగుతుండగా, అధికారులు ఎట్లా చూస్తూ ఉండ గలుగుతున్నారని రాజు ప్రశ్నించారు. "భూ యజమానులకు సైతం నదీ పరివాహక ప్రాంతాల్లో తవ్వకాలు చేయడానికి అనుమతి లేదు.ఆ భూములు కేవలం సాగు కోసం మాత్రమే వాడాలి" అని స్పష్టం చేశారు.శారద నది మోనంగా విలపిస్తుంది.. మైనింగ్ మాఫియా దాని గర్భాన్ని చీలుస్తోంది" అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. గ్రామ స్థాయి, మండల స్థాయి అధికారులు తమ కర్తవ్యాలను నిర్వర్తించడంలో విఫలమవుతున్నారన్న ఆరోపణలపై తహసీల్దార్‌ను నిలదీశారు. ఇలాంటి నిర్వీర్యత వల్ల ప్రభుత్వం పట్ల ప్రజల్లో అభద్రతా భావం నెలకొంటుందనీ, ఈ విషయంలో కొందరు అధికారుల భాగస్వామ్యం ఉందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయని ఆయన అన్నారు.రాజు తక్షణమే రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, పోలీస్ తదితర శాఖల అధికారులతో గ్రామ మండల స్థాయి టాస్క్ ఫోర్స్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే,అక్రమ మైనింగ్ మూలంగా జరిగిన ఆర్థిక, పర్యావరణ నష్టాన్ని అంచనా వేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని, ఈ అక్రమాల్లో భాగమై ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఇప్పటివరకు అధికారులపై నమ్మకంతో ఉన్న జనసేన పార్టీ, ప్రభుత్వ భాగస్వామిగా సంయమనం పాటిస్తున్నామని,కానీ ఇకపై ప్రజల ఒత్తిడి, అధికారుల నిర్లక్ష్యం దృష్ట్యా కఠినంగా వ్యవహరించక తప్పదని హెచ్చరించారు. తహసీల్దార్ వివరరాజు విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న తహసీల్దార్ తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నదీ తీరాల్లోని అక్రమ తవ్వక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, గ్రామ సచివాలయాల్లో హెచ్చరిక బోర్డులు పెట్టడం మొదలైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.రెండు రోజుల్లోగా అక్రమ మైనింగ్ పూర్తిగా నిలిపివేయడమే లక్ష్యంగా, సంబంధిత శాఖల అధికారులతో కూడిన గ్రామ మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.తహసీల్దార్‌తో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రాజు ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ లక్ష్యాలు నెరవేరే క్రమంలో, జనసేన పార్టీ ప్రజలతో పాటుగా నిలబడి, ప్రత్యేకంగా రైతాంగ హితాన్ని పరిరక్షించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఏ అధికారులైనా అక్రమ మైనింగ్ కార్యకలాపాల్లో పాల్గొంటే, ఆ వివరాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని స్పష్టం చేశారు. అధికారులు చట్టాలను పాటించి ప్రజల హితాన్ని కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు, బాధిత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవం ప్రాధాన్యతపై అవగాహన

**అరకులోయ, మే 27, ప్రభాతవార్త :**



అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో మంగళవారం యోగాంధ్ర 2025 లో భాగంగా "అంతర్జాతీయ యోగా దినోత్సవం" యొక్క ప్రాధాన్యత గురించి కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు మాట్లాడుతూ 2025వ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రాధాన్యత పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం యొక్క థీమ్ "ఒక భూమి ఒక ఆరోగ్యం కోసం, యోగా గురించి కళాశాల సిబ్బంది, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ప్రతి ఒక్కరూ తమ గ్రామాలలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. యోగాసనాల వలన అందరికీ శారీరిక,మానసిక, ఉల్లాసం,ఆరోగ్యంను పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. యోగాంధ్ర 2025 లో భాగంగా ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ అవగాహన కార్యక్రమాలను కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో యువతి యువకులు వృద్ధులు పిల్లలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రోజారాణి, లాలీ కుమారి, అధ్యాపకేతర సిబ్బంది గోపాల కృష్ణ, సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించిన డి.ఎస్.పి

**అరకు రూరల్, మే 27. ప్రభాతవార్త**



ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించిన డి.ఎస్.పి షేక్ షహబాజ్ అహ్మద్ ఆయన మంగళవారం అరకు లోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి ఎస్సై. గోపాలరావుతో ఆర్ ఐ టి ఐ జంక్షన్ వద్ద ప్రతి వాహనాన్ని ఆపి క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్సు, వాహన పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని. త్రిబుల్ రైడింగ్,ఓవర్ స్పీడ్ చేయరాదని మార్పు చేసిన సైలెన్సర్లను అమర్చడం ద్వారా వాయు మరియు శబ్ద కాలుష్యానికి కారణమైతే, జరిమానా లేదా జైలు శిక్ష విధించవచ్చని ఆయన వాహనదారుల ముందు తెలిపారు. ప్రధానంగా గంజా రవాణా చేసి మీ భవిష్యత్తులు పాడు చేసుకోవద్దని, జీవితాంతం ఖైదీలుగా బ్రతికే కన్నా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆయన అన్నారు

## మహానాడులో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, విజయరాణీ, సర్పంచ్ పార్వతి

**పాడేరు,మే27, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ మహానాడు కడపలో పసుపు పండుగ ఘనంగా జరుగుతున్నాయి.ఈ మహానాడుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి బొర్రా విజయారాణి,పాడేరు మండలం లగిశపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ లకే పార్వతమ్మ తరలి వెళ్లి మహానాడులో పార్టీ ప్రముఖులను కలిసి మహానాడు లో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,పార్టీ జాతీయప్రదాన కార్యదర్శి నారా లోకేష్ ప్రముఖుల ప్రసంగాన్ని.. దిశ నిర్దేశాన్ని సభ లో కూర్చొని విన్నారు.

## అధ్వానంగా కాంప్లెక్స్ అవస్థలు పడుతున్న ప్రయాణికులు

**మాకవరపాలెం మే 27 ప్రభాతవార్త**



మండల కేంద్రం మాకవరపాలెంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వర్షం కారణంగా అధ్వానంగా తయారయింది. ఈ మేరకు మంగళవారం అకాల వర్షాలకు మరింత బురదమయమై ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. మాకవరపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ ను ప్రతి ఏడాది మరమ్మతులు తూతూ మంత్రంగా చేపట్టడంతో కాంప్లెక్స్ లో బస్సులు రావడానికి ఇబ్బందికరంగా మారింది. కాంప్లెక్స ఆవరణలో వారం రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ ఆర్టీసీ యాజమాన్యం కనీసం స్పందించకపోవడం పట్ల ప్రయాణికులు సర్వత్ర విమర్శలు గుప్పిస్తున్నారు. మండల కేంద్రం మాకవరపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ప్రయాణికులు నిత్యం రద్దీగా రాకపోకలు సాగిస్తుంటారు. నర్సీపట్నం విశాఖపట్నం ప్రధాన రహదారి కావడంతో బస్సుల సౌకర్యం పూర్తిస్థాయిలో ఉండడంతో ప్రయాణికుల రద్దీ మరింత పెరిగింది. మాకవరపాలెం మండలంతో పాటు రోలుగుంట, రావికమతం, కోటఉరట్ల మండలాలకు చెందిన ప్రజలు నిత్యం ఇదే కాంప్లెక్స్ నుంచి ప్రయాణిస్తుంటారు. నర్సీపట్నం నుంచి విశాఖపట్నం నాన్‌స్టాప్ సర్వీస్ ఉండడంతో ప్రయాణ సౌలభ్యం కోసం అధిక సంఖ్యలో ప్రజలు ఈ కాంప్లెక్స్ నుంచే బయలుదేరు తుంటారు. రాకపోకలకు ఇబ్బంది కలిగించి అస్తవ్యస్తంగా మారిన ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణను వెంటనే మరమ్మతు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## యోగాలో సచివాలయ సిబ్బందికి శిక్షణ

**కసింకోట, మే 27, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కసింకోటలో నూకాంబిక ఫంక్షన్ హాల్ నందు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం సచివాలయం సిబ్బందికి యోగాలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు 154 మంది పాల్గొన్నారు.మండల ప్రత్యేక అధికారి సుభాషిని,జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వర రావు, ఎంపీడీవో వివి రవికుమార్ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె.వి సురేష్ మండలంలో గల పిఈటి, పి డీలు పాల్గొన్నారు.

## కడప మహానాడులో స్థానిక నాయకులను స్వాగతించిన విజయ్

**మాకవరపాలెం మే 27 ప్రభాతవార్త**



కడపలో మూడు రోజులు పాటు జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి మాకవరపాలెం మండలం నుంచి నాయకులు హాజరయ్యారు. ఈ మేరకు మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మహానాడులో జరగబోయే విశేషాలను స్థానిక నాయకులతో చర్చించారు. మాకవరపాలెం మండలం నుంచి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వబ్బలరెడ్డి గోవింద, ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు తరలి వెళ్లారు. మహానాడు నిర్వహణలో తన వంతు పూర్తి బాధ్యతల స్వీకరించిన చింతకాయల విజయ్ సభా ప్రాంగణానికి విచ్చేసిన నర్సీపట్నం నియోజకవర్గ నాయకులను కార్యకర్తలను సాదరంగా స్వాగతించారు. నర్సీపట్నం నియోజకవర్గానికి నవయుగ నాయకుడిగా తెలుగుదేశం పార్టీ నాయకులకు దశాదిశ నిర్దేశం చేసే క్రమంలో మహానాడుకు తరలివచ్చిన టిడిపి నాయకులతో విజయ్ అక్కడ విశేషాలను పంచుకున్నారు. మూడు రోజులపాటు జరిగే మహానాడు కార్యక్రమంలో నర్సీపట్నం నియోజవర్గం నుంచి తరలివచ్చిన నాయకులకు కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా పూర్తి బాధ్యతలను తీసుకున్నారు. మాకవరపాలెం మండలం నుంచి మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము, మండల తెలుగు యువత అధ్యక్షులు పాసెపు సురేష్,సుర్ల గౌరీ శంకర్రావు, సిద్ధ బత్తుల శ్రీను, రావాడ నాయుడు, దుంగల రమణ, లగుడు గోవింద, తదితర కార్యకర్తలు హాజరయ్యారు.

## నిర్వాసితులకు పూర్తిస్థాయి ప్యాకేజీ ఇవ్వండి.. తాసిల్దార్‌కు వినతి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని బోయపాడు పలు గ్రామాల్లో వైజాగ్‌చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో రైతులు వద్దనుండి సేకరించిన భూములకు పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహ మూర్తి,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు గొర్ల బాబురావు, మత్స్యకార నాయకులు ఎరుపల్లి నగేష్‌లు కలసి తాసి ల్దార్ ఆర్. నరసింహమూర్తికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. భూ సేకరణలో నిర్వాసితులైన వారికి పూర్తిస్థాయిలో ప్యాకేజీ ఇవ్వాలని నరసింహమూర్తి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## గ్రంథాలయంలో ఉత్సాహంగా సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమం

**నర్సీపట్నం, మే 27, ప్రభాతవార్త**



నర్సీపట్నం శాఖ గ్రంధాలయంలో గ్రంథాలయాధికారి పి. దమయంతి ఆధ్వర్యంలో సమ్మర్ ఒరియంటేషన్ ప్రోగ్రామ్ మంగళవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా కందుకూరి వేరేశలింగం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా వేరేశలింగం చిత్రపటానికి బిఎస్.ప్రసాద్, సీహెచ్.భవానిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాలికల కోసం పాఠశాలలు నిర్మించి వారు కూడా చదువుకోవాలని ఎంతో కృషిచేసారని రిసోర్స్ పర్సన్ భవాని అన్నారు. ప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం చేసిన సేవలను, అతను రాసిన రచనలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు ఆంగ్లంలో మే అనే పదం ఉపయోగించి తెలుగులో ప్రశ్నలకు ఆంగ్లంలో ఎలా చెప్పాలో ఉదాహరణలతో వివరించారు. కొన్ని జీకే ప్రశ్నలు అడిగి వాటికి సమాదానాలు రాబట్టారు. ప్రముఖ వ్యక్తులు, వారికున్నా బిరుదులు వివరించారు. నేటి కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి. ప్రభాకర్ కూడా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులందరికి బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 47 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కడపలో జరిగే 43 వసంతాల మహానాడు


**అగనంపూడి ప్రభాతవార్త**



మహోత్సవమునకు 85 వార్డు తెలుగుదేశం పార్టీ శ్రేణులు కడపలో జరిగే మహానాడు సంబరాలకు 85 వార్డు నుండి వందమంది తెలుగు తమ్ముళ్లు బయలుదేరిన కార్లకు విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ జెండా ఊపి వీడ్కోలు పలికారు. 85 వార్డ్ ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అవుర్భించిన తర్వాత కడపలో ప్రప్రదంగా నిర్వహించు మహానాడుకు రాష్ట్ర నలుబోల నుండి విశేషంగా తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్తున్నారని. మహానాడు సభలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ,ఫార్మాసిటీ నిర్వాసితుల సమస్యలను ఆయన మహానాడు తీర్మానాల్లోకి తీసుకు వెళ్తామని అన్నారు. 85 వార్డు తెలుగు యువత అధ్యక్షులు బండారు చందు రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిడిపి మరియు అనుబంధ విభాగ నాయకులు కసిపల్లి శ్రీనివాసరావు ,కొర్రయి నాగార్జున, గంతకోరు అప్పారావు, ముప్పల మహేష్, ముచ్చు అప్పలరాజు, ఈగల నర్సింగరావు, శీరంశెట్టి బాబ్జి, కడవల రమణ ,కొర్రయి జగదీశ్వరరావు ,ఎదురు గౌరి నాయుడు, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, పలక అచ్యుత్, విందుల నాగేంద్ర, మల్లపురెడ్డి శివ, కార్యకర్తలు బయలుదేరారు.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

**గొలుగొండ మే 27, ప్రభాతవార్త**




గొలుగొండ శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం గత నెల రోజులుగా కొనసాగుతూ వస్తుంది. విద్యార్థులకు వేసవి సెలవులు ఆటవిడుపు కాకుండా గ్రంథాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకుంటూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. గ్రంథాలయంలో విద్యార్థులకు కావలసిన విజ్ఞానంతో పాటు చరిత్ర ను తెలియజేసే ఎన్నో గ్రంథాలు పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటిని అధ్యయనం చేసేలా అవగాహన కలిపే కల్పించి వాటిని చదివించాలని అధికారి రాజబాబు సూచించారు. ఈ వేసవిలో విద్యతోపాటు వ్యాచారచన పోటీలు, క్విజ్, వకృత పోటీలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. జూన్ 6 వరకు ఈ శిబిరం కొనసాగుతుందని అధికారి రాజబాబు అన్నారు.

## జోరందుకున్న వానలు.. నార్మల్ సిద్ధం చేసుకోని రైతులు

**గొలుగొండ, మే 27, ప్రభాతవార్త**

ఈ ఏడాది వర్షాలు ఖరీఫ్ సీజన్ జోరందుకోవడంతో రైతులు కొంత ఆందోళనకు గురవుతున్నారు. జూన్ లో ప్రారంభమయ్యే తొలకరి వర్షాలు ఏప్రిల్ నుండే ప్రారంభం కావడంతో వేసవికాలం మొత్తం అలాంటి తలపిస్తుంది. వేసవిలో రైతులు తమ భూములను సదులు చేసుకునే పని గట్లు ఏర్పాటు తోపాటు పలు పనులు నిర్వహించుకునేందుకు అవకాశం ఉండేది. ఈ ఏడాది అవకాశం కూడా ఇవ్వకుండా వర్షాలు ప్రారంభం కావడంతో వరి నారుమళ్లు సిద్ధం చేసుకోలేని పరిస్థితి ఉందని రైతులు చెబుతున్నారు. ఈ వర్షాలు ముందుగా ప్రారంభం కావడంతో వరి నారుమల్లు సిద్ధమై నాట్లు పడే నాటికి స్థితి ఎలా ఉంటుందో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.

## పింఛన్లు సొమ్ములు విడుదల :ఎంపిడిఓ

**రాజవొమ్మంగి, మే 27, ప్రభాతవార్త**

మండలంలో 6,263 మంది పింఛనుదారులకు మే నెల ఎన్టీఆర్ పింఛను సొమ్ములు రూ. 2 కోట్లు 58 లక్షల 32 వేల 500 సొమ్ములు విడుదల అయ్యి బ్యాంకు జమ కావడం జరిగిందని ఎంపిడిఓ. లోకుల యాదగిరేశ్వరరావు మంగళవారం తెలిపారు.




# ఆరోగ్యానికి యోగాసనం దివ్యమార్గం : కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్






**పాడేరు, మే 27, ప్రభాతవార్త**

సంపూర్ణ ఆరోగ్యానికి యోగాసనం దివ్య మార్గమని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరి జీవన విధానంలో యోగాసనాలు నిత్యం భాగం కావాలని అన్నారు. ఆరోగ్యంగా జీవించడానికి యోగాసనాలను ఆచరించాలని పిలుపు నిచ్చారు. ఐటిడి ఏ కార్యాలయం నుండి అంబేడ్కర్ కూడలి వరకు నిర్వహించిన యోగాంధ్రా ర్యాలీని మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు యోగాపై అవగాహన కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు వచ్చే నెల 21 తేదీన నిర్వహించి యోగా కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని అయన కోరారు. ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 4లక్షల 30 వేల మంది యోగా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించామన్నారు. ఇప్పటి వరకు 60 వేల మంది నమోదు చేసుకున్నారని చెప్పారు. జూన్ 21 న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతీ పల్లెలోను యోగాసన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గత మార్చి 7వ తేదీన 21 వేల మంది విద్యార్థిని, విద్యార్థులతో 108 సూర్య నమస్కారాలు చేసి ప్రపంచ రికార్డు నెల కొల్పడం జరిగిందన్నారు. జూన్ 21 వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించే యోగా కార్యక్రమంలో భారత ప్రధాని పాల్గొంటారని అల్లూరి జిల్లా నుండి 8 లక్షల మంది పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఇంచార్జి పి. ఓ. జె.సి. డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ఐటిడిఏ ఎపిఓ ఎం. వేంకటేశ్వరరావు, యోగ నోడల్ ఆఫీసర్ మరియు ఎస్ డి సి గిరిజన సంక్షేమ శాఖ ఎం వి ఎస్ లోకేశ్వరరావు, పరిపాలనాధికారి ఎం.హేమ లత, డిఆర్డిఏ పిడి వి.మురళి, డిఇఓపి. బ్రహ్మాజీరావు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎల్.రజని, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహర్ కుమార్, ఎపిసి డా. స్వామినాయుడు, పలువురు పిడిలు, వెలుగు సిబ్బంది, ఐటిడి ఏ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన అర్చక పురోహితులు శిక్షణ



**పాడేరు, మే 27, ప్రభాతవార్త**

విశ్వాహిందూ పరిషద్ అల్లూరి జిల్లా పాడేరు మండలం సూర్యనగరం శ్రీ సూర్య నారాయణస్వామి ఆలయం లో ఐదు రోజులు గిరిజన అర్చక పురోహితులు శిక్ష ణతరగతులు నిర్వహించారు. శిక్షణ అనంతరం పాడేరు జిల్లా కేంద్రంలో అర్చకులు, పురోహితులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అర్చకపురోహిత ప్రముఖ్ శివశంకర్ విభాగ్ ప్రముఖ్. సత్యనారాయణ, ఏజెన్సీ 11మండలాల నుండి 103 మంది అర్చకులు, పురోహితులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంధాలయంలో అప్పగేంతుల పోటీలు



**డుంబ్రిగుడ రూరల్, మే 27, ప్రభాతవార్త**

మండలం లోని శాఖ గ్రంధాలయంలో విద్యార్థిని, విద్యార్థులకు మంగళవారం శాఖ గ్రంధాలయ అధికారిని శెట్టి సునీత ద్వారా కప్ప గెంతుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి పోటీలో పాల్గొంటే మంచి నైపుణ్యత కలుగుతుందని ఆమె అన్నారు. సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడేరు జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో యోగా



**పాడేరు, మే 27, ప్రభాతవార్త**

యోగా సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పిలుపుతో జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు స్పందిస్తూ ఒక్కొక్క రోజు ఒక్కొక్క వారి వారి కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులు యోగ సనాలు చేస్తూ ఆన్నారు. ఇందులో భాగంగా పాడేరు జిల్లా అర్ డబ్ల్యూ ఎస్ కార్యాలయంలో యోగా కార్యక్రమంలో అర్ డబ్ల్యూ ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.జవహర్ కుమార్ ఆద్వర్యంలో మంగళవారం యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈ, జేఈ, ఉద్యోగులు, కార్యాలయం సిబ్బంది పాల్గొని యోగా నిర్వహించారు.

## సీజనల్ వ్యాదులు పట్ల అప్రమత్తంగా ఉండాలి



**రాజవొమ్మంగి, మే 27, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాదులు పట్ల అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ప్రజలు వ్యాదులు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనను కల్పించాలని యం. పి. హెచ్. ఇ. ఓ కోసూరి లక్ష్మణరావు వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం జడ్డంగి పి. హెచ్. సి.లో వైద్య సిబ్బందితో నెలవారీ సమావేశం జరిగింది. ఈసందర్బంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఆన్ లైన్ రిపోర్టులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. మలేరియా, డయేరియా, సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందుస్తుగా పి.హెచ్.సికి సమాచారం ఇస్తే అక్కడ వైద్య శిభిరాలను పెట్టడం జరుగుతుందని అన్నారు. గర్భం దాల్చిన తేదీని వెంటనే ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ప్రసవానికి ముందుగా పి. హెచ్. సి లో చేరి వైద్య సేవలు పొందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఇ ఓ కోసూరి లక్ష్మణరావు, హెచ్.విలు చిన్నయ్యమ్మ, రమణ, హెల్త్ అసిస్టెంట్స్ శ్యామ్యూల్, గోవిందరాజు, పద్ధరాజు, రాజు, రాజుబాబు, ఏ.ఎన్.ఎంలు శేషారత్నం, నూకాలమ్మ, వరలక్ష్మి, రాజులమ్మ, పి. వి.వి.లక్ష్మి, లీలావతి, సింహాద్రి, నూకరత్నం, సి. హెచ్. కుమారి, మంగయ్యమ్మ, ఎల్. టి సత్యనారాయణ, పాప, రమణమ్మ, పాల్గొన్నారు.

## చక్కని ఆరోగ్యం, అందమైన జీవితం.. యోగాతోనే సాధ్యం




**కొయ్యూరు మే 27 ప్రభాతవార్త**

చక్కని ఆరోగ్యం, అందమైన జీవితం యోగాతోనే సాధ్యమని ఎంపీపీ బడుగు రమేష్ బాబు, ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు తదితర అధికారులు అభిప్రాయపడ్డారు. నెలరోజుల పాటు యోగ దినోత్సవలుగా నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలో రాజేంద్రపాలెం గ్రామ సచివాలయ సిబ్బందితో కలిపి ఎంపీపీ బడుగు రమేష్ బాబు స్థానిక రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో యోగ సాధన చేశారు. అలాగే ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు నేతృత్వంలో మండల అధికారులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో యోగా సాధన చేసి, అటుపై మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వేరువేరుగా జరిగిన కార్యక్రమాలలో ఎంపీపీ, ఎంపీడీవో మాట్లాడుతూ నిత్యం యోగాను ఆచరించడం వలన మానసిక ఒత్తిడి తగ్గి, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా యోగాను ప్రతిరోజు ఆచరించి, జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## రికార్డులలో కెక్కినా.. బోర్డు కెక్కని అల్లూరి



**కొయ్యూరు మే 27 ప్రభాతవార్త**

నూతనంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా, మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల బోర్డులలో మాత్రం ఇంకా విశాఖ జిల్లా దర్శనమిస్తోంది. జిల్లాల పునర్విభజనలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 26నూతన జిల్లాల ఏర్పాటు చేసిన దృశ్యం తెలిసిందే. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నూతనంగా ఏర్పాటు కావడంతో ఈ నూతన జిల్లాలోని పాడేరు, రంపచోడవరం, చింతపల్లి, గూడెం కొత్త వీధి, అరకు, రాజవొమ్మంగి తదితర మండల కేంద్రాలలోని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులలో పాత జిల్లా పేరును తొలగించి, నూతనంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పేరును చేర్చారు. అయితే ఇందుకు భిన్నంగా మండల కేంద్రంలో మాత్రం పలు ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు ఇంకా విశాఖ జిల్లా పేరుతోనే దర్శనమివ్వడం స్థానికంగా చర్చనీయాంశమయింది.

## మహానాడుకు హాజరైన రాష్ట్ర కార్యదర్శికొట్టగుల్లి సుబ్బారావు, శ్రేణులు



**పాడేరు,మే27, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ మహానాడు కడపలో పసుపు పండుగ ఘనంగా పార్టీ అధిష్టానం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తుంది. తొలి రోజు జరిగిన మహానాడుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ఆద్వర్యంలో పాడేరు నుంచి పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావుతో టిడిపి నాయకులు సర్పంచులు భాకూరు వెంకటరమణ రాజు, శశిభూషన్, బిసీ సెల్ నాయకులు పునర్లగోపీ, ప్రశాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పహల్గం ఉగ్రదాడిపై ప్రత్యేక పార్లమెంట్ సమావేశం నిర్వహించాలి

**- సిపిఎం సమైక్యత యాత్రలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం డిమాండ్**




**పాడేరు,మే27, ప్రభాతవార్త**

పహలగంలో ఏప్రిల్ 22న 26 మంది పర్యటకులను టెర్రరిస్టులు బలిగొన్నారు. ఉగ్రదాడిని ఖండించడంలో దేశ ప్రజానీకం ప్రదర్శించిన ఐక్యత, సమైక్యత, స్ఫూర్తి ప్రజలందరినీ ఒక్క తాటిపై నిలిపింది. ఉగ్రదాడిపై ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై దేశ ప్రజలకు వివరించడానికి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని సిపిఎం పార్టీ సమైక్య యాత్రలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాడేరు జిల్లా కేంద్రంలో రాష్ట్ర సమైక్యయాత్రలో భాగంగా నిర్వహించిన సమైక్య యాత్ర కార్యక్రమం పాడేరు మెయిన్ రోడ్డు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు యాత్ర నిర్వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పాలిక లక్కు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకానదం మాట్లాడుతూ మనుషులను, వారి మతాలను, తెలుసుకొని హత్య చేయడం ద్వారా ఉగ్రవాదులు దేశంలో మతపరమైన విభజన తీసుకొని రావాలని మత విద్వేషాలు రెచ్చగొట్టాలని పథకం పన్నారన్నారు. దేశ ప్రజల సమైక్యంగా నిలబడి ఈ పథకాన్ని ఒమ్ము చేసారాని, ఇది నచ్చని మతోన్మాద శక్తులు ఉగ్రవాదానికి మతంతో ముడి వేసి ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూసారాని, ఉగ్రవాదం వ్యతిరేక పోరాటం వదిలేసి వక్రబుద్ధితో మతోన్మాదాన్ని, ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టి దేశాన్ని బలహీన పరచాలనుకున్నారని లోకనాదం ఆరోపించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నర్స మాట్లాడుతూ ఇతర దేశాల మద్దతును కూడగొట్టడానికి అన్ని పార్టీల ఎంపీలను ప్రతినిధి వర్గంగా పంపుతున్న మోడీ ప్రభుత్వం దేశ ప్రజలను, ప్రతిపక్షాలను, కాశ్మీర్ ప్రజలను విశ్వాసములకు తీసుకోవడం లేదాని, బిజెపి పాలిత సి ఎం లతో మాత్రమే సమావేశం జరపడం పార్లమెంట్ సమావేశం. జరపడానికి నిరాకరించడం, తిరంగా యాత్రలను పార్టీయాత్రలుగా మార్చారని అప్పలనరస ఆరోపించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిలో సురేంద్ర, టీసరి గంగరాజు, వి. ఉమామహేశ్వర, బిసి పడాల్, ఎస్పీ పోతురాజు, కె. త్రినాథ్ తో పాటు పాలిక లక్కు ఎల్.సుందరావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పూదేడు గ్రామాన్ని సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం

**- సి. ఐ శ్రీధర్ - వార్త ప్రభావం**



**రాజవొమ్మంగి, మే 27, ప్రభాతవార్త**

" సారా ని అరికట్టాలంటూ గిరిజన మహిళలు మొర " అనే వార్త ఈనెల 26 తేదీన వెలువడిన విషయం తేలిసిందే. ఈవిషయంపై రంపచోడవరం ఎక్సజ్ సి. ఐ శ్రీధర్ మంగళవారం కొత్త పూదేడు గ్రామంలో అవగాహన సదస్సు పెట్టి మహిళలు స్ఫూర్తిని అభినందించారు. ఈగ్రామాన్ని సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దుదామని అన్నారు. సారా లేని గ్రామంగా ఆదర్శంగా ఈ గ్రామం నిలుస్తుందన్నారు. కొత్త పూదేడు గ్రామమహిళలను ఆదర్శంగా తీసుకొని ప్రతీ గ్రామంలో చైతన్యం రావాలన్నారు. సారా వల్ల జరిగే అనర్థాలను సి. ఐ శ్రీధర్ అవగాహన కల్పించారు. అనంతరం జడ్డంగి గ్రామశివారున మోటార్ బైక్ పై 20 లీటర్లు సారాను తీసుకొని వస్తున్న వ్యక్తిని పట్టుకొని సారా, వాహనాన్ని స్వాదినం చేసుకొని అవ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సి. ఐ. శ్రీధర్, హెడ్ కానిస్టేబుల్స్ నాయుడు, మూర్తి, దొరబాబు, శ్రీనివాస్, స్కాడ్ అధికారులు పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్‌ను శిశువులకు సకాలంలో అందించాలి

*- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి డాక్టర్ ఎం. కిరణ్ కుమార్*



**చింతపల్లి, మే 27, ప్రభాతవార్త**

వ్యాక్సినేషన్ శిశువులకు సకాలంలో అందించడం తో ప్రమాదకర మైన వ్యాధుల నుండి రక్షించవచ్చునని అల్లూరి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి మరియు ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి డాక్టర్ ఎం కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాలు శిశువుల ఆరోగ్యానికి చాలా ముఖ్యమని టీకాలు ఇవ్వడం ద్వారా మనం వారిని ప్రమాదకరమైన వ్యాధుల నుండి రక్షించవచ్చునన్నారు. కాబట్టి శిశువులకు వ్యాక్సినేషన్ను సకాలంలో అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో సుఖప్రసవం జరిపిన వెంటనే శిశువులకు విటమిన్ కే ,బి ,సి ,జి హెపటైటిస్ బి టీకాలు స్టాఫ్ నర్స్ లేదా వైద్య సిబ్బంది ద్వారా తప్పనిసరిగా అందించాలని తెలిపారు. వైద్య సిబ్బంది వ్యాక్సినేషన్ గూర్చి శిశువుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి శిశువులకు అందించాలని అన్నారు. అనంతరం ప్రాంతీయ ఆసుపత్రుల్లో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు ఆసుపత్రిలో జరుగుతున్న సుఖప్రసాభాల గురించి అప్పుడే పుట్టిన శిశువులకు అందిస్తున్న వ్యాక్సినేషన్ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డును వార్డులను అందుబాటులో ఉన్న మందులను రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యు విన్ జిల్లా కోఆర్డినేటర్ కె ప్రసన్న దత్త ప్రాంతీయ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను అధికారులు కచ్చితంగా పాటించాలి

**- పశుసంవర్ధక శాఖ సంచాలకులను కోరిన జిల్లా సంఘం నాయకులు**



**అరకులోయ, మే 27, ప్రభాతవార్త**

గిరిజన ప్రాంతంలో పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల బదిలీలలో ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శికాలను అధికారులు కచ్చితంగా పాటించాలని పశు సంవర్ధక శాఖ సంచాలకులను విజయవాడలో మర్యాదపూర్వకంగా కలుసుకుని కోరినట్లు జిల్లా పశు వైద్యాధికారుల సంఘం అధ్యక్షులు సాగిరి గణేశ్వరరావు తెలిపారు. మంగళవారం విలేకరుల తో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల బదిలీ లలో ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను అధికారులు కచ్చితంగా పాటించాలనీ, పశు సంవర్ధక శాఖ విడుదల చేసిన మార్గదర్శకాలు మరియు నిబంధనలు ప్రకారం బదిలీలు చేపట్టాలనీ, ముఖ్యంగా, కౌన్సిలింగ్ పద్ధతిలో ఉద్యోగి సీనియారిటీ ప్రాతిపదికన ఎటువంటి రాజకీయ ప్రమేయం , రాజకీయ జోక్యం, పైరవీలు లేకుండా పారదర్శకంగా బదిలీలు చేపట్టాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులను కోరినట్లు తెలియజేశారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న సిబ్బందికి అధిక ప్రాధాన్యత ఇచ్చి రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ప్రతి ఉద్యోగికి బదిలీలలో అవకాశం కల్పించాలనీ. ప్రతిసారి ఉద్యోగుల బదిలీలలో గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు అన్యాయమే జరుగుతుందని తెలుపామన్నారు. గిరిజన ప్రాంతాలలో అత్యధిక శాతం పోస్టులు ఖాళీగానే ఉంటున్నాయని, దీనివలన ప్రభుత్వ సేవలు అందడం లేదని, అభివృద్ధి కుంటూ పడుతుందని చెప్పినట్లు ఆయన తెలియజేశారు. గిరిజన ప్రాంతాల్లోని అన్ని పోస్టులు భర్తీ చేయాలని, అనారోగ్యంతో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను వారి ఇష్టం మేరకు బదిలీలు చేపట్టాలని పశు సంవర్ధక శాఖ సంచాలకులను కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.

## నేటి నుండి రైతులు ఖాతాల్లోకి చెరకు పేమెంట్లు

**- ఎండి సన్యాసినాయుడు**

**చోడవరం, మే 27, ప్రభాతవార్త**

గోవాడ చక్కర కర్మగ్నార 202324 సీజనులో సభ్య రైతులకు చెల్లించవలసిన టన్ను ఒక్కింటికి రూ. 150 చెరకు పేమెంట్ 2.58 కోట్ల రూపాయలను ఈనెల 28 నుంచి సభ్య రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందని ఫ్యాక్టరీ ఎండి వి సన్యాసినాయుడు మంగళవారం తెలిపారు. దీనితో 2324 సీజను తాలూకా పేమెంట్ పూర్తిగా 100 శాతం చెల్లించినట్లు ఆయన తెలిపారు. సభ్య రైతులు గమనించాలని కోరారు .

## డ్రైనేజీకి, సిసి రోడ్డుకు మోక్షంలేదా?

**డుంబ్రిగుడ, రూరల్, మే 27,ప్రభాతవార్త**



డుంబ్రిగుడ మండల కేంద్రంలో డ్రైనేజీ, సిసి రోడ్లు లేక వర్షం పడితే చెత్తా,చెదరం, మురుగునీరు అంతా గ్రామంలో రావడంతో బురదమయమై గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలినడక నడిచేందుకు కూడా అవకాసం లేకుండా ఉంటుందని ఆ గ్రామ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేకసార్లు సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పలుమార్లు, సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని విన్నవించిన చేసిన దాఖలాలు లేవని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ మధ్యలో ఉన్న వీధిలో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాస్టర్ మృతి

**చింతపల్లి, మే 27, ప్రభాతవార్త**

మండలంలోని బయలు కించంగి గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాస్టర్ తాంగుల బొజ్జన్న దొర(62) కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. బయలు కించంగి ఆదివాసీ ప్రభావిత పదం చర్చిలో పాస్టర్ గా పనిచేస్తున్న కాంగుల బొజ్జన్న దొర సోమవారం సాయంత్రం ఆటో దిగి నడిచి వెళుతుండగా అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టడంతో కాలు విరిగి తీవ్ర గాయాలు పాలైన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన పాస్టర్ వాహనం నడుపుతున్న వ్యక్తి బాబురావుని చింతపల్లి ఏరియా ఆసుపత్రి వైద్యులు ప్రథమ చికిత్స అందించి కేజీహెచ్ కు తరలించారు పాస్టర్ భజన ధర కేజీహెచ్ లో మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని స్వగ్రామం జిమాడుగుల మండలం వనభం పాడు గ్రామానికి తరలించారు. బుధవారం ఉదయం పాస్టర్‌కి అంత్యక్రియలు నిర్వహించ నున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

## సీనియర్ పాత్రికేయుడు యేసు రత్నం మృతి

**చింతపల్లి, మే 27, ప్రభాతవార్త**



సీనియర్ పాత్రికేయుడు గుండుమల్ల యేసు రత్నం (57) మంగళ వారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో మృతి చెందారు. ఈయన గత కొద్ది కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. యేసు రత్నం ప్రజాశక్తి పత్రిక విలేఖరిగా సుదీర్ఘకాలం సేవలు అందించారు. ప్రస్తుతం ఆయన అన్వేషణ పత్రికలో సేవలను అందిస్తున్నారు. ఈయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న చింతపల్లి విలేకరులు ఈయనను స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. వైద్యాధికారులు చికిత్సను అందిస్తుండగా, అప్పటికే పరిస్థితి విషమంగా ఉండటంతో , ఆసుపత్రిలో చేర్చిన గంటల వ్యవధిలోనే ఆయన తుది శ్వాసను విడిచారు. ఈయనకు భార్య ,ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈయన పార్థివ దేహాన్ని చింతపల్లి నుండి నర్సీపట్నంకు సాయంత్రం బంధువులు తరలించారు. స్వస్థలం దవునూరు గ్రామంలో అంత్యక్రియలను నిర్వహించను న్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సీనియర్ పాత్రికేయుడు యేసు రత్నం మరణ వార్తను విని చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులు దేశెట్టి సతీష్, వన రాజు, దయానంద్, ఖాసిం వల్లి, శ్రీనివాసరావు, చింతపల్లి ప్రెస్ క్లబ్ విలేకరులందరూ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు.




# ప్రతిరోజు యోగా చేద్దాం ఆరోగ్యంగా జీవిద్దాం

**- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి, మే 27, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ కోరారు. జూన్ 21 న 11 వ అంతర్జాతీయ దినోత్సవం యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం పర్యాటక ప్రాంతమైన ముత్యాలమ్మ పాలెం తీరం వద్ద ఉదయం 6.45 గంటల నుండి 8.30 గంటల వరకు టూరిజం డెస్టినేషన్ కింద వెయ్యి మంది యోగా అభ్యాసకులతో యోగాసనాల కార్యక్రమన్ని నిర్వహించారు. శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుతో కలిసి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొని యోగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఇప్పటికే జిల్లాలో 25 మంది యోగా గురువులతో 100 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ 100 మంది మాస్టర్ ట్రైనర్లు తో ఈ రోజు 4500 మంది సచివాలయం సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని. ఆ సచివాలయం సిబ్బంది ప్రతి గ్రామానికి వెళ్లి రోజు కు 50 మందికి చొప్పున 5 రోజులు క్రమం తప్పకుండ రోజుకు ఒక యోగసనం వేసేలా అభ్యాసకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండ అధికారులు సమన్వయం చేసుకొని జిల్లాలో యోగాంధ్ర 2025 కార్యక్రమన్ని విజయవంతం చెయ్యాలని తెలిపారు. శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన ముత్యాలమ్మ పాలెం బీచ్ లో ఈ కార్యక్రమన్ని నిర్వహించినందుకు కలెక్టర్ గారికి అభినందనలు. జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం మన విశాఖపట్నం లో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి రోజు ఉదయం ఒక గంట యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుండి ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఇప్పుడున్న బిజీ షెడ్యూల్ లో ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టడం లేదన్నారు. అందువల్ల చిన్న వయసులోనే మధుమేహం, దృష్టి లోపం వస్తున్నాయని, దీని వల్ల మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతోందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ యోగా చేయడం వల్ల రోజంతా ఎంతో ఉత్సాహంగా ఉంటారని, అలసట ఉండబోదని ఉద్బోదించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి కె మనోరమ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి అనిత, మండల ప్రత్యేక అధికారి సోరోజినీ, సర్పంచ్ సుజాత, ఎంపీడీఓ బి రమేష్ నాయుడు, తహసీల్దార్ అంబేద్కర్, పరవాడ, సబ్బవరం, పెందుర్తి మండలాలకు చెందిన అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## మున్సిపల్ కార్యాలయంలో యోగా శిక్షణ తరగతులు

**ఎలమంచిలి, మే 27, ప్రభాతవార్త**



ప్రపంచ యోగ దినోత్సవం 2025 పురస్కరించుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ , చైర్పర్సన్ పిల్ల రమాకుమారి ఆధ్వర్యంలో ఎలమంచిలి పురపాలక సంఘ పరిధిలో మంగళవారం మాస్టర్ యోగ ట్రైనర్లచే 200 మంది ట్రైనర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ మే నెల 21వ తేదీ నుంచి ప్రారంభమైనటువంటి యోగ మాస ఉత్సవాలు వచ్చేనెల 21వ తేదీ వరకు కొనసాగుతాయని అందులోభాగంగానే మంగళ వారం నుంచి ఐదు రోజులపాటు మాస్టర్ ట్రైనర్ లచే 200 వందల మంది ట్రైనర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని వీరు ప్రతి ఒక్కరు 50 మంది చొప్పున ప్రజలకు శిక్షణను ఇచ్చే కార్యక్రమం ఉంటుందని , ఈనెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 7 తేదీ వరకు ఔత్సాహికులకు సచివాలయ పరిధిలో యోగ కాంపిటీషన్స్ నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యోగేంద్ర సాధనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ మల్ల రాము ట్రైనర్ లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు,మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హోంగార్డుకు ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, మే 27, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏపీ ఎస్ఈబీ సీలేరు శాఖలో డిప్యూటేషన్ పై హోంగార్డు గా విధులు నిర్వహించి ఇటీవల పదవీ విరమణ పొందిన కె.బ్రహ్మారాజుకు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆర్థిక సహాయం అందజేశారు. ఉమ్మడి అల్లూరి సీతారామరాజు మరియు అనకాపల్లి జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు స్వచ్ఛందంగా విరమణ చెందిన సహోద్యోగికి ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూపంలో కూడగట్టిన రూ.4,07,965/ నగదు చెక్‌ను ఎస్పీ తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "బ్రహ్మారాజు తన విధులను బాధ్యతాయుతంగా, విశ్వాసపాత్రంగా నిర్వర్తించారని, ఆయన సేవలు ప్రశంసనీయమైనవి" అన్నారు. హోంగార్డుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని, విధి నిర్వహణలో మరణించినా లేదా పదవీ విరమణ పొందిన హోంగార్డులకు ఆర్థిక సహాయం అందించేందుకు, ఈ రెండు జిల్లాల్లో హోంగార్డులు స్వచ్ఛందంగా ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను విరాళంగా అందించడం అభినందనీయమని ఎస్పీ గారు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ ప్రతాప్ శేషయ్య, జూనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

## మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించాలి

**- ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు**

**అనకాపల్లి, మే27, ప్రభాతవార్త**



సురక్షిత విధానంలో మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ జాయింటు కలెక్టరు మరియు జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్షలో ఉద్యానశాఖ అధికారులు పండ్లను మగ్గబెట్టే సురక్షిత విధానాలపై రైతులకు, వ్యాపారులకు తెలియజేయాలని ముఖ్యంగా మామిడి పండ్ల సీజనులో మానవులకు హానికలిగించే కాల్షియమ్ కార్బైడ్ ఉపయోగించి పండ్లు మగ్గబెట్టెవిధానాన్ని పూర్తిగా అరికట్టాలని తెలిపారు. అందుకుగాను రైతులకు, అవగాహన కల్పించాలని, వ్యాపారులకు కార్బైడ్ వినియోగిస్తే తీసుకొనే చర్యలను గూర్చి తెలియజేయాలని తెలిపారు. ఆహార భద్రతా శాఖ సిబ్బంది ఇప్పటివరకు 26 శాంపిల్స్ సేకరించారని, ఆహార ప్రయోగశాల నివేదికలు అందిన తర్వాత కార్బైడ్ వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయాసారు. జిల్లా పంచాయతీ శాఖ, మునిసిపల్ సిబ్బంది చిన్న వ్యాపారులకు కార్బైడ్ వినియోగం వలన కలిగే అనర్థాలను తెలియజేయాలని, రవాణాశాఖ సిబ్బంది మామిడి పండ్ల రవాణా వాహనాలను తనిఖీచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ, మార్కెటింగ్, మున్సిపాలిటీ, మెడికల్ హెల్త్, పంచాయతీ, హార్టికల్చర్, ట్రాన్స్పోర్ట్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

**చోడవరం, మే 27, ప్రభాతవార్త**



చోడవరం అంబేద్కర్ భవన్లో మంగళవారం మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు ముఖ్య అతిథిగా హాజరై ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన కమిటీని ఉద్యోగుల సభ్యత్వ, జాంబవ నిర్మాణం లక్ష్యంగా నాదిగా ఉద్యోగస్తులందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం ఎన్నికల నిర్వహించగా జిల్లా గౌరవ అధ్యక్షులు గజ్జల సత్యనారాయన, మిగిలిన కార్యవర్గ సభ్యులుగా నీటిపల్లి ముత్యాలరావు, కండెల్లి వెంకటరావు, నిమిడితల్లి ఈశ్వరరావు దేవుడు బాబు, కొత్తల ఈశ్వరరావు,కొల్లి నాగభూషణం,ఎలుచూరి నాగరాజు,చింతాడ కొండలరావు, మోర్త శ్రీనివాసరావు, పెడమట్ల అప్పారావు(తాతాజీ ) గేద్దం మహేష్, తో పాటు అనకాపల్లి జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం 7నియోజకవర్గాలకు ఇన్చార్జిలుగా ఆరుగల్లి బుచ్చిరా జనీటిపల్లి కొండబాబు, గంటేడ అప్పలరాజు , పులకుజుల రమణ, కంటిపాము పాపారావు, చింతాడ కొండలరావు, శ్రీను ఎన్నికయ్యారు. అలాగే జిల్లా ముఖ్య సలహాదారులుగా దువ్విదుర్గాలు,దాసు మాస్టర్ ఎన్నికయ్యారు ఉద్యోగస్తులందరూ మాదిగ ఉద్యోగ సంఘం రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఆదేశాల ప్రకారం ఉద్యోగ సంఘాన్ని బలపాతం చేసి అనేకమందిని నూతన ఉద్యోగస్తులు రిజిస్ట్రేషన్ కూడా చేయాలని గ్రామాల్లో మాదిగ విద్యార్థిని విద్యార్థులకు చదువులో ప్రోత్సాహం అందించాలని ఉద్యోగ అవకాశాలు తెలియచేయాలని అన్నారు.

## తెలుగుదేశం పార్టీ మహానాడులో పాల్గొన్న ప్రగడ

**ఎలమంచిలి, మే 27, ప్రభాతవార్త**





కడప జిల్లాలో మూడు రోజులపాటు మహానాడు మంగళవారం ప్రారంభం రోజున ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర రోడ్డు భవనాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహానాడులో పాల్గొని సభ్యత్వ నమోదు కిట్టును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నక్కపల్లి యోగాంధ్ర ప్రోటోకాల్ ఆసనాల శిక్షణ





**నక్కపల్లి. ప్రభాతవార్త**

యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నక్కపల్లిలో మంగళవారం పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు యోగ ప్రోటోకాల్ వ్యసనాలపై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఎంపీడీవో సీతారామరాజు, తహసిల్దార్ నరసింహమూర్తి, ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ కే రఘు మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని తెలియజేశారు. నాలుగు రోజుల పాటు సాగే ఈ శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులంతా ఒక్కొక్కరు 50 మంది గ్రామాల్లో శిక్షణ ఇవ్వవలసి ఉంటుం దన్నారు. యోగా గురువు దవరసింగి రాంబాబు, మాస్టర్ యోగా ట్రైనర్లు ఎన్ వీ ఎస్ ఆచార్యులు,సీ హెచ్ ప్రసాద్ ,ఆదిత్య రుత్విక్,అప్పలరాజు పలు ఆసనాలపై శిక్షణ ఇచ్చారు. రెండు విడతలుగా దాదాపు 130 మంది ఉద్యోగు లకు ప్రోటోకాల్ యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు.నాలుగు రోజులపాటు సాగే శిక్షణా కార్యక్రమానికి సచివాలయ ఉద్యోగుల సహా పలు విభాగాలకు చెందిన ఉద్యోగంతో హాజరుకావాలని ఎంపీడీవో ఆదేశించారు. ఎవరైనా గైర్హాజరయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తొలిరోజు కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎవరు రాకపోవడంతో ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నానని చెప్పారు.డీ ఎల్ పురం లో ఆకట్టుకున్న పోటీ లు నక్కపల్లి మండలం డీఎల్ పురం గ్రామంలో శనివారం సాయంత్రం జడ్పీహైస్కూల్ ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పిల్లలకు మహిళలకు యోగా పోటీలు నిర్వహించారు. వేంపాడు ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ కె రఘు పర్యవేక్షణలో, ఆయుష్ యోగా శిక్షకులు డిఎన్వి సాయి, రాంబాబు, తెలుగు పండిట్ ఆచార్యులు పోటీలు నిర్వహించారు. సెక్రటరీ వీ నర్సింగరావు, ఎంపీటీసీ సభ్యుడు కె.కనకారావు, బుద్ధరాజు దశరథరాజు, సుబ్బరాజు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా పని చేస్తే కుదరదు : ఎంపీడీవో ఆగ్రహం

**నక్కపల్లి. ప్రభాతవార్త**



నక్కపల్లి ప్రభుత్వ ఉద్యోగులు నిర్లక్ష్యంగా పనిచేస్తే ఇబ్బందులు తప్పవని నక్కపల్లి ఎంపీడీవో డి సీతారామరాజు హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను కూడా కొందరు సచివాలయ ఉద్యోగులు ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మంగళవారం నక్కపల్లి మండలం సచివాలయం ఉద్యోగుల సమావేశంలో ఆయన మొక్కుబడిగా పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి నుంచి జిల్లా స్థాయి, వరకు కలెక్టర్ లు, ఉన్నతాధికారులు ,ప్రభుత్వం యోగేంద్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటే, సమావేశాలకు సమయానికి ఎందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇకపై ఉద్యోగులు సమయపాలన పాటించకపోయినా, సక్రమంగా బాధ్యతలు నిర్వహించకపోయినా చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇకపై యోగాంధ్ర కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు భాగస్వాములు కావాలని ఆదేశించారు. ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, అటువంటిదే వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని, చిత్తశుద్ధితో పనిచేయాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులపై ఉందని సూచించారు. బుధవారం ఉదయం 7:30 గంటల నుంచి జరిగే యోగాంధ్ర ప్రోటోకాల్ ఆసనాల శిక్షణా కార్యక్రమానికి ఇకపై ఎవరైనా డుమ్మా కొడితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బల్క్ డ్రగ్స్‌కు భూములు ఇవ్వం: రైతులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఈ ప్రాంతంలో నెలకొల్పే బల్క్ డ్రగ్స్ కు మండలం లోని సిహెచ్ ఎల్ పురం రెవెన్యూ పరిధిలోని సేకరించే భూములను ఇచ్చే ప్రసక్తి లేదని రైతులు స్పష్టం చేశారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండలంలోని జానకయ్యపేట కు చెందిన తొంబై ఎనిమిది మంది రైతులకు చెందిన నూట



తొంబై ఎనిమిది ఎకరాలు ప్రభుత్వం బల్క్ డ్రగ్స్ ఏర్పాటు కు భూములు సేకరణ చేస్తున్నట్లు మంగళవారం పత్రికలో ప్రకటన వచ్చిన సందర్భంగా దీన్ని వ్యతిరేకిస్తున్నామని రైతుల స్పష్టం చేశారు మండలంలోని జానకయ్యపేట రైతులు ఈ ప్రకటన నుఈ భూసేకరణ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రైతులు ప్రకటించారు. ఇప్పుడుకే భూములు సర్వే చేసినప్పుడు రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు.భూ సేకరణ ప్రత్యేక అధికారి, తహశీల్దార్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన సందర్భంగా కూడా రైతులందరూ వ్యతిరేకించారని ఈ సందర్భంగా తెలిపారు . ప్రభుత్వం ఏకపక్షంగా రైతులు యొక్క మనోభావాలను, భవిష్యత్తు ను పరిగణనలోకి తీసుకోకుండా ఈ నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదని, వెంటనే భూ సేకరణ నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, జన సేన నాయకులు కురందాసు అప్పలరాజు, నాయకులు దేవర సత్తిబాబు, మామిడి బాబ్జీ,పంపన బోయిన తులసీరావు,చందక నానాజీ,దేవర అప్పలరాజు, మామిడి గణేష్,గింజాల అయ్యి లు,కె.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కన్జర్వేటివ్ రక్షిత ప్రాంతంగా కొండకర్ల : కలెక్టర్ విజయకృష్ణన్

**అనకాపల్లి, మే 27, ప్రభాతవార్త**

కొండకర్ల ఆవను వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 క్రింద కన్జర్వేటివ్ రిజర్వ్‌గా ప్రకటించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ అంశంపై మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అటవీ, పంచాయితీ, ఇరిగేషన్, ఫిషరీస్, టూరిజం శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండకర్ల ఆవ సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించాలని, ఆవ గట్లు పటిష్టం చేయాలని చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మురుగునీరు ఆవలో కలవకుండా చర్యలు చేపట్టాలని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చెత్తను ఆవలో వేయకుండా నియంత్రించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు రిసార్ట్స్ నిర్మాణం, రీక్రియేషన్, బోటింగ్ వంటి పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రభుత్వ మరియు టూరిజం భూమి ఎంత ఉందనేది నిర్ణయించాలని టూరిజం అధికారులను ఆదేశించారు. జెట్టి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మత్స్యకారులకు ఫిషింగ్ మరియు టూరిజం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని మత్స్య శాఖ అధికారులకు తెలిపారు. భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికల ద్వారా కొండకర్ల ఆవకు ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులకు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, ఇన్చార్జి టూరిజం అధికారి ఎస్. డి.సి కె.మనోరమ, జిల్లా మత్స్య శాఖ అధికారి ప్రసాద్, అటవీ శాఖ అధికారులు ఎం సామ్యూల్, జి. లక్ష్మణ్, సునీల్ కుమార్, జ్యోతిర్మయి, ఇరిగేషన్ అధికారులు వి. బాల, సూర్యం, సాయి, ప్రశాంతి పాల్గొన్నారు.



## మహానాడును జయప్రదం చేయండి

**: జిల్లా ప్రధాన కార్యదర్శి "లాలం"**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అత్యంత ప్రతిషాత్మ కంగా కడప జిల్లా కేంద్రంగా పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంలో నిర్వహిస్తున్న టిడిపి మహానాడుకు పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా నుంచి నియోజకవర్గస్థాయి శాసనసభ్యులు, ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు ,గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో కడపకు తరలి వచ్చే పార్టీ శ్రేణులు కడప జిల్లా మొత్తం పసుపుమయం చేయాలని కోరారు. పాయకరావుపేట నియోజకవర్గ గురించి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వం



లో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి వెళుతున్నారని చెప్పారు. జాతీయ అధ్యక్షులు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ల నాయకత్వంలో ఈ మహానాడులో పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి అదే కాకుండా అనకాపల్లి జిల్లాకు సంబంధించిన పలు తీర్మానాలను సభ ముందు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఉంచ బోతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగే మహానాడు ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం ఎటువంటి నిర్ణయాలు తీసుకోబోతుంది అనేది దేశమంతా ఎదురుచూస్తుందని అన్నారు. జాతీయ ఉత్తమ సర్పంచ్ రెడ్డి వరహాలు మాట్లాడుతూ టిడిపి నిర్వహించే మహానాడులో మొట్టమొదటిగా పాల్గొనే అవకాశం దొరికినందుకు ఎంతో ఆనందంగా ఉందని, ఇటువంటి క్రమశిక్షణ కలిగిన పార్టీలో పని చేయడం ఎంతో ధైర్యాన్నిచ్చిందని అన్నారు. మాజీ మండల అధికారి ప్రతినిధి కర్రి వెంకట సత్యనారాయణ (కె.వి), మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణ ఒక నిర్ణయానికి కట్టుబడి పార్టీ అన్నారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోఈ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, ఆశ ప్రజల్లో 2024వ సంవత్సరం లోనే చిగురించిందని అది ఈ మహానాడు వేదిక కానున్నదని అన్నారు. వీరితో పాటు మీగడ సత్యనారాయణమూర్తి ,టిడిపి వాణిజ్య విభాగం నాయకులు కక్కిరాల సురేష్, నున్న కాశీ విశ్వనాథ్, టిడిపి పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు,నాయకులు అడ్డూరి భూషణం, అల్లాడ సన్యాసిరావు, తాతారావు, కొప్పిశెట్టి వీరబాబు, నడిగట్ల వెంకటరమణ ,పెద్దిరెడ్డి రమేష్, మీసాల ఉమామహేశ్వర రావు, అడ్డూరి చిన్న, పెద్ద, బీసీ నాయకులు కోసూరి శ్రీనివాసరావు,అడ్డూరి శ్రీను,సుబ్బారావు, దేవవరపు నూకరాజు, నడిగట్ల నరేష్, సీనియర్ పార్టీ నాయకులు దేవరపు కొండలరావు( గొల్ల), లంక సూరిబాబు, బద్దా ప్రకాష్ ఉన్నారు.

## నేడు పట్టణములో జనవాని కార్యక్రమం

**ఎలమంచిలి,మే 27 ,ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలో, రూరల్ మండలంలో అన్ని గ్రామాల సమస్యల పరిష్కార వేదిక జనవాని కార్యక్రమాన్ని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు అందుబాటులో ఉంటారని కావున సమస్యలు ఏమైనా ఉంటే వారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందగలరని జనసేన పార్టీ కార్యాలయం విజ్ఞప్తి చేశారు. సమస్యలపై వచ్చేవారు దరఖాస్తు వ్రాసుకుని వారి యొక్క ఫోన్ నెంబర్ ఆధార్ నెంబర్ వేసి తీసుకురా వాల్సిందిగా తెలియజేశారు. పట్టణంలోని రైల్వే స్టేషన్‌రోడ్డు వద్ద గల జనసేన పార్టీ కార్యాలయంలో జనవాని కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియజేశారు.

విజయనగరం వార్త
పార్వతీపురం మన్యం

## 'మహానాడు'లో పాల్గొన్న గుర్ల మండల టిడిపి నేతలు

గుర్ల, మే 27 ప్రభాతవార్త: ఈ నెల 27, 28, 29 తేదీలలో కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి గుర్ల మండల నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం పాలన విషయాలపై మహానాడులో చర్చ జరుగుతుందని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఏడాది పాలనపై 14 ముసాయిదా తీర్మానాలపై రూపకల్పన చేయనున్నట్లు తెలుస్తుంది. నాలుగు ఉమ్మడి తీర్మానాలపై చర్చించినట్లు తెలుస్తుంది. తెలుగువారి



చరిత్రలో అన్న ఎన్టీఆర్‌కు ప్రత్యేకత, అలాగే తెలుగువారి చరిత్రలో చంద్రన్న ముద్ర అమరులైన కార్యకర్తలకు నివాళులు, కార్యకర్తల సంక్షేమం వంటి కార్యక్రమాలు తీర్మానాలు అంశాలపై సమగ్రంగా చర్చించి మహానాడులో ఆమోదించనున్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కార్యకర్తల నుండి సేకరణ, అలాగే కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు శ్రీకారం చుట్టారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా 4000 పెన్షన్ ఇవ్వడం దివ్యాంగులకు 6000 పూర్తిగా మంచాన పడినవారికి 15000 ఇవ్వడం జరుగుతుంది. పొరుగు రాష్ట్రాలకు ధీటుగా రాజధాని అమరావతి నిర్మాణం, చంద్రన్న పాలనలో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత, మౌలిక సదుపాయాలు కల్పన, రోడ్లు, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర వాటికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విజన్ 2020, స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధన దిశగా ముందుకు పాలన సాగిస్తున్నట్లు తెలుస్తుంది, విపక్ష నేతగా విఫలమైన జగన్, సహజ వనరుల పరిరక్షణ, అక్రమార్కులపై చర్యలు వంటి అవసరాలపై చర్చించి ముసాయిదా తీర్మానాలు ఆమోదం తెలపనున్నారు. చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఆదేశాల మేరకు మహానాడుకు గుర్ల మండలం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను సమీకరించి మహానాడుకు తరలించారు. మహానాడుకి వెళ్ళినవారిలో వెన్నె సన్యాసినాయుడు, తిరుమల రాజు కిరణ్ కుమార్, చనమల్లు మహేష్, గొర్లి రామనాయుడు, పిల్లా అప్పలనాయుడు, కీలారి సూర్యనారాయణ, సంచాన సన్యాసినాయుడు,మండల అప్పలనాయుడు, దుర్గాసి కోటేశ్వరరావు, కనిమెరక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో రైతుల ఆందోళన

వేపాడ, మే 27 ప్రభాతవార్త: వేపాడ మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది తొలకరి వర్షాలు అనుకూలంగా పడడంతో నువ్వు పంట అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. అయితే



ప్రస్తుతం నువ్వు పంట, పువ్వు, కాయ దశలో ఆశాజనకంగా ఉంది. రుతుపవనాలు ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు నువ్వు పంటకు తీవ్ర నష్టం కలిగించాయని మండల రైతులంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మంగళవారం సాయంత్రం సింగరాయి, జగ్గయ్యపేట, వల్లంపూడి, వేపాడ, భర్తవానిపాలెం, నీలకంఠరాజ పురం తదితర గ్రామాల్లో భారీ వర్షం కురవడంతో పొలాలన్నీ జలమయమయ్యాయి. వరి నాట్లు వేసే సమయంలో పెట్టుబడులకు నువ్వు పంట ద్వారా వచ్చే ఆదాయం ఉపకరిస్తుందని ఎంతో ఆశతో ఉన్నామని, అకాల వర్షాలు తమను తీవ్ర నష్టాల్లోకి నెట్టేశాయని తద్వారా అప్పులు ఊబిలో కూరుకు పోతున్నామని ఆయా గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

## శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు

రామభద్రాపురం, మే 27 ప్రభాతవార్త: రామభద్రపురం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థినీ విద్యార్థులు పుస్తక పఠనం చేయడం



జరిగింది. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి స్థానిక మండల విద్యాశాఖాధికారి తిరుమల ప్రసాద్ విద్యార్థినీ విద్యార్థులకు వివిధ అంశాలపై పలు ప్రశ్నలు అడిగి క్విజ్ పోటీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, చింతలవీధి, పూడివీధి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ వేసవి విజ్ఞాన తరగతులు కార్యక్రమంలో నిర్వహించిన పలు పోటీలలో ప్రతిభ చూపించిన విద్యార్థులకు జూన్ 6వ తేదిన ప్రముఖులచే బహుమతి ప్రధానం చేయబడుతుందని లైబ్రేరియన్ సత్యవాణి తెలియజేయడం జరిగింది.

## 'బాలికల పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులనే నియమించాలి'

కురుపాం, మే 27 ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయులను బదిలీలు చేపడుతున్న నేపథ్యంలో ఐటీడీఏ పరిధిలో ఉన్న అన్ని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలల్లో మహిళ ఉపాధ్యాయుల నియమించాలని ఆదివాసీ గిరిజనభ్యుదయ సంఘం అధ్యక్షుడు ఆరిక చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గతంలో బాలికలు పాఠశాలలో పురుష ఉపాధ్యాయులను నియమించడం ద్వారా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటనలు చాలా ఉన్నాయని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే బాలికలు పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులనే నియామకం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో దినసరి, ఔట్సోర్సింగ్ పద్ధతిలో దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులు కూడా స్థానచలనం కల్పించాలని కోరారు.

## యోగాతోనే ఆరోగ్యం...నాడీ వ్యవస్థ పదిలం: ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం

గరివిడి, మే 27 ప్రభాతవార్త: యోగాతో ఆరోగ్యం మెరుగు పడుతుందని, నాడీ వ్యవస్థ పదిలంగా ఉంటుందని గరివిడి ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం అన్నారు.యోగాంధ్రలో భాగంగా స్థానిక ఎస్.డి.ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల ప్రాంగణంలో మూడు రోజుల పాటు నిర్వహించే యోగా శిక్షణా



తరగతులను ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా గురువు అల్లం కనకేశ్వరరావుతో కలసి ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా గురువు కనకేశ్వరరావు యోగా విన్యాసాలు ప్రదర్శించి శిక్షకులతో విన్యాసాలు చేయించారు. పలువురు కార్యక్రమంలో పాల్గొని తమ ప్రదర్శనలతో ఆహూతులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మాంసం అమ్మకాలపై అధికారుల తనిఖీలు!

సాలూరు, మే 27 ప్రభాతవార్త: సాలూరు పట్టణంలో ఇంతవరకు చనిపోయిన, జబ్బు పడిన చేప, గొర్రె, మేక మాంసం విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన దుకాణాలపై మున్సిపాలిటీ పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు దాడులు నిర్వహించి ఉక్కుపాదం మోపారు. మంగళవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో పెద్ద బజార్ పరిసరాల్లో ఉన్న దుకాణాలలో ముమ్మర తనిఖీలు



చేపట్టారు. అందులో భాగంగా 10 కేజీల కుళ్లిన కోడి మాంసాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే 4 కేజీల సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని 6 వేలు అపరాధ రుసుం విధించారు. అంతేకాకుండా తూనికలలో తేడాను గమనించి సంబంధిత శాఖ వారికి ఫిర్యాదు చేస్తామని దుకాణ యజమానులకు వార్నింగ్ ఇచ్చారు. అలాగే నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఏపీ ప్రజారోగ్య చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ

శృంగవరపుకోట, మే 27 ప్రభాతవార్త: ఎస్.కోట కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో గత 27 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో భాగంగా షటిల్ బాడ్మింటన్ టోర్నమెంట్‌ను మంగళవారం ఎమ్మెల్సీ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ ఇందుకూరి రఘురాజు ప్రారంభించారు. ముందుగా శిబిరంలో శిక్షణ పొందుతున్న 105 మంది క్రీడాకారులను ఎమ్మెల్సీ పరిచయం చేసుకున్నారు.అనంతరం శిక్షణ శిబిరం చీఫ్ కోచ్ పి.శ్రీరాములు మాట్లాడుతూ బాడ్మింటన్



టోర్నమెంట్ మూడు రోజులు పాటు నిర్వహించనున్నామని టోర్నమెంట్లో బాలురు,బాలికలకు వేరువేరుగా రోప్ టాస్, సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, సూపర్ సీనియర్ విభాగాలుగా విభజించి వారి మధ్య సింగిల్స్ డబుల్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు ఈనెల 31వ తేదీన జరగబోవు వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని కోచ్ శ్రీరాములు తెలిపారు.

## మా షాపులు తొలగించొద్దు: డిఆర్ఎంకి వర్తకుల వినతి

గరివిడి, మే 27 ప్రభాతవార్త మా షాపులు తొలగించవద్దు, కొనసాగించి ఉపాధి కల్పించండి, దుకాణాలు తొలగిస్తే కుటుంబాలు వీధిన పడతాయి, మా బతుకులు దయనీయంగా మారుతాయని గరివిడి రైల్వే స్థలంలో వ్యాపారాలు చేసుకుంటున్న వర్తకులు రైల్వే డిఆర్ఎంకి విన్నవించారు. గరివిడి



మీదుగా మూడో రైల్వే లైన్ నిర్మించనున్న నేపథ్యంలో రైల్వే స్థలంలో షాపులు తొలగించాలని ఈ నెల14న వ్యాపారులకు రైల్వే శాఖ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రైల్వే స్థలంలో చిల్లర వ్యాపారాలు చేసుకుంటున్న 72 మంది దుకాణ యజమానులు విశాఖపట్నం డివిజనల్ రైల్వే మేనేజర్‌కి సోమవారం రాత్రి కలసి వినతి పత్రం అందించారు. మూడో రైల్వే లైన్ ఏర్పాటుకి అవసరమైన స్థలాన్ని వినియోగిస్తామని, లైన్ ఏర్పాటుకి అడ్డంకిగా ఉన్న కొన్ని షాపులు మాత్రమే తొలగిస్తామని, అన్ని షాపులు తొలగించమని డిఆర్ఎం వర్తకులకు హామీ ఇచ్చారని వర్తకుల సంఘ ప్రతినిధి తెలిపారు. డిఆర్ఎంకి వినతిపత్రం సమర్పించిన వారిలో మాజీ వైస్ ఎంపిపి బలగం వెంకటరావు, వర్తక సంఘ ప్రతినిధులు దుర్గా జగన్నాధ రావు(నానాలు), రమేష్, ముల్లు మణి, గోపి తదితరులు ఉన్నారు.

## 'యోగాతో ఆరోగ్యం మెరుగుదల'

కొమరాడ, మే 27 ప్రభాతవార్త: యోగాతో ఆరోగ్యం మెరుగు పడుతుందని, నాడీ వ్యవస్థ పదిలంగా ఉంటుందని కొమరాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లికార్జునరావు అన్నారు.యోగాంధ్రలో



భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే యోగా శిక్షణా తరగతులను ఎంపిడిఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా అనునిత్యం చేయాలన్నారు. మనలోని నాడీ వ్యవస్థ చలనంలో ఉండేందుకు యోగా ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. మానసిక వత్తిళ్ళు దూరమయ్యేందుకు యోగాకే సాధ్యమన్నారు. పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో గేదె మృతితో స్పందించిన ఎఇ

వేపాడ, మే 27 ప్రభాతవార్త: మండలంలోని చినగుడిపాల గ్రామంలో పాడి గేదె పిడుగు పడి మృతి చెందినట్లు వేపాడ సబ్ స్టేషన్ ఏఈ చప్ప సూరిబాబు తెలిపారు. విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

'వార్త' ప్రభావం

అన్న శీర్షికన వార్తలో 27వ తేదీన ప్రచురితమైన కథనంకు ఆయన స్పందించారు. సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా అక్కడ విద్యుత్ వైర్లు వేలాడి లేవని, సాయంత్రం సమయంలో పిడుగు పడి షాక్‌కు గురై ఉండవచ్చని ఆయన తెలిపారు. రైతులకు అవగాహన లేక విద్యుత్ షాక్ గురైనట్టు చెప్పారని తెలిపారు.

## సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయాలి: మాజీ ఎమ్మెల్యే 'బొత్స'

గజపతినగరం, మే 27 ప్రభాతవార్త: సంస్థాగతంగా పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేసే విధంగా జిల్లా అనుబంధ విభాగాల నాయకులు కృషి చేయాలని తాజా మాజీ ఎమ్మెల్యే, వైకాపా నియోజవర్గ ఇన్‌చార్జ్ బొత్స అప్పల నరసయ్య సూచించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బొత్స అప్పల నరసయ్యను జిల్లాలో నూతనంగా నియమింపబడ్డ జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, బూత్, మేధావి,



సోషల్ మీడియా విభాగాల అధ్యక్షులు బుర్లె నరేష్, కొంచాడ శ్రీనివాసరావు, వై.వాసునాయుడు, చీపురుపల్లి అసెంబ్లీ సోషల్ కో కన్వీనర్ ప్రభాత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అప్పలనరసయ్య ఈ సందర్భంగా దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులకు అప్పల నరసయ్య అభినందనలు తెలుపుతూ, పలు సూచనలు చేశారు. పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత కల్పించాలని, విభేదాలకు తావులేకుండా కలిసికట్టుగా పని చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, చంద్రబాబు వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జిపురపు విజయ్, వెంకీ, యజ్జల రాము, మండలపార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, సర్పంచ్ బెల్లాన త్రినాధరావు ఉప సర్పంచ్‌లు మండల సురేష్, కర్రి రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డామిట్... కారుకు అడ్డం పెడతారా? : తహశీల్దార్ ఆగ్రహం

సాలూరు, మే 27 ప్రభాతవార్త: సాలూరు పట్టణ తహశీల్దార్ కార్యాలయానికి ఎక్కడెక్కడ నుంచో వచ్చి ద్విచక్ర వాహనదారులు ఇక్కడ ఇష్టానుసారంగా బైకులు పార్క్ చెయ్యడంతో మంగళవారం ఎమ్మార్వో కారుకు అడ్డంగా ఉండడంతో తహశీల్దార్ ఎన్వి.రమణ సీరియస్ అయ్యారు. అంతేకాకుండా ఈ విధంగా ఎక్కడ చూడలేదని వీళ్లకు ఎన్నిసార్లు చెప్పినా అర్థం కాదని ఒకింత అసహనానికి లోనయ్యారు. అంతే కాకుండా బైకిస్టులకు బుద్ధి రావాలంటే వాహనాల ప్లగ్‌లు తీసివేయండని ఎవడు ఏం అంటాడో చూద్దామని చెప్పడంతో బైక్ ప్లగ్ లు సిబ్బంది తీసివేశారు. ఇదండి ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలో రోజు జరుగుతున్న తంతు



బైకిస్టులు ఇష్టానుసారం బైకులు ఉదయం పార్క్ చేసి సాయంత్రం వచ్చి స్టైల్ గా వారి బైకులు తీసుకు వెళ్తుంటారు. తహశీల్దార్ కార్యాలయం ఫ్రీ పార్కింగ్ స్థలంలా వాడుకుంటున్నారు కానీ ఎమ్మార్వో సీరియస్ అవ్వడంతో దామిట్ వారి కథ అడ్డం తిరిగింది.

## యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం



గజపతినగరం, మే 27 , ప్రభాతవార్త: యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం మన సొంతం అవుతుందని ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడు అన్నారు. ఐదు రోజులపాటు జరిగే యోగాంధ్ర శిక్షణ కార్యక్రమాలు మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎంపీపీ, జడ్పిటిసిలు సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం యోగా శిక్షకులు తొలి రోజు కోర్సులో భాగంగా పలు యోగా క్రియలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.కళ్యాణి, సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, టిఓటిలు పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా 'సామల'



పార్వతీపురం, మే 27 ప్రభాతవార్త: జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యునిగా సామల సింహాచలం నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతానికి బలిజిపేట ఎంఈఓ 1గా పని చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ 1989 అమలు చేస్తున్న విధానం, అదేవిధంగా ఈ చట్టం ప్రకారం అన్యాయానికి గురైన ఎస్సీ ఎస్టీ వర్గాలకు పునరావాస కల్పన, ఎస్సీ ఎస్టీ కేసులలో న్యాయపరమైన విచారణ తదితర అంశాలను జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పర్యవేక్షిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ చైర్ పర్సన్‌గా, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటు జిల్లా ఎస్పీ, ఎంపికైన అధికారులు, సభ్యులు ఈ కమిటీలో ఉంటారన్నారు. ఎస్సీ ఎస్టీ అధికారుల తరపున తనను జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యునిగా ఎంపిక చేసినందుకు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 'యోగాతో మానసిక ప్రశాంతత'


తదత్తిరాజేరు, మే 27 ప్రభాతవార్త: యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎంపీడీవో వై.వి.రాజేంద్రప్రసాద్ అన్నారు. యోగాంధ్రలో భాగంగా మరణం జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించే



యోగ శిక్షణ తరగతులను ప్రారంభించి యోగ ప్రాముఖ్యతను వివరించారు. యోగా అనునిత్యం చేయాలని ప్రతిరోజు యోగ ప్రక్రియలు చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఎంఓటిలు మంజు చందర్రావు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్.కోటలో ప్రారంభమైన యోగా శిక్షణా తరగతులు

లక్కవరపుకోట, మే 27 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ఆవరణలో యోగా శిక్షణ తరగతులు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. వీటిని తహశీల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో ఎస్.అప్పారావు, ఎస్సై ప్రవీణ్ పడాల్ పర్యవేక్షణలో ట్రైనర్ల సహాయంతో మొదటి రోజు



శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ భారతీయ చరిత్రలో యోగ ఒక గొప్ప విద్యగా పేర్కొన్నారు. యోగాసనాలను ఎవరైతే క్రమం తప్పకుండా అభ్యాసన చేస్తుంటారో వారికి శారీరక మానసిక రుగ్మత నుంచి రక్షణ ఖచ్చితంగా లభిస్తుందని అందుకే ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రసిద్ధి పొందిందని ఇప్పుడు అనేకదేశాల్లో యోగాను అనుసరిస్తూ అనేక మానసిక రుగ్మతల నుండి ఉపసమనం పొందుతున్నారని తహసిల్దార్ అన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ శిక్షణ పూర్తి చేసుకున్న సచివాలయ సిబ్బంది తరువాత గ్రామాలలో ఒక్కొక్కరు 50 మందికి ఈ యోగ అభ్యసనాలను నేర్పించవలసి ఉంటుందని అన్నారు. అన్ని శాఖల హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్లు, సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి 'మహానాడు'లో లోకేష్‌ను కలిసిన 'కోళ్ల'

శృంగవరపుకోట, మే 27 ప్రభాతవార్త: టీడీపీ పార్టీ కడపలో రెండు రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో మంగళవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ రాష్ట్ర



విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌బాబును ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్లతో పాటు మరికొందరు టీడీపీ మహిళా ఎమ్మెల్యేలు తదితరులు ఉన్నారు.

## 'కూటమి' ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి:

### జిల్లా వైకాపా ప్రచార అధ్యక్షుడు 'వలిరెడ్డి'

చీపురుపల్లి, మే 27 ప్రభాతవార్త: ప్రజలకు ఇచ్చిన మాటలను విస్మరించి మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజల్లోనికి తీసుకువెళ్లడమే ప్రధాన ఎజెండాగా పనిచేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మంగళవారంవైఎస్సార్‌సీపీ బొబ్బిలి అసెంబ్లీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సంబంగి వెంకట చిన్న అప్పలనాయుడుని, రాజాంలోని వైఎస్ఆర్సిపి రాజాం నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ తలే రాజేష్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా నాయకులతో పలు ముఖ్యమైన విషయాలను ప్రస్తావనకు తీసుకువచ్చారు. వీటిలో భాగంగా



రానున్న కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బూత్ లెవెల్ నుంచి సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి కమిటీల నియమకాన్ని పూర్తి చేయాలని కోరారు. అంకితభావంతో కష్టపడి పనిచేసే వ్యక్తులకు నియమకాల్లో ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. వైయస్సార్సీపి అనుబంధ విభాగాలన్నీ సోషల్ మీడియాను విస్తృతంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలన పనితీరుపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలలోకి తీసుకువెళ్లడమే ప్రధాన అజెండాగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. పార్టీ అనుబంధ విభాగాలకు అవసరమైన శిక్షణ తరగతులను త్వరలోనే నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ విభాగాలు అధ్యక్షులు ప్రచార విభాగం వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, బూత్ కమిటీ విభాగం బుర్లె నరేష్, మేధావి వర్గం విభాగం కొంచాడ శ్రీనివాసరావు, సోషల్ మీడియా విభాగం వై.వాసునాయుడు, చీపురుపల్లి అసెంబ్లీ సోషల్ కోకన్వీనర్ ప్రభాత్ కుమార్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: ఎంపీడీవో ఎల్.త్రినాథ్

చీపురుపల్లి, మే 27, ప్రభాతవార్త: యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో యోగా గురువులతో పాటు మండలంలో గల 19 సచివాలయాల పరిధిలోని ఉద్యోగులు మండల పరిషత్ సిబ్బంది యోగాసనాలు నిర్వహించారు. విజయనగరం నుండి సుజాత అనే ప్రత్యేక యోగ ఉపాధ్యాయిని యోగా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో త్రినాథ్ మాట్లాడుతూ జీవితంలో



యోగా భాగస్వామ్యం కావాలన్నారు. యోగాసనాలు వేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడిని జయించగలరన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలన్నారు. ఈనెల 31 వరకు జరగనున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని జూన్ రెండు తర్వాత గ్రామాల వారీగా సచివాలయాల పరిధిలో యోగా తరగతులు నిర్వహించి యోగ ప్రత్యేకతను ప్రతి ఒక్కరికి వివరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఎం.రాజారావు, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం: ఎంపీడీవో ఉమామహేశ్వరి

కురుపాం, మే 27 ప్రభాతవార్త: యోగా చేసిన ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని కురుపాం ఎంపీడీవో ఉమామహేశ్వరి అన్నారు. మంగళవారం యోగ మాసోత్సవాలలో భాగంగా



కురుపాం మండల పరిషత్ కార్యాలయం నుండి యోగాంధ్ర ర్యాలీ ఎంపీడీవో ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి ఎన్.సత్యనారాయణ, వ్యవసాయ అధికారి, వెలుగు ఏపిఎం వెంకటరావు, ఉపాధి హామీ పథకం ఎస్ ఏపీవో బావాజీ, కురుపాం వైస్ సర్పంచ్ ఆదిల్ ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**నెల్లిమర్ల బ్రాంచ్ (19151)**
అలబాన వీధి, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535217.
ఫోన్ నెం.89222 44205 ఇ-మెయిల్ : ubin0819158@unionbankofindia.bank

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
[సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం.54/2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నెల్లిమర్ల బ్రాంచ్ (19151)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **27.02.2025 తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు** మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.2,62,426.85 పై (అక్షరాల రెండు లక్షల అరవై రెండు వేల నాలుగు వందల ఇరవై ఆరు రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు : 1) శ్రీమతి కొల్లూరు వెంకటరత్నం, W/o కె వి ఆర్ గోపాలరావు, ఇంటి నెం.22-73, సెగిడి వీధి, మెయిన్ రోడ్, నెల్లిమర్ల మండలం, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535217 & 2) శ్రీ కొల్లూరు వెంకట రామ గోపాల రావు, S/o కె. సూర్యారావు, ఇంటి నెం.22-73, సెగిడి వీధి, మెయిన్ రోడ్, నెల్లిమర్ల మండలం, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535217 వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **23 మే 2025 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు & హామీదారులను హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించవలిసిన బకాయి **తేది.22.05.2025 నాటికి రూ.1,76,204.94 పై (అక్షరాల ఒక లక్ష డెబ్బై ఆరు వేల రెండు వందల నాలుగు రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు మరియు హామీదారు'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

షెడ్యూల్-1 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల గ్రామం మరియు మండలం, మొయిద జంక్షన్ దగ్గర, బ్లాక్ నెం.8, వార్డు నెం.4, సెగిడి వీధి, సర్వే నెం.32/46 భాగం (విస్తీర్ణం-48 చ॥గ॥లు) & సర్వే నెం. 32/16 భాగం (విస్తీర్ణం - 96.58 చ॥గ॥లు) మొత్తం స్థలం విస్తీర్ణం 144.58 చ॥గ॥లులోని నిర్మించబడిన ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు. మొత్తం స్థలం యొక్క హద్దులు : **ఉత్తరం :** శ్రీ విజయ దుర్గ బేంగిల్స్ & గిఫ్ట్ ఆర్టికల్స్ షాప్ బిల్డింగ్, **తూర్పు :** ఇతరులు యొక్క ఖాళీ స్థలం, **దక్షిణం :** రామలక్ష్మి హోటల్ టైల్ ఇల్లు & ఖాళీ స్థలం, **పడమర :** విజయనగరం నుండి పాలకొండ ఆర్ & బి రోడ్డు.

తేది : 23.05.2025
ప్రదేశం : నెల్లిమర్ల

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# 'ఉపాధి' పనికి వెళ్లినా.. 'మస్టర్' వేయడం లేదు!...

కోటబొమ్మాళి, మే 27 ప్రభాతవార్త: జాతీయ ఉపాధిహామీ పథకంలో ఆదివారం తప్ప మిగిలిన అన్ని రోజులు తోటి వేతనదారులతో పని చేస్తున్నా సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.మల్లేష్ వారానికి మూడు, నాలుగు రోజులు మాత్రమే మస్టర్ వేస్తున్నాడని మండలం పాకివలస గ్రామానికి చెందిన వేతనదారుడు దండాసి సింహాచలం మంగళవారం మండల పరిషత్ ఏవో మంగరాణి, ఉపాధిహామీ ఏపీవో జి.హరిప్రసాద్‌లకు ఫిర్యాదు చేశారు. నేను నా భార్య ధనలక్ష్మిలు గ్రామంలో ఉపాధి పనులు నిర్వహించినప్పటి నుంచి ప్రతీ రోజు ఉపాధి పనులకు తోటి వేతనదారులతో వెళుతున్నామని అయితే ఫీల్డ్ అసిస్టెంట్ మాత్రం వారానికి రెండుమూడు రోజులు మాత్రమే మస్టర్‌లో నమోదు చేసి మిగిలిన రోజులు వేయటం లేదని, ఈ విషయం పీల్ట్ అసిస్టెంట్‌కు అడిగితే పట్టించుకోవడం లేదని దీంతో వారానికి 6 రోజులు పనికి వెళ్ళితే 3 రోజులే నమోదు అవుతుందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మా గ్రామంలో ఉపాధి పనులు పరిశీలించి, మస్టర్ నమోదుపై విచారణ జరిపి మా కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.



## గొంతువాపు వ్యాధి సోకిన పశువులు బ్రతకటం కష్టం: పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్

కోటబొమ్మాళి, మే 27 ప్రభాతవార్త: గొంతువాపు వ్యాధి బారిన పడిన పశువులు బ్రతకటం కష్టమని అందుకే ప్రతీ పాడి రైతు తమ పశువులకు ఉచిత గొంతువాపు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలో గల కురుడు, చరకయ్యపేట గ్రామాల్లో 178 పశువులకు మంగళవారం ఉచిత గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఈ టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయడం జరుగుతున్నది. కావున రైతులందరూ పశు వైద్య సిబ్బందికి సహకరించి, తమ యొక్క పశువులకు టీకాలు వేసుకునే బాధ్యతను తీసుకొని సరైన కాలంలో సక్రమంగా వేయించి వ్యాధులు రాకుండా నివారించుకుంటారని ఆయన కోరారు. ఈ వ్యాధి బారిన పడిన పశువులు ఎక్కువగా మరణిస్తుంటాయి. ఎక్కువగా మూడు మాసాల నుంచి ఏడు మాసాలు దూడలు ఈ వ్యాధి బారిన పడి 90శాతం దూడలు మృతి చెందుతాయి. ఈ వ్యాధి సోకిన పశువులు మేత ఆపడం, లేవలేకపోవడం ఎక్కువగా వెనుక కాళ్ల కండరాలలో గాలి చేరి, కణజాలము కుళ్లుతుంది. దీనివలన అధికంగా 104-105 డిగ్రీల జ్వరం వచ్చి చనిపోతుంటాయి. కావున పాడిరైతులు తమ పశువులను ఈ ఉచిత టీకాలు వేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కె.ముకుందరావు, శాంతరావు తదితరులు పాల్గొన్నారు.



## 'ఖరీఫ్‌కు వరి విత్తనాలు సిద్ధం'

కోటబొమ్మాళి, మే 27 ప్రభాతవార్త: ఖరీఫ్‌లో వరి సాగు చేసుకొనే రైతులకు సంబందిత రైతు సేవా కేంద్రాలలో సబ్సిడీపై అందించేందుకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని విత్తనాలు కావలసిన వారు పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ యేడాది ఖరీఫ్‌లో మండలంనకు వరివిత్తనాలు రాయితీపై రైతులకు అందజేయుటకు 1230 క్వింటాలు ఇండెంట్ పెట్టడం జరిగిందని, అందులో భాగంగా స్వర్ణ, సాంబ, ఎంటీయు 1061, ఎంటీయు 1224, ఎంటీయు 1064, ఎంటీయు 1121 రకాల విత్తనాలు అన్ని రైతు సేవాకేంద్రాల్లో అందుబాటులో ఉంచటం జరిగిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



## గ్రంథాలయంలో వక్తృత్వ పోటీలు



సంతబొమ్మాళి, మే 27 ప్రభాతవార్త: వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 55 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రీడర్స్ ఉమా, మహేష్ నారాయణ, సాత్విక్, సహాయకులు బాబురావు పాల్గొన్నారు.

## 'స్వయంశక్తి మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలి'




నరసన్నపేట, మే 27 ప్రభాతవార్త: జిల్లాలో స్వయంశక్తి మహిళా సంఘాలు మరింత బలోపేతం కావలసిన అవసరం ఉందని డిఆర్డిఏపిడి పెద్దింటి కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం నరసన్నపేట వెలుగు కార్యాలయంలో విఓఏ, వివో అధ్యక్షులు, సిఎఫ్, సీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళాసంఘ సభ్యురాలు వెలుగు కార్యక్రమాల పట్ల ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకునే విధంగా వారికి తగిన అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఇక్కడ చెత్త ఎవరికీ పట్టదా...?

### -దుర్గంధం వెదజల్లుతున్న ఏబీ రోడ్డు! -పట్టీపట్టనట్టుగా అధికారులు తీరు!

ఆముదాలవలస, మే 27, ప్రభాతవార్త: రోజు రోజుకి పెరిగిపోతున్న చెత్తతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పక్కనే చెత్త ఉన్నప్పటికీ సిబ్బంది పట్టించుకోవటం లేదని విమర్శలు ఉన్నాయి. అటు హిరమండలం, సరుబుజ్జిలి వెళ్లే అలికాం బత్తిలి ప్రధాన రహదారి కావడంతో కనీసం అధికారులు కూడా పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి. ఆర్అండ్‌బి రోడ్డు పైన నిల్వ ఉన్న ఈ చెత్తతో వచ్చే దుర్వాసన ప్రయాణికులకు అనేక ఇబ్బందులు కలిగిస్తుంది. ఆ ప్రాంతానికి వచ్చే సమయంలో వెదజల్లే దుర్వాసనతో ముక్కు మూసుకొని డ్రైవింగ్ చేసే సమయంలో అనేక ప్రమాదాలు సంభవించాయి. అయినప్పటికీ అటు మున్సిపాలిటీ కానీ ఇటు కొల్లివలస పంచాయతీ గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. అంతేకాకుండా దాబా నుండి వెదజల్లే చెత్త



కావడంతో దాబా యజమాని దాన్ని తొలగించాల్సి ఉన్నప్పటికీ దాబా కారణంగానే ఇక్కడ చెత్త దుర్వాసనతో ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ దాబా ఏర్పాటు సమయంలో ఎల్ఓసి మున్సిపల్ అధికారులు అందించారు. పేరుకుపోయిన చెత్తతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఆటు అధికారులు ఇటు దాబా యజమాని, ఇటు కొల్లివలస సచివాలయం సిబ్బంది పట్టించుకోకపోవడంపై స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. దీంతో గాజులపల్లివలస పంచాయతీ పూర్తిగా పట్టించుకోవడం లేదు. ఈ చెత్తను తీసే దారే లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నెల నెలా జీతాలు తీసుకునే అధికారులు ప్రజలకు ఇబ్బందులు కలిగించే చెత్తను తొలగించడంలో ఎందుకు ధృతరాష్ట్ర పాలన చేస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంతేకాకుండా పార్వతీశంపేట జంక్షన్ దగ్గర ప్రాంతాలలో ఉన్న షాపులు యజమానులు చెత్త రోడ్లపై వేయటం వల్ల పారిశుధ్యం పరమ అధ్వాన్నంగా మారిందని పరిసర ప్రాంత ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

### అవమానించిన చోటే జైత్రయాత్ర చేశారు...

# మీలాంటి కార్యకర్తలే మాకు స్ఫూర్తిగా నిలిచారు..

## ఉత్తరాంధ్ర సైకిల్ యాత్రికులకు మంత్రి లోకేష్ అభినందన

మహానాడు ప్రాంగణం,కడప: అవమానించిన చోటే సైకిల్‌పై జైత్రయాత్ర చేసిన మీలాంటి పసుపు సైనికులే మాకు స్ఫూర్తి.. ప్రతిపక్షంలో ఉండగా, అధినేతకు అండగా మీలాంటి వారు అందించిన సంఘీభావం వల్లే గత ఎన్నికల్లో విజయఢంకా మోగించామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎచ్చెర్ల నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలను అభినందించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయనకు సంఘీభావంగా 2023 అక్టోబర్ 2న ఎచ్చెర్ల నియోజకవర్గానికి చెందిన నిద్రవెంగి రామకృష్ణ, చిల్లా రామసూరి, నిద్రవెంగి



ఆదినారాయణ, బోయ పెంటారెడ్డి, ఎన్.సుందరరావు, సరగడ రమేష్ అనే కార్యకర్తలు ఎచ్చెర్ల నుంచి కుప్పం వరకు సైకిల్ యాత్ర ప్రారంభించారు. సైకిల్ యాత్ర పుంగనూరు నియోజకవర్గం సుదాలమెట్టకు చేరుకున్న సమయంలో 2023 అక్టోబర్ 20న వైకాపాకు చెందిన చెంగలరావు సూరి, మరికొందరు అతడి అనుచరులు టిడిపి కార్యకర్తలను చొక్కాలు విప్పించి తీవ్రంగా అవమానించి అడ్డుకునానసరు. ఆనాటి వైకాపా నాయకుల ఆ అరాచక పర్వం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమై సోషల్‌మీడియాలో వైరల్ అయ్యింది. అయితే పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఎక్కడైతే యాత్ర నిలిపివేశారో అక్కడి నుంచి ఆ ఆరుగురు టిడిపి కార్యకర్తలు సోమవారం సైకిల్‌పై జైత్రయాత్ర ప్రారంభించి కడప మహానాడుకు చేరుకున్నారు. విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు నేతృత్వంలో ఆ కార్యకర్తలు మంగళవారం సాయంత్రం కడప మహానాడు ప్రాంగణంలో మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ఈసందర్భంగా మంత్రి లోకేష్ వారిని అభినందించారు.

## 'యోగా సాధనతో మానసిక ప్రశాంతత'

ఇచ్ఛాపురం, మే 27 ప్రభాతవార్త: యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తహశీల్దార్ వెంకటరావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో




యోగా ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా 'మహానాడు' స్ఫూర్తి నిచ్చింది: పార్టీ నేత సుభాష్



ఇచ్ఛాపురం, మే 27 ప్రభాతవార్త: టిడిపి మహానాడు ఎంతో స్ఫూర్తి నిచ్చిందని రత్తకన్న 20వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ సుభాష్ రౌలో అన్నారు. కడపలో జరుగుతున్న మహా నాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి సి రెడ్డిక సాధికారత కమిటీ అధ్యక్షుడు కొండ శంకర్‌రెడ్డి, లొద్దపుట్టి తెలుగుదేశం నాయకులు పెదిని దుర్యోధన, పరపటి పరశురాంరెడ్డి తదితరులు హాజరయ్యారు.

## 'యోగా కార్యక్రమాలు నిర్వహించాలి'

జలుమూరు, మే 27 ప్రభాతవార్త: స్థానిక మండల పరిషత్ కార్యాలయంతో పాటు ఆయా సచివాలయాల పరిధిలో కూడా ప్రభుత్వ ఆదేశాల మేరకు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని



ఎంపీడీవో కె.అప్పలనాయుడు పేర్కొన్నారు. అతను మాట్లాడుతూ ప్రతిరోజు ఏదో ఒక సమయంలో కనీసం ఒక గంట పాటు యోగా నిర్వహించాలని, స్థానిక గ్రామస్తులను కూడా భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మంగళవారం నుంచి యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఎమ్మార్వో జే.రామారావు, సిబ్బంది, ఈవోపీఆర్డి ఉమామహేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

## 29 నుంచి 'వికసిత్ కృషి సంకల్ప అభియాన్' యాత్రలు

ఆముదాలవలస, మే 27 ప్రభాతవార్త: ఈ నెల 29 నుంచి జూన్ 12 వరకు దేశవ్యాప్తంగా ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాలు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ యాత్రలు నిర్వహించనున్నట్లు కృషి విజ్ఞాన కేంద్ర, ఆముదాలవలస సమన్వయకర్త డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మంగళవారం తెలిపారు. ప్రతి రోజు మూడు గ్రామాల్లో యాత్ర ఉంటుందన్నారు. యాత్రల్లో రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు ముఖాముఖి ఉంటుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో అనువైన పంటలు, అధిక దిగుబడినిచ్చే రకాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కెవికె శాస్త్రవేత్తలు, పరిశోధనా స్థానాల నుంచి వచ్చే శాస్త్రవేత్తలు మరియు భారతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు నేరుగా రైతులతో వివిధ పంటలలో కొత్తరకం వంగడాలు, వ్యవసాయ యాంత్రీకరణ, సాంకేతికతలపై చర్చ చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇతర రంగాలైన పశుసంపద, విలువ ఆధారిత ఉత్పత్తులు, సేంద్రీయ వ్యవసాయం, కేంద్ర రాష్ట్ర పథకాలు మొదలగు అంశాల మీద కూడా చర్చ మరియు సందర్శనలు చేపడతామని వివరించారు. వివిధ పంటలను సందర్శించి చీడపీడలను, ఇతర సమస్యలను గుర్తించి నివారణా మార్గాలను సూచించడం జరుగుతుందన్నారు. కొత్త సమస్యలకు పరిశోధన చేపట్టడానికి కార్యాచరణ రూపొందిస్తామన్నారు.



# శ్రీకాకుళం వార్త



## ఏపీ బాలయోగి గురుకులంలో 'యోగాంధ్ర' నిర్వహణ

రేగిడి, మే 27 ,ప్రభాతవార్త: స్థానిక ఉంగరాడమెట్ట ఏపీ బాలయోగి గురుకులంలో మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు మండల స్థాయిలో ఉన్న సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, తదితర ఉద్యోగులకు





యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ మే 27వ తారీకు నుండి మే 31 వరకు ప్రతిరోజు ఐదు రోజుల యోగ మాస్టర్ ట్రెనీస్ ద్వారా మండల స్థాయిలో శిక్షణ ఇచ్చి, వారి ద్వారా గ్రామస్థాయిలో యోగా శిక్షణ నిర్వహించబడుతుందని ఈ యోగాంధ్ర కార్యక్రమాలు అంతర్జాతీయ యోగా దినోత్సవం మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ యోగాసనాలు అలవాటు చేసుకోవడం వలన రోగ నిరోధక శక్తి పెరగడమే కాకుండా, వ్యాధులు రాకుండా నివారించవచ్చని, శారీరక, మానసిక, ఆధ్యాత్మికత 3 కలిసి ఉంటేనే యోగా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారులు ఎం.సునీల్‌కుమార్, డి.మోహన్‌రావు, ఈవో పిఆర్ డి.సత్యనారాయణ, తహశీల్దార్ బలివాడ ఈశ్వరరావు, రేగిడి ఎంఈఓ 2 బి.ఎరకయ్య, యోగ శిక్షణ నాగభూషణరావు, దుర్గాప్రసాద్, ఉషారాణి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 'మహానాడు'లో పాల్గొన్న ఆముదాలవలస పార్టీ నాయకులు

ఆముదాలవలస, మే 27, ప్రభాతవార్త: టిడిపి తలపెట్టిన కడపలో జరుగు మహానాడుకు ఆముదాలవలసకు చెందిన పట్టణ, మండల నాయకులు హాజరయ్యారు. కడప మహానాడుకు హాజరైన



రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ మాట్లాడుతూ టిడిపి తలపెట్టిన మహానాడు ఎంతో అనుభూతిని కల్పించిందని అన్నారు. మహానాడుకు వచ్చిన ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని వివరించారు. టిడిపి మహానాడు ఒక యజ్ఞంలా తలపిస్తుందని అన్నారు. వారితోపాటు మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీతతో పాటు పట్టణ నాయకులు మొదటిరోజు మహానాడులో జరిగిన విషయాలు ఎంతో అనుభూతిని కలిగించాయని తెలిపారు. లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ అక్కడ ఉన్న చెత్తను తొలగించి వికసిత్ భారత్‌కు కృషి చేయాలని అక్కడున్న పారిశుధ్య కార్మికులకు సూచించారు. కడపలో జరిగే మహానాడుకు సంపదరావు మురళీధర్, బోర గోవిందరావు, కూన ఆంజనేయుడు, నూకరాజు, ఢిల్లీశ్వరరావు, కింజరాపు సుప్రియ, బోయిన సునీత, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణుని దేవాలయం వద్ద 'సోమ్మలవరం' నిర్వహణ

కవిటి, మే 27 ప్రభాతవార్త:కవిటి కృష్ణుని దేవాలయం వద్ద సోమ్మలవరం కార్యక్రమాన్ని, మన్మథస్వామి ఆధ్వర్యంలో కృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోవులన్నీ ఆరోగ్యంగా ఉండాలని



ప్రతి సంవత్సరం కూడా నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో బెందాళం చిట్టిబాబు, బాలక రాజు,

## సీతంపేటలో ఘనంగా యోగాంధ్ర దినోత్సవం

సీతంపేట, మే 27 ప్రభాతవార్త: సీతంపేట ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ ఆవరణలో యోగా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో టీటీ మిశ్రాతో పాటు పలువురు



యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ సాగర్, ఆధపాక రవణ తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి గిరిజన యువకుని ఆత్మహత్య

సీతంపేట, మే 27 ప్రభాతవార్త: సీతంపేట మండలం అదలి గ్రామానికి చెందిన నిమ్మక హరీష్ (25) పురుగుల మందు తాగి మృతి చెందినట్లు సీతంపేట ఎస్సై అమ్మన్నారావు మంగళవారం తెలిపారు. ఈ నెల 20న కడుపులో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులు సీతంపేట ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. మృతుడు హరీష్ పురుగుల మందు తాగి మృతి చెందినట్లు డాక్టర్ల ధ్రువీకరించడంతో దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



28-5pg10exBC.qxd:28-5pg10exBC.qxd 1/1/02 8:10 AM Page 1





# టి20 సిరీస్ ఇంగ్లండ్ కైవసం

## 3-0 తేడాతో వెస్టిండీస్ క్లీన్ స్వీప్

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ మహిళా జట్టు కెప్టెన్ నాట్ స్కైవర్ బ్రంట్ నేతృత్వంలో కొత్త శకాన్ని ప్రారంభించింది, ఆతిథ్య ఇంగ్లాండ్ జట్టు వెస్టిండీస్‌ను టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో 3-0 తేడాతో ఓడించింది. చెల్మ్స్‌ఫోర్డ్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో జరిగిన మూడో మ్యాచ్‌లో 17 పరుగుల తేడాతో ఆతిథ్య ఇంగ్లాండ్ మహిళాజట్టు విజయం సాధించింది. దీంతో టీ 20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. 145 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, ఇంగ్లాండ్ హోవ్‌లో జరిగిన సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి వెళ్లడంతో వెస్టిండీస్ ఒదార్పుకరమైన విజయాన్ని సాధించే దిశగా సాగింది. అయితే, ఎడమచేతి వాటం స్పిన్నర్ లిన్సే స్మిత్ 17వ ఓవర్‌లో షబికా గజ్నబి మరియు జహ్జారా క్లాక్సన్‌లను వరుస బంతుల్లో అవుట్ చేయడం ద్వారా పతనానికి కారణమయింది, వెస్టిండీస్ 3 వికెట్లకు 109 పరుగులు చేయగా, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 127 పరుగులు చేయగలిగింది. వెస్టిండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ 54 బంతుల్లో 71 పరుగులు చేయడం మాత్రమే ఆ జట్టు బ్యాట్స్‌మెన్ నుండి వచ్చిన ఏకైక సహకారం. అయితే విజయానికి ఇంకా 32 పరుగులు అవసరమైన 18వ ఓవర్‌లో ఆమె అవుట్ కావడంతో వెస్టిండీస్ ఓటమి చెందాల్సి వచ్చింది. మిగిలిన రియాలియానా గ్రిమ్మండ్ (15), కియానా జోసెఫ్ (0), సైదా జేమ్స్ (7), షబికా గజ్నబి (14), జహ్జారా కాక్సన్ (0), అలియా అల్లీన్ (9), జానిల్లియా గ్లాస్కో (1), అఫీ ఫ్లెచర్ (6), మాండీమంగ్రూ (1) విఫలమయ్యారు. అంతకుముందు, బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ హీథర్ నైట్ అజేయంగా 66 పరుగులు మరియు స్కైవర్ బ్రంట్ 40 బంతుల్లో 37 పరుగులు చేయడంతో స్కోరు బోర్డు వేగంగా కదలింది. మిగిలిన ఇంగ్లండ్ బ్యాటర్లు డానివ్యాట్‌హాడ్జ్ (0), సోఫియా డంక్లీ (3), అమీజోన్స్ (22), అలిస్‌కాప్సే (4), ఎమిలీ అర్లోట్ (2) పరిమితమయ్యారు. అయితే 5 ఓవర్లలో 2 వికెట్లకు 21 పరుగులకు తగ్గించబడిన తర్వాత ఐదు వికెట్లకు 144 పరుగులు చేసి వెస్టిండీస్ లక్ష్యాన్ని సునాయాసంగా అధిగమించింది.



# నార్వే చెస్ ఓపెనర్‌లో.. గుకేష్‌పై కార్ల్‌సెన్ విజయం

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ ఓపెనర్‌లో ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేష్‌పై వరల్డ్ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సెన్ విజయం సాధించాడు. తన ఎండ్‌గేమ్ నైపుణ్యాన్ని ప్రదర్శించి, టోర్నమెంట్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న మ్యాచ్‌లో కార్ల్‌సెన్ మూడు కీలకమైన పాయింట్లను సాధించాడు. నార్వేలో మంగళవారం నాలుగు గంటలకు పైగా జరిగిన ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లో, గుకేష్ నార్వేజియన్ ఛాంపియన్‌ను ఒత్తిడిలో ఉంచాడు. కానీ ఒక కీలకమైన తప్పిదం అతని 55 ఎత్తుగడలలో ఓటమికి దారితీసింది. కార్ల్‌సెన్ విజయం అతన్ని అమెరికన్ గ్రాండ్‌మాస్టర్ మరియు ప్రపంచ నంబర్ 2 హికారు నకమురాతో సంయుక్తంగా ఆధిక్యంలో ఉంచింది, అతను గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరువానాను ఓడించాడు. ముఖ్యంగా, రెండవ భారతీయ ఆటగాడు ఎరిగైసి అర్జున్ చైనా నంబర్ 1 వీ యిపై ఆర్మగెడాన్ గేమ్‌లో రాణించాడు. ఈ టోర్నమెంట్ ఒక ప్రత్యేకమైన స్కోరింగ్ విధానాన్ని అనుసరిస్తుంది, ఇది క్లాసికల్ విజయానికి మూడు పాయింట్లు ఇస్తుంది. డ్రా అయితే, అదనపు పాయింట్ల కోసం తదుపరి ఆర్మగెడాన్ మ్యాచ్ ఆడతారు. ఈ సంవత్సరం లైనప్‌లో పురుషులు మరియు మహిళల విభాగాలలో అగ్రశ్రేణి ప్రతిభ ఉంది, చెస్‌లో లింగ సమానత్వాన్ని నొక్కి చెబుతుంది.

# ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో స్వైటెక్, అల్కరాస్ శుభారంభం

**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ 2025లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇగా స్వైటెక్, కార్లోస్ అల్కరాస్ శుభారంభం చేశారు. వరుసగా నాలుగో టైటిల్‌పై కన్నేసిన స్వైటెక్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో పోలెండ్ స్టార్ స్వైటెక్ 63, 63తో రెబెకా స్రాంకోవా (స్లోవేకియా)ను ఓడించింది. గంటా 24 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో స్వైటెక్ 25 విన్నర్స్ కొట్టడంతో పాటు 17 అనవసర తప్పిదాలు చేసింది. ఒక ఏస్ మాత్రమే కొట్టిన స్వైటెక్‌కు ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైంది. రెండో సెట్‌లో ప్రత్యర్థి రెబెకా 31 ఆధిక్యంలోకి వెళ్ళింది. అయితే స్వైటెక్ వెంటనే పుంజుకొని వరుసగా 10 పాయింట్లు, ఆ తర్వాత ఐదు గేమ్‌లు గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఫ్రెంచ్ ఓపెన్‌లో స్వైటెక్‌కు వరుసగా ఇది 22వ విజయం. తదుపరి రౌండ్ లో స్వైటెక్ 2021 యూఎస్ ఓపెన్ ఛాంపియన్ ఎమ్మా రాడుకానుతో తలపడుతుంది. ఇతర మహిళల సింగిల్స్ ఫలితాల్లో పౌలా బడోసా (స్పెయిన్) 6-7 (1/7), 6-1, 6-4 తేడాతో నవోమి ఒసాకా (జపాన్)ను ఓడించింది. ఎమ్మా రడుకాను (గ్రేట్ బ్రిటన్) 7-5, 4-6, 6-3 తేడాతో వాంగ్ జిన్యు (చైనా)పై, జెస్సికా బౌజాస్ మనీరో (స్పెయిన్) 6-0, 6-1 ఎమ్మా నావారో (అమెరికా)పై, బెర్నార్డా పెరా (అమెరికా) 6-4, 6-4 తేడాతో కరోలిన్ గార్సియాపై, కేటీ బౌల్టర్ (గ్రేట్ బ్రిటన్) 6-7 (47), 6-1, 6-1 తేడాతో కరోల్ మోనెట్ (ఫ్రాన్స్)పై విజయం సాధించారు. కాగా పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాస్ 6-3, 6-4, 6-2తో ఇటలీ ప్లేయర్ జెపెరిపై విజయం సాధించాడు. 1 గంట 56 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అల్కరాస్ పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. అల్కరాస్ ఈ మ్యాచ్‌లో 31 విన్నర్స్, 3 ఏస్‌లు కొట్టి, 23 అనవసర లోపాలు మాత్రమే చేశాడు.





ఆట





### ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో..

# గుల్వీర్‌కు స్వర్ణం

## సెబాస్టియన్‌కు కాంస్య పతకం

**న్యూఢిల్లీ:** 26వ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో గుల్వీర్ సింగ్ భారతదేశానికి తొలి బంగారు పతకాన్ని, సెర్విన్ సెబాస్టియన్ కాంస్య పతకం సాధించాడు. రిపబ్లిక్ ఆఫ్ కొరియాలోని గుమిలో మంగళవారం ప్రారంభమైన పురుషుల 10,000 మీటర్ల ఈవెంట్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. హరి చంద్ (1975) మరియు జి. లక్ష్మణన్ (2017) తర్వాత తాజాగా గుల్వీర్ సింగ్ నేతృత్వంలో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 10,000 మీటర్ల పరుగులో భారతదేశం సాధించిన మూడవ స్వర్ణం ఇది కావడం విశేషం. జాతీయ రికార్డు హోల్డర్ (27:00.22) స్థిరంగా ప్రారంభించిన గుల్వీర్ రేసులో ఎక్కువ భాగం ఐదుగురు వ్యక్తులపై ఆధిక్యాన్ని కొనసాగాడు. చివరి ల్యాప్‌లో అతను బహ్రెయిన్‌కు చెందిన ఆల్బర్ట్ కిబిచి రాప్‌ను అధిగమించి ముందుకు దూసుకెళ్లాడు. కిబిచి రాప్‌పై 28:38.63 సమయంలో గమ్యాన్ని చేరుకుని ఆధిక్యంతో ముగించాడు. అగ్రస్థానంలో ఉన్న భారతదేశానికి చెందిన సావన్ బర్వాల్ 28:50.53 సమయంతో నాల్గవ స్థానంలో నిలిచాడు. ఇది గుల్వీర్ సింగ్‌కు రెండవ ఆసియా ఛాంపియన్‌షిప్ పతకం కావడం గమనార్హం. అంతకు ముందు 2023 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో అతనికి 5000 మీటర్లకు సంబంధించిన పోటీలో కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో సెర్విన్ సెబాస్టియన్ కాంస్య పతకం సాధించాడు.



పురుషుల 20 కిలోమీటర్ల రేస్ వాక్ ఈవెంట్‌లో సెబాస్టియన్ ఈ పతకాన్ని దక్కించుకున్నాడు. చైనా మరియు జపాన్‌కు చెందిన అగ్రశ్రేణి అథ్లెట్లతో పోటీ పడిన సెబాస్టియన్ వ్యక్తిగత అత్యుత్తమ సమయాన్ని నమోదు చేశాడు. ఈ అనుభవజ్ఞుడైన అథ్లెట్ 1:21:13.60 సమయంలో రేసును పూర్తి చేసి, చైనాకు చెందిన వాంగ్ జావోజావో మరియు జపాన్‌కు చెందిన కెంటో యోషికావా కంటే వెనుకబడి ఉన్నాడు. ఈ ఘనత సెబాస్టియన్ వ్యక్తిగత బెస్ట్ 1:21:23 కి దగ్గరగా ఉంది, ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ జాతీయ క్రీడలలో అతను స్వర్ణం సాధించినప్పుడు అతను ఈ రికార్డును నెలకొల్పాడు. ఇక తోటి భారత అథ్లెట్ అమిత్ 1:22:14.30 సమయంలో రేసును ముగించి గౌరవప్రదమైన ఐదవ స్థానాన్ని పొందాడు.





# సింగపూర్ ఓపెన్‌లో.. భారత్‌కు మిశ్రమ ఫలితాలు

## రెండో రౌండ్‌లో సింధు, ప్రణయ్.. ఓడిన అన్మోల్, మాళవిక ఓటమి

**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ టోర్నమెంట్ తొలిరౌండ్ పోరులో పివి సింధు, హెచ్‌ఎస్ ప్రణయ్ విజయం సాధించారు. టోర్నీలో భాగంగామంగళవారం జరిగిన ఓపెనర్‌లో వెన్ యు జాంగ్‌ను ఓడించి సింగపూర్ ఓపెన్ 2025 లో పివి సింధు రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత తన కెనడా ప్రత్యర్థిని సింగపూర్ ఇండోర్ స్టేడియంలో కేవలం 31 నిమిషాల్లో 21-14, 21-9 తేడాతో ఓడించింది. అలాగే పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ డెన్మార్క్‌కు చెందిన రాస్మస్ గెమ్కేపై 19-21, 21-16, 21-14 తేడాతో విజయం సాధించి రౌండ్ ఆఫ్ 16 లోకి ప్రవేశించాడు. టోక్యో ఒలింపిక్ బంగారు పతక విజేత చెన్ యు ఫీతో జరిగిన తొలి రౌండ్‌లో అన్మోల్ ఖర్బ్ కఠినమైన డ్రాను ఎదుర్కొంది. ఆమె రెండవ గేమ్‌లో తీవ్రంగా పోరాడింది కానీ 11-21, 22-24 తేడాతో ఓడిపోయింది. ఇక మాళవిక బన్సోడ్ మొదటి గేమ్‌ను సుపానిడ కటేథాంగ్‌తో తలపడింది, కానీ నిలదొక్కుకోలేకపోయింది, చివరికి 21-14, 18-21, 11-21 తేడాతో ఓడిపోయింది. మరో భారత్ అథ్లెట్ రక్షిత రామ్‌రాజ్‌ను 30 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో కోడై నరోకా 14-21, 8-21 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించింది. కాగా మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంట తొలి రౌండ్‌లోనే చైనాకు చెందిన చెంగ్ జింగ్-జాంగ్ చి చేతిలో 18-21, 13-21 తేడాతో ఓడిపోయారు. మరో భారత మిక్స్‌డ్ డబుల్స్ జట్టు ఆశిత్ సూర్య-అమృత ప్రముత్తేష్ జోడీ 11-21, 17-21తో జపాన్‌కు చెందిన యుచి షిమోగామి-సయాకా హోబారా చేతిలో ఓడిపోయింది. ప్రియాంషు రాజావత్ మరియు కిరణ్ జార్జ్ కూడా రెండో రౌండ్‌కు చేరుకోలేకపోయారు. కిరణ్ 19-21, 17-21 తేడాతో వెంగ్ హాంగ్ యాంగ్ చేతిలో వరుస గేమ్‌లలో ఓడిపోయాడు. ప్రియాంషు జపాన్‌కు చెందిన కోడై నరోకాపై మొదటి గేమ్‌ను కైవసం చేసుకున్నాడు, కానీ నరోకా 14-21, 21-10, 21-14 తేడాతో విజయం సాధించాడు.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 27:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మన సూచీలు తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1300 పాయింట్ల మేర లాభనష్టాల మధ్య చలించింది. ముఖ్యంగా ఆటో, ఐటీ, ఎఫ్ఎంసీజీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో సూచీల రెండు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ మళ్లీ 24,850 స్థాయికి చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,038.20 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమై కాసేపటికే భారీ నష్టాల్లోకి జారుకుంది. కొద్దిసేపటికి లాభాల్లోకి వచ్చిన సూచీ 82,410.52 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మదుపర్లు ఆనందపడే లోపే మళ్లీ నష్టాల్లోకి వెళ్లిన సూచీ.. ఇంట్రాడేలో 81,121 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 624 పాయింట్ల నష్టంతో 81,551.63 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 174.95 పాయింట్ల నష్టంతో 24,826.20 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 27 పైసలు క్షీణించి 85.37గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంక్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, నెస్లే



ఇండియా, ఏషియన్ పెయింట్స్ షేర్లు మాత్రమే లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.87 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3294 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# 3వేల ఉద్యోగులకు వోల్వో ఉద్వాసన

**ముంబై, మే 27:** స్వీడన్‌కు చెందిన వోల్వో కార్స్ ఖర్చు ఆదా ప్రణాళికలో భాగంగా సుమారు 3వేల ఆఫీస్ ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించింది. కంపెనీ పెరుగుతున్న ఖర్చులు, ఎలక్ట్రిక్ వాహనాల బలహీనమైన డిమాండ్, వాణిజ్య అనిశ్చితిని ఎదుర్కొంటున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో సంస్థ లేఆఫ్స్‌కు సంబంధించిన నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. విశేషం. కంపెనీ చేసే దాదాపు 18 బిలియన్ స్వీడిష్ క్రౌన్లు అంటే దాదాపు 1.9 బిలియన్ డాలర్లు తగ్గించే ప్రణాళికలను సిఇఒ ఏప్రిల్‌లో ప్రకటించారు. అందుకు అనుగుణంగానే ప్రస్తుతం లేఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు కూడా తెలిపింది. కంపెనీ మొత్తం సిబ్బందిలో 40శాతం వాటా కలిగిన వైట్ కాలర్ ఉద్యోగులకు లేఆఫ్స్ ఇవ్వడం ద్వారా ఖర్చు తగ్గించుకోవాలని కంపెనీ యోచిస్తున్నట్లు పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్థకు యూరప్‌లో 29వేల మంది,




ఆసియాలో 10వేల మంది, అమెరికాలో 3వేల మంది ఉద్యోగులు ఉన్నారు. తాజాగా ప్రకటించిన లేఆఫ్స్ రీసెర్చ్ హ్యూమన్ రిసోర్సెస్, కమ్యూనికేషన్ వంటి వివిధ విభాగాల్లో ఉంటాయని శామ్యూల్సన్ తెలిపారు. వోల్వో కార్ కొత్త ఫైనాన్స్ చీఫ్ ఫ్రెడ్రిక్ హాన్సన్ మాట్లాడుతూ, ఈ లేఆఫ్స్ వల్ల వ్యాపారం తాత్కాలికంగా ప్రభావితం చెందినా భవిష్యత్తులో మెరుగ్గా ఉంటుందని చెప్పారు. కంపెనీ మాజీ సిఇఒ హాకన్ శామ్యూల్సన్ తిరిగి వోల్వోకు నాయకత్వ బాధ్యతలు చేపట్టిన కొన్ని వారాల్లోనే ఈ మేరకు నిర్ణం తీసుకోవడం ఉద్యోగ తొలగింపులు ఎక్కువగా స్వీడన్‌లోని గోథెన్ బర్గ్‌లో ఉంటాయని చెప్పారు.

# ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ షేర్ల పతనం..

**ముంబై, మే 27:** విద్యుత్తు బస్సుల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో వీటి విలువ ఏకంగా 14 శాతం క్షీణించి రూ.1,160 వద్ద కనిష్ఠాన్ని తాకాయి. మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి కంపెనీకి వచ్చిన ఆర్డరు రద్దైన నేపథ్యంలో షేర్లపై ఒత్తిడి పెరిగింది. మార్కెట్ ప్రారంభంలో పెద్ద ఎత్తున నష్టపోయిన ఈషేర్లు ప్రస్తుతం కాస్త కోలుకున్నాయి. ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ షేర్లు 6.42 శాతం నష్టంతో రూ.1,259 వద్ద ట్రేడయ్యాయి. కంపెనీకి ఇచ్చిన ఆర్డర్ల ను రద్దుచేసుకుంటున్నట్లు మహారాష్ట్ర రవాణామంత్రి ప్రతాప్ సర్నాయక్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. మే 22 నాటికి కంపెనీ 1000 బస్సులను డెలివరీ చేయాల్సి ఉండగా, ఒక్కటి కూడా అందించలేదన్నారు. అయితే ఆయన తన పోస్ట్‌లో కంపెనీ పేరు ప్రస్తావించ లేదు. అధికారుల సూచన మేరకు 5,150 ఎలక్ట్రిక్ బస్సుల కోసం గతంలో ఇచ్చిన టెండర్‌ను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### నష్టాల్లో ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ షేర్లు

ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌లో 3.4శాతం వాటాను ప్రమోటర్ రాకేశ్ గంగ్వాల్, అతని కుటుంబ ట్రస్ట్ రూ.6,831 కోట్లకు విక్రయించనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో దాని






షేర్లు క్షీణిస్తున్నాయి. 2 శాతం నష్టంతో రూ.5,310 వద్ద ట్రేడయ్యాయి. అయితే, వాటా విక్రయాలకు సంబంధించి సంస్థ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. బోరానా వేవ్స్ ఎంట్రీ గుజరాత్‌లోని ప్రముఖ టెక్స్‌టైల్ తయారీ సంస్థ బోరానా వీవ్స్ షేర్లు మంగళవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. 12.5 శాతం ప్రీమియంతో మార్కెట్లోకి అరంగేట్రం చేశాయి. ఇష్యూ ధర రూ.216తో పోలిస్తే ఎన్ఎస్ఈలో రూ.243 వద్ద ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. లిస్టింగ్ తర్వాత షేర్లు రాణిస్తున్నాయి.

# జియో ఫైనాన్షియల్ మ్యూచువల్ ఫండ్‌కు సెబి గ్రీన్‌సిగ్నల్

**ముంబై, మే 27:** దేశంలో మ్యూచువల్ ఫండ్ కార్యకలాపాలు నిర్వహించేందుకు తమ అనుబంధ సంస్థకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నుంచి అనుమతి లభించిందని జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ మంగళవారం వెల్లడించింది. జియో బ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ పేరిట సేవలందించేందుకు అనుమతిచ్చింది. ఈ మేరకు సర్టిఫికేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్‌ను జారీ చేస్తున్నట్లు జియో బ్లాక్ రాక్ అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ కంపెనీకి మే 26 సెబి లేఖ రాసినట్లు జేఎస్ఎఫ్ఎల్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. జియో ఫైనాన్షియల్, అమెరికాకు చెందిన బ్లాక్‌రాక్ కలిసి జియో బ్లాక్‌రాక్ అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, జియో బ్లాక్‌రాక్ ట్రస్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలను ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. తలో 50 శాతం వాటాతో ఈ జేవీని ఏర్పాటు చేశాయి. ఇరు సంస్థలు కలిసి మ్యూచువల్ ఫండ్ కంపెనీలో రూ.117 కోట్లు పెట్టుబడిగా పెడుతున్నట్లు జియో ఫైనాన్స్ ఈఏడాది జనవరిలో వెల్లడించింది. 2023 అక్టోబర్‌లోనే మ్యూచువల్ ఫండ్స్ బిజినెస్ నిర్వహణకు అనుమతికోరుతూ జియో ఫైనాన్షియల్, బ్లాక్‌రాక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ కంపెనీ దరఖాస్తు చేశాయి. తాజాగా అనుమతులు లభించడంతో మ్యూచువల్ ఫండ్ వ్యాపారాన్ని ప్రారంభించడానికి మార్గం సుగమయింది.





## వాణిజ్యం

# స్విగ్గీ ఇకపై ఓన్లీ ఇన్‌స్టామార్ట్

**న్యూఢిల్లీ, మే 27:** స్విగ్గీ ఇన్‌స్టా మార్ట్ పేరు మారింది. ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీకి చెందిన ఈ క్విక్ కామర్స్ సంస్థ తనకంటూ ప్రత్యేక బ్రాండ్‌గా గుర్తింపు పొందే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా తన మాతృ సంస్థ స్విగ్గీ పేరును తొలగించింది. మరో ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో ఇప్పటికే ఎటర్నల్‌గా పేరు మార్చుకున్న సంగతి తెలిసిందే. బ్లింకిట్ పేరిట క్విక్ కామర్స్‌ను, జొమాటో పేరుతో ఫుడ్ డెలివరీ సేవలను అందిస్తోంది. ఈ నేపథ్యంలో స్విగ్గీ నుంచి ఈ నిర్ణయం వెలువడింది. తమ ఫుడ్ డెలివరీ వ్యాపారాన్ని ఇన్‌స్టా మార్ట్ ఎప్పటికైనా అధిగమిస్తుందని స్విగ్గీ గ్రూప్ సీఈఓ శ్రీహర్ష మజేటి పలు సందర్భాల్లో పేర్కొన్నారు. ఈ క్రమం లోనే ఇన్‌స్టామార్ట్‌కంటూ ప్రత్యేక బ్రాండ్‌గా గుర్తింపు తీసుకురావాలని ఆ కంపెనీ భావిస్తోంది. తొలుత తమ యాప్‌లోనే ఇన్‌స్టామార్ట్ బటన్‌ను ప్రత్యేకంగా అందించిన స్విగ్గీ.. తర్వాత ఇన్‌స్టామార్ట్ కోసం ప్రత్యేకంగా స్టాండలోన్ యాప్‌ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. తాజా మార్పులో భాగంగా ఇన్‌స్టామార్ట్ కొత్త లోగోను ఆవిష్కరించింది. పేరులో స్విగ్గీని తొలగించినప్పటికీ.. స్విగ్గీ ఎస్‌పిన్ ఐకాన్‌ను మాత్రం కొనసాగించింది. విజువల్‌గానే ఈ మార్పు అని, తర్వాత స్విగ్గీ నమ్మకం అలానే కొనసాగుతుందని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. యాప్‌లో లోగోను మార్చిన ఆ కంపెనీ.. ప్యాకింగ్, డెలివరీ బ్యాగ్, కమ్యూనికేషన్, క్యాంపెయిన్ వంటి విషయాల్లో త్వరలో ఈ మార్పు కనిపిస్తుందని చెప్పింది.





# ఫ్లిప్‌కార్ట్‌లో 5వేల కొలువులు

**వాషింగ్టన్, మే 27:** వాల్‌మార్ట్‌కు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ పెద్ద ఎత్తున నియామకాలు చేపట్టనుంది. ఈ ఏడాది 5,000 మందిని నియమించుకొనేందుకు సిద్ధమవుతోంది. క్విక్ కామర్స్, ఫిన్‌టెక్, కృత్రిమ మేధ రంగాల్లో విస్తరణపై దృష్టి సారించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా కంపెనీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఫ్లిప్‌కార్ట్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సీమా నాయర్ ఈ నియామక ప్రణాళికలను ప్రకటించారు. మినిట్స్ పేరిట క్విక్ కామర్స్ సేవలు అందిస్తున్న ఫ్లిప్‌కార్ట్ తన వ్యాపారాన్ని వేగంగా విస్తరిస్తోంది. దీని ద్వారా వినియోగదారులకు వేగవంతమైన డెలివరీ సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ పేమెంట్స్ జరిపేందుకు సూపర్.మనీ పేరుతో తీసుకొచ్చిన అప్లికేషన్‌పై దృష్టి సారించింది. ఈ విభాగాల్లో డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో నూతన నియామకాలు చేపట్టేందుకు సన్నద్ధమవుతోంది. ఈ చర్య కంపెనీ అభివృద్ధికి దోహదం చేస్తుందని భావిస్తోంది. ఫ్లిప్‌కార్ట్ సంస్థ భారత మార్కెట్లో తన స్థానాన్ని బలోపేతం చేసుకొనేందుకు వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తోంది. ఫ్యాషన్ రంగంలోనూ తన సత్తా చాటుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లోనూ దూకుడుగా పెట్టుబడుల్ని పెడుతోంది. ఈ ఏడాదిలో ఎఐపై పెట్టుబడులు ఆరు రెట్లు పెరిగాయి. మరోవైపు పబ్లిక్ ఇష్యూ కోసం సిద్ధమవుతున్న ఫ్లిప్‌కార్ట్ తన హోల్డింగ్ కంపెనీని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించాలని భావిస్తోంది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.